

'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10

సంచిక: 354

శుక్రవారం

16-3-2018

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



క్వార్టర్ ఫైనల్లో సింధు

భారత మహిళా క్రీడాకారిణులకు అందని ద్రాక్షగా ఉన్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ టైటిల్‌ను సాధించే దిశగా తెలుగు తేజం సింధు మరో అడుగు వేసింది. ఈ టోర్నీలో వరుసగా రెండో ఏడాది క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. -స్పోర్ట్స్‌లో



ఉచిత ఇన్‌ఫెర్టిలిటీ

కన్సల్టేషన్ శిబిరం

సంతానంలేని జంటల కోసం



ఉచిత కన్సల్టేషన్‌ను ఎవరు ఎంచుకోవచ్చును

- వ్యాసెక్టమీ లేదా ట్యూబెక్టమీ చేయించుకున్న పురుష లేదా మహిళా భాగస్వామిలో మీరూ ఒకరా?
- రెండు ఫ్యాలోపియన్ ట్యూబ్స్ మూసుకుపోయిన లేదా ఒకటి తెరిచి ఉండి మరియు మరొకటి మూసుకుపోయిన కారణంగా గర్భధారణ జరగనట్లయితే లేదా లాప్రోస్కోపీ తర్వాత గర్భధారణ జరగలేదా?
- I.U.I. (కృత్రిమ గర్భధారణ) 2-3 ప్రయత్నాల తర్వాత కూడా మీకు గర్భధారణ జరగలేదా
- మీ మొదటి బిడ్డ పుట్టిన తర్వాత రెండవ బిడ్డకోసం ప్రయత్నించినప్పటికీ గర్భధారణ జరగనట్లయితే (రెండవ ఇన్‌ఫెర్టిలిటి)
- మీరు "విచారించడానికి వీలు లేని ఇన్‌ఫెర్టిలిటీ" నుంచి బాధపడుతున్నారా, రిపోర్టులు అన్నీ నార్మల్‌గా ఉన్నప్పటికీ గర్భధారణ జరగడం లేదా?
- మీరు ఫైబ్రాయిడ్స్, ఎడినోమైయోసిస్, ఎండోమెట్రియాసిస్ వల్ఛని ఎండోమెట్రియం వలన బాధపడుతున్నారా?
- PCOD (పాలీసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్) వలన బాధపడుతున్నారా? లేదా పలుమార్లు గర్భస్రావాలు జరిగాయా?
- పురుష భాగస్వామి ఆలిగోస్పెర్మియా (అతి తక్కువ వీర్యకణాల సంఖ్య) లేదా అజూస్పెర్మియా (వీర్యకణాలు అసలు లేకపోవుట) సమస్యతో బాధపడుతున్నారా?

హైదరాబాద్

18 నుంచి 21 మార్చి 2018

అథెనా, రోడ్ నంబరు 12, సెంచరీ హాస్పిటల్ దగ్గర,
మహేష్ బ్యాంక్ ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్.

లేదా 56677కి
IVF Y అని
పంపండి

మీ నగరంలో ఇప్పుడు ఉచిత ఫెర్టిలిటీ కన్సల్టేషన్ (మీ అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి)

మహబూబ్‌నగర్

23 మార్చి 2018, శుక్రవారం

సాయికృష్ణ ఫంక్షన్ హాల్, రెయిన్‌బో స్కూల్ ఎదురుగా,
సుభాష్‌నగర్, మహబూబ్‌నగర్

SMS
IVF M
Send to
56677

ఉచిత కన్సల్టేషన్ కోసం
మీ సీటు బుక్ చేయడానికి
IVF <SPACE>M అని
SMS చేయండి మరియు
56677కు పంపండి

నిజామాబాద్

24 మార్చి 2018, శనివారం

సనా బాంక్వెట్ హాల్, శిహాద్ టవర్, 2వ అంతస్తు,
పవన్ థియేటర్ ప్రక్కన, ఖిల్లారోడ్, నిజామాబాద్

SMS
IVF N
Send to
56677

ఉచిత కన్సల్టేషన్ కోసం
మీ సీటు బుక్ చేయడానికి
IVF <SPACE>N అని
SMS చేయండి మరియు
56677కు పంపండి

కరీంనగర్

25 మార్చి 2018, ఆదివారం

నటరాజ్ గ్రాండ్ బాంక్వెట్ హాల్, జిల్లా కోర్ట్ బిల్డింగ్ ఎదురుగా,
జగిత్యాల రోడ్, కరీంనగర్

SMS
IVF K
Send to
56677

ఉచిత కన్సల్టేషన్ కోసం
మీ సీటు బుక్ చేయడానికి
IVF <SPACE>K అని
SMS చేయండి మరియు
56677కు పంపండి

మీ అపాయింట్‌మెంట్ నిర్ధారించుకోవడానికి
ఈ నంబర్లపై ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల మధ్యన కాల్ చేయండి.

7412077802 / 7412077805

ఇందిరా IVF హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్
2వ అంతస్తు, అథెన, రోడ్ నంబరు 12, సెంచరీ హాస్పిటల్ దగ్గర, మహేష్ బ్యాంక్ ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్.

హెల్ప్‌లైన్	వెబ్‌సైట్	ఇ-మెయిల్	ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్
07665009964 / 57	www.indiraivf.com	help@indiraivf.in	www.indiraivf.com/checkout

INDIRA IVF
Fertility & IVF Centre

ఉదయ్‌పూర్ | పూణె | ఢిల్లీ (పటేల్ నగర్, రోహిణి, లజ్‌పత్‌నగర్) | పాట్నా | జైపూర్ | ఇండోర్ | అహ్మదాబాద్ | లక్నో | నాగ్‌పూర్ | మీరట్ | మావ్ | ఆగ్రా | నాసిక్ | కోల్‌కతా | బెంగళూరు | చెన్నై | వారణాసి
అలహాబాద్ | రాంచి | ఫరీదాబాద్ | కాన్పూర్ | గోరఖ్‌పూర్ | హైదరాబాద్ | ముజఫర్‌పూర్ | భువనేశ్వర్ | ముంబయి (బోరివలి, నవీముంబయి) | భాగల్‌పూర్ | డెహ్రాడూన్ | రోహతక్ | ఘజియాబాద్

'बेटी बचाओ/बेटी पढ़ाओ' अभियान में सहयोग करें। भ्रूण लिंग परीक्षण करवाना जघन्य अपराध है, यह कार्य हमारे यहां नहीं किया जाता है। Prenatal Sex Determination & Sex Selection is illegal and not done here

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 354

శుక్రవారం 16-3-2018

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'



వృద్ధి 7.3 శాతమే...

2018-19 ఆర్థిక సంవత్సరంపై ఫిచ్ అంచనా

భారత ఆర్థిక వ్యవస్థ రానున్న ఆర్థిక సంవత్సరం (2018-19)లో 7.3 శాతం మేర వృద్ధి చెందుతుందని రేటింగ్ సంస్థ ఫిచ్ పేర్కొంది. 2019-20లో ఇది 7.5 శాతానికి పుంజుకుంటుందని అంచనా వెల్లడించింది.

- బిజినెస్‌లో

కేసీఆర్ ఎన్నికల రథానికి...

జెండాపై రైతన్న



అన్నదాత లక్ష్యంగా సర్కారు భారీ పద్దు

- వ్యవసాయం, సాగునీటికి పెద్దపీట
- బడ్జెట్‌లో సింహభాగం వాటికే.. 26 శాతం నిధుల కేటాయింపు
- 'పెట్టుబడి' పథకానికి రూ.12 వేల కోట్లు
- రూ.5 లక్షల బీమాతో రైతులందరికీ ధీమా.. రూ. 500 కోట్ల కేటాయింపు
- వడ్డీలేని పంట రుణాలకు రూ.500 కోట్లు
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.25 వేల కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.20 వేల కోట్లు

బడ్జెట్ 2018-19

మొత్తం బడ్జెట్: **1,74,453.83**

ప్రగతి పద్దు: **1,04,757.90**

నిర్వహణ పద్దు: **69,695.93**

(రూ.కోట్లలో)

బడ్జెట్ మరిన్ని కథనాలు, వివరాలు 8, 9, 10, 11, 12, 13 పేజీల్లో



సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నాగేటి సాళ్లకు నిధుల వరద పారించింది. గతంలో ఎన్నడూలేని విధంగా వ్యవసాయానికి అసాధారణ కేటాయింపులు చేసింది. రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 26 శాతం నిధులను సాగుకే మళ్లించింది. సాధారణ ఎన్నికల ముందు ప్రవేశపెడుతున్న చివరి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో అన్నదాతలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఇప్పటివరకు సంక్షేమ పథకాలు, సాగు, తాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఈసారి రైతులోకాన్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నించింది. కొత్త రాష్ట్రం ఏర్పడగానే మొదటి బడ్జెట్‌లో రైతులకు రూ.లక్ష రుణ మాఫీ చేసిన సర్కారు ఈసారి.. వారికోసం రెండు భారీ వరాలు ప్రకటించింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ముందుగానే ప్రకటించినట్టుగా వ్యవసాయానికి పెట్టుబడి సాయం అందించే పథకానికి రూ.12 వేల కోట్లు కేటాయించింది. ఏటా ఎకరానికి రూ.8 వేల చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించే బృహత్తర పథకాన్ని ప్రకటించింది. పునాస పంటలకు ఏప్రిల్‌లో, యాసంగి పంటలకు నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపింది. దీనికితోడు రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు 'రైతు బీమా పథకం' అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది నుంచే రాష్ట్రంలోని రైతులందరికీ రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించేందుకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించింది. ఈ రెండు పథకాలు మినహా బడ్జెట్‌లో కొత్త వరాలేమీ ప్రకటించలేదు. రైతులకిచ్చే వడ్డీలేని పంట రుణాలకు రూ.500 కోట్లు, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు రూ.522 కోట్లు కేటాయించింది. ట్రాక్టర్లు, సేద్యపు పరికరాలతోపాటు నాటు వేసే యంత్రాలను సబ్సిడీపై అందిస్తామని వెల్లడించింది. ప్రభుత్వానికి రైతులకు అనుసంధానంగా రాష్ట్ర రైతు సమన్వయ సమితిని ఏర్పాటు చేసింది. పంట ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర రానట్లయితే రైతు సమన్వయ సమితి నేరుగా వాటిని కొనుగోలు చేస్తుందని, అందుకు తగిన నిధులను సమకూరుస్తామని భరోసానిచ్చింది. 2018–19 సంవత్సరానికి మొత్తం రూ.1.74 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో ▶

న్యాయ పోరాటం

'బహిష్కరణ'పై హైకోర్టులో కోమటిరెడ్డి, సంపత్ పిటిషన్



సాక్షి, హైదరాబాద్


తమను శాసనసభ నుంచి బహిష్కరించడంతోపాటు, నల్లగొండ, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఖాళీగా ఉన్నట్లు నోటిఫై చేస్తూ శాసనసభ కార్యదర్శి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎ.సంపత్‌కుమార్ న్యాయ పోరాటం ప్రారంభించారు. గెజిట్ నోటిఫికేషన్ అమలును నిలిపేయడంతోపాటు, ఆ నోటిఫికేషన్ ఆధారంగా నల్లగొండ, అలంపూర్ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మండలి చైర్మన్‌పై హెడ్‌సెట్ విసిరేసి ఆయనను గాయపరిచామని చెప్పి తమ శాసన సభ్యత్వాలను రద్దు చేసిన నేపథ్యంలో అందుకు సంబంధించిన వీడియో ఫుటేజీని కోర్టు ముందుంచేలా అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించాలని కోరారు. న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శి, కేంద్ర ఎన్నికల కార్యదర్శులను ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. తమ బహిష్కరణ, తమ అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నట్లు నోటిఫై చేస్తూ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ శాసనసభ వ్యవహారాలకు, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని, సహజ న్యాయ సూత్రాలను కాలరాస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని ఏకపక్షంగా ప్రకటించాలని కోర్టును కోరారు. గురువారం ఈ వ్యాజ్యం గురించి కోమటిరెడ్డి, సంపత్ తరపు న్యాయ వాది.. న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకరరావు ముందు ప్రస్తావించారు. దీనిపై విచారణ జరపాలని అభ్యర్థించారు. స్పందించిన జడ్జీ శుక్రవారం విచారణ జరుపుతామన్నారు.

వ్యక్తిగత పగకు బాధితులయ్యాం

'అధికార టీఆర్‌ఎస్ ప్రభుత్వ తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ అలుపెరగని పోరాటం చేస్తున్నాం. ఈ నేపథ్యంలోనే మేం సీఎం, ఆయన సహచరుల వ్యక్తిగత పగకు బాధితులుగా మారాం. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పదే పదే ప్రశ్నిస్తున్న మమ్మల్ని భవిష్యత్తులో శాసనసభలో అడుగుపెట్టనివ్వబోమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారు. ఈ నెల 12న గవర్నర్ ప్రసంగానికి ఆటంకం కలిగించామంటూ 13న శాసన సభా వ్యవహారాల మంత్రి మా ఇద్దరినీ సభ నుంచి బహిష్కరిస్తూ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి అనుగుణంగా మా నియోజకవర్గాలైన నల్లగొండ, అలంపూర్‌లు ఖాళీ అయినట్లు పేర్కొంటూ ఓ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. రాజ్యాంగంలోని అధికరణలు 175, 176 ప్రకారం సభా సమావేశాలకు సంబంధించి గవర్నర్ ప్రసంగానికి ముందూ, తర్వాతా ప్రతీ సభ్యుడు సభ హుందాతనాన్ని కాపాడాల్సి ఉంటుంది. అలాగే గవర్నర్ ప్రసంగానికి ఏ రకంగానూ అంతరాయం కలిగించడానికి వీల్లేదు. అయితే రాజ్యాంగ నిబంధనలు, శాసనసభ నిర్వహణ నిబంధనల్లో గవర్నర్ ప్రసంగానికి అంతరాయం కలిగించిన సభ్యుడిని సస్పెండ్ చేయవచ్చని ఎక్కడా లేదు. సభాపతి స్థానాన్నిగానీ, సభనుగానీ కించపరిచినప్పుడు, సభా వ్యవహారాలను నిరాటంకంగా అడ్డుకున్నప్పుడు స్పీకర్ సంబంధిత సభ్యుడిని సస్పెండ్ చేయవచ్చు. అది కూడా ఓ సెషన్‌కు మాత్రమే పరిమితం. కానీ తమను గవర్నర్ ప్రసంగానికి అంతరాయం కలిగించామంటూ బహిష్కరించారు'అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

సభా వ్యవహారాల కిందికి రాదు..

'గవర్నర్ ప్రసంగానికీ, సభా వ్యవహారాలకు సంబంధమే లేదు. సభా వ్యవహారాలపై పలువురు నిపుణులు రాసిన పుస్తకాలను బట్టి ముఖ్యంగా సుభాష్ సి.కశ్యప్ రాసిన పార్లమెంటరీ ప్రొసీజర్, థర్డ్ ఎడిషన్‌ను పరిశీలిస్తే, రాష్ట్రపతి, గవర్నర్ ప్రసంగాలు సభా వ్యవహారాల పరిధిలోకి రావు. గవర్నర్ ప్రసంగం సమయంలో సభకు గవర్నరే నేతృత్వం వహిస్తారు. అప్పుడు జరిగేవి సభా వ్యవహారాలు కాదు. వాటి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోజాలరు. గవర్నర్ ప్రసంగ సమయంలో మిగిలిన పార్టీలు కూడా వాకౌట్ చేశాయి. ఇది కూడా సభ హుందానికి విరుద్ధంగా వ్యవహరించడమే. వారు చేసింది తప్పు కానప్పుడు మేం చేసింది ఎలా తప్పు అవుతుంది? చట్టాలు చేసే సభలోనే సమానత్వం లేదన్న విషయం రుజువైంది. అందువల్ల మమ్మల్ని సభ నుంచి బహిష్కరిస్తూ అసెంబ్లీ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వులు చట్ట ప్రకారం చెల్లుబాటు కావు. కాబట్టి ఆ ఉత్తర్వులను రద్దు చేయండి'అని కోర్టును కోరారు.



'హ్యాపినెస్ ఇండెక్స్'లో భారత్ స్థానం 133

- ప్రథమ స్థానంలో ఫిన్లాండ్, అమెరికాకు 18వ ర్యాంకు

6లో

నేడే అవిశ్వాసం!

లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు వైఎస్సార్‌సీపీ నోటీసు



- ఐదు రోజులు ముందుగానే అవిశ్వాసానికి సన్నద్ధం
- అవిశ్వాసం గురించి లోక్‌సభ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లిన మేకపాటి
- శుక్రవారం నాటి సభా కార్యకలాపాల జాబితాలో చేర్చాలని వినతి
- తమ రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతూ వైఎస్ జగన్ లేఖ

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రాణవాయువు అయిన ప్రత్యేక హోదా సాధన కోసం నాలుగేళ్లుగా అలుపెరుగని పోరాటం సాగిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా మరో కీలకమైన ముందడుగు వేసింది. హోదా కోసం ఒత్తిడి పెంచడంలో భాగంగా కేంద్రంపై శుక్రవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసు ఇచ్చింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ఇదే తొలి అవిశ్వాస తీర్మానం కావడం గమనార్హం. వాస్తవానికి మార్చి 21న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని, ఏప్రిల్ 6న తమ ఎంపీలతో రాజీనామా చేయిస్తామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలను కుదిస్తారన్న వార్తల నేపథ్యంలో కార్యాచరణలో స్వల్ప మార్పులు జరిగాయి. ఐదు రోజులు ముందుగానే.. అంటే ఈ నెల 16వ తేదీన తీర్మానం ప్రవేశపెట్టాలని వైఎస్సార్‌సీపీ ఎంపీలు వైఎస్ జగన్‌తో చర్చించి, నిర్ణయం తీసుకున్నారు.

నోటీసు ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి

ప్రత్యేక హోదాపై సానుకూలంగా స్పందించనందుకు నిరసనగా కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గురువారం లోక్‌సభ సెక్రటరీ జనరల్ స్నేహలతా శ్రీవాస్తవకు నోటీసు అందజేశారు. ''లోక్‌సభ కార్యకలాపాల నియమావళిలోని చాప్టర్ 17లో గల 198(బి) నిబంధన కింద నేను ఈ తీర్మానాన్ని 2018 మార్చి 16న ప్రవేశపెట్టేందుకు నోటీసు ఇస్తున్నాను. ఈ తీర్మానాన్ని 2018 మార్చి 16 నాటి సభా కార్యకలాపాల సవరించిన జాబితాలో చేర్చాలని అభ్యర్థిస్తున్నాను. తీర్మానం: ఈ సభ మంత్రి మండలిపై అవిశ్వాసాన్ని వ్యక్తం చేస్తోంది'' అని నోటీసులో పేర్కొన్నారు. ఇదే అంశాన్ని గురువారం మధ్యాహ్నం నిర్వహించిన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ దృష్టికి తీసుకెళ్లారు. ''ప్రత్యేక హోదా కోసం నాలుగేళ్లుగా పోరాడుతునప్పటికీ సానుకూలంగా స్పందించనందున కేంద్రంపై మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. ఇప్పటికే నోటీసు ఇచ్చాం. దీనిని బిజినెస్ లిస్ట్‌లో చేర్చాలి. ప్రత్యేక హోదాతోపాటు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరిచిన ప్రధాన హామీలను సైతం కేంద్రం విస్మరించింది. అందువల్ల మా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేందుకు కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం'' అని మేకపాటి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలవండి

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు నోటీసు ఇచ్చిన అనంతరం వైఎస్సార్‌సీపీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వెలగపల్లి వరప్రసాదరావు, వైఎస్ అవినాశ్‌రెడ్డి, పి.వి.మిథున్‌రెడ్డి వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లను, ఎంపీలను, నేతలను కలిశారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అవిశ్వాసానికి మద్దతు తెలిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతూ ఆయా పార్టీల అధ్యక్షులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన మూడు పేజీల లేఖను అందజేశారు. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే, ఏఐఏడీఎంకే నేత తంబిదురై, సీపీఎం నేత సీతారాం ఏచూరి, బీజేడీ పక్ష నేత భర్తృహరి మెహతాబ్, తృణమూల్ కాంగ్రెస్ నేత సౌగతారాయ్, టీఆర్‌ఎస్ పక్ష నేత జితేందర్‌రెడ్డి, టీడీపీ పక్ష నేత తోట నర్సింహం, ఎన్సీపీ నేత తారిఖ్ అన్వర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు భగవంత్‌సింగ్ మాన్ తదితరులను కలిసి మద్దతు కోరారు. ఎంఐఎం సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీతో ఫోన్‌లో మాట్లాడారు. మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సీపీఐ నేతలతో ఫోన్‌లో సంప్రదించినట్లు వైఎస్సార్‌సీపీ వర్గాలు తెలిపాయి.



ఇదండీ సంగతి





నిరసనల మధ్యే బిల్లులకు ఆమోదం

- లోక్‌సభలో గ్రాట్యుటీ చెల్లింపులు, ప్రత్యేక పరిహార సవరణ బిల్లులు
- ఎలాంటి చర్చా లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం.. వరుసగా 9వ రోజు ఉభయసభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు
- లోక్‌సభ, రాజ్యసభలు శుక్రవారానికి వాయిదా

- వివరాలు 6లో

బ్రాండెడ్ బాటిళ్లలో విషం!



- 90 శాతం సీసాల్లో ప్లాస్టిక్ అవశేషాలు
- భారత్ సహా 9 దేశాల్లో పరిశోధన

- వివరాలు 6లో

ఎగుమతులపై అమెరికా పేచీ



- భారత సబ్సిడీ పథకాలపై డబ్ల్యూటీవోకి ఫిర్యాదు
- తమ సంస్థల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపణ

- బిజినెస్‌లో

• ప్రభుత్వ నిధులతో ఉద్యోగులు మొబైల్ ఫోన్ కొనుక్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, ముఖ్యకార్యదర్శులు రూ.60వేల ధరలో ఫోన్ కొనేందుకు వీలు కల్పించారు. ఉపకార్యదర్శులు, దానికి సమాన హోదా ఉన్న అధికారులు రూ.25వేలతో.. గెజిటెడ్ అధికారులు రూ.20వేలతో ఫోన్ కొనేందుకు అనుమతించారు.



గురువారం బడ్జెట్ సందర్భంగా ఆర్థికమంత్రి ఈటలకు స్వీటు తినిపిస్తున్న కుమార్తె



బడ్జెట్ సూట్‌కేసులతో డిప్యూటీ సీఎం కడియం, మంత్రి ఈటల. చిత్రంలో తలసాని తదితరులు



బడ్జెట్ సూట్‌కేసును తెరిచిచూస్తున్న సీఎం కేసీఆర్

చీకట్లను చీల్చుకుంటూ..

'ఎన్నో ప్రతికూల పరిస్థితులు, అస్పష్టతలు, అనుమానాలు, సవాళ్లు... ఇలాంటి తరుణంలో కొత్త రాష్ట్రంగా రూపుదిద్దుకున్న తెలంగాణ అనతికాలంలోనే ఎన్నో విషయాల్లో దేశంలోనే ఆదర్శంగా ఎదిగింది. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, పాలనా సంస్కరణలు.. ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాల్లో తెలంగాణ చూపిన బాటే అనుసరణీయమని ఇతర రాష్ట్రాలు భావిస్తున్నాయి. ఈ విజయాలు తెలంగాణ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందనే ఆత్మవిశ్వాసాన్ని ప్రజల్లో కలిగిస్తున్నాయి'

'ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో మనకు జరిగిన అన్యాయాన్ని, రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్దే దిశగా వినూత్న పథకాలు ప్రారంభించాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలోకి తెచ్చాం. 45 నెలల స్వల్పకాలంలో ఎన్నో అద్భుతాలు ఆవిష్కరించాం. చీకటి నుంచి వెలుగులోకి, అపనమ్మకం నుంచి ఆత్మవిశ్వాసంలోకి, అణగారిన స్థితి నుంచి అభ్యున్నతిలోకి, వలస బతుకుల నుంచి వ్యవసాయ ప్రగతి వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం'

సాక్షి, హైదరాబాద్:

''తెలంగాణ ఏర్పడకముందు అంతా చీకట్లే. సమైక్య పాలన చివరి రెండేళ్లలో తెలంగాణ ప్రాంత జీఎస్‌డీపీ వృద్ధి రేటు (4.2 శాతం) దేశ సగటు (5.9 శాతం) కన్నా తక్కువ. జీడీపీ వృద్ధి రేటు రాష్ట్రం ఏర్పడితే కాని పెరగలేదు.. 6.8 శాతం నుంచి ఇప్పుడు 10.4 శాతం దిశగా దూసుకెళ్తోంది''అని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రం ఏర్పడకముందు తయారీ రంగం, విద్యుత్, నీటిపారుదల.. ఇలా అన్నింటా నిస్తేజమే ఉందని చెప్పారు. మనకున్న వనరులు, అవసరాలను సరిగ్గా అంచనా వేసుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగటం వల్లే రాష్ట్రం పురోగమిస్తోందని పేర్కొన్నారు. ఆ ప్రగతిని కళ్లారా చూస్తున్న ప్రజల నమ్మకాన్ని మరింత సుస్థిరం చేసే దిశగా కొత్త బడ్జెట్ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018–19 ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్ర బడ్జెట్‌ను గురువారం ఆయన శాసనసభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ పద్దులతో పాటు వివిధ రంగాల్లో రాష్ట్ర పురోగతిని వివరించారు.

బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ఈటల

- రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాం
- 45 నెలల స్వల్ప వ్యవధిలో ఎన్నో అద్భుతాలు సృష్టించాం
- కేసీఆర్ తీసుకొచ్చిన గుణాత్మక మార్పే ఇందుకు కారణం
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్.. ప్రజల నమ్మకాన్ని సుస్థిరం చేస్తున్నాం
- కేసీఆర్ పాలన సంక్షేమానికి సువర్ణయుగం



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగాన్ని చదువుతున్న ఆర్థిక మంత్రి ఈటల

సమైక్య పాలనతో మొదలుపెట్టి

ఎన్నికల ముందు ప్రవేశపెడుతున్న బడ్జెట్ కావటంతో గడచిన నాలుగేళ్ల టీఆర్‌ఎస్ పాలనా తీరును వివరిస్తూ ఈటల ప్రసంగ పాఠం మొదలైంది. రాష్ట్రాభివృద్ధిలో వ్యవసాయ రంగానిదే ప్రధాన భూమిక అని, సమైక్య పాలనలో తెలంగాణ వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడిందని పేర్కొన్నారు. రైతులకు తక్షణ తోడ్పాటు అందించేందుకు 35 లక్షల మందికి సంబంధించి రూ.16,124 కోట్ల రుణాలను ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. చెరువులను పునరుద్ధరించటం ద్వారా సాగునీటి సమస్య పరిష్కరిస్తోందన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ లేనట్టుగా పెట్టుబడిని ప్రభుత్వమే సమకూర్చి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి ఎకరాకు రూ.4వేల చొప్పున రెండు పంటలకు రెండు విడతల్లో ప్రతి రైతుకు రూ.8వేలు ప్రభుత్వమే అందిస్తోందన్నారు. ఈ పథకం కోసం బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లను ప్రతిపాదించినట్టు వెల్లడించారు. ఇలా ప్రభుత్వ విధానాలను వివరిస్తూ.. శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులను చదివి వినిపించారు. పెట్టుబడి సాయం అందించాలంటే భూరికార్డులు సమగ్రంగా ఉండాలన్న ఉద్దేశంతో 10,823 గ్రామాల్లో భూరికార్డులను పరిశీలించి మార్పులు చేసినట్టు చెప్పారు. రాత్రింబవళ్లు కష్టపడి వంద రోజుల్లో ఈ తంతు పూర్తి చేశామన్నారు. రైతులను సంఘటిత శక్తిగా మార్చేందుకు రైతు సమన్వయ సమితి విధానాన్ని ప్రారంభించామని వివరించారు. రైతు చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు రైతు బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, రూ.5 లక్షల చొప్పున బీమా సదుపాయాన్ని కల్పించేందుకు రూ.500 కోట్లను బడ్జెట్లో ప్రతిపాదించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.522 కోట్లు, బిందు తుంపర సేద్యం కోసం రూ.127 కోట్లు, పాలీహౌజ్, గ్రీన్‌హౌజ్‌ల కోసం రూ.120 కోట్లు, మార్కెటింగ్ సదుపాయాల మెరుగు, గోదాముల నిర్మాణం, కోల్డ్ స్టోరేజీల లింకేజీ... తదితరాల కోసం రూ.15780 కోట్లు ప్రతిపాదించామన్నారు.

కోటి ఎకరాలకు నీరే లక్ష్యంగా..

రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరు అందించటం లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులను చేపట్టామని ఈటల వివరించారు. గోదావరి, కృష్ణా నదులపై 23 మేజర్, 13 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది వర్షాకాలం పంట నాటికి 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. ''రికార్డు సమయంలో భక్త రామదాసు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశాం. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొద్ది నెలల్లోనే వాటర్ పంపింగ్ పాక్షికంగా ప్రారంభిస్తాం. రెండేళ్లలో రిజర్వాయర్లు, కాల్వలతో సహా పూర్తి చేస్తాం. రైతులకు వరప్రదాయిని అయిన మిషన్ కాకతీయను వేగంగా జరుపుతున్నాం. మొత్తంగా సాగునీటి రంగానికి రూ.25వేల కోట్లు ప్రతిపాదిస్తున్నాం''అని తెలిపారు. మాంసం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా తీర్చి దిద్దేందుకు గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 3.20 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని, వాటిని అమ్ముకునేందుకు 31 హోల్‌సేల్ చేపల మార్కెట్లు, 200 రిటైల్ మార్కెట్లు నిర్మిస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా చెప్పొచ్చన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద వచ్చే సంవత్సర కాలంలో రూ.298 కోట్లు ఖర్చు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.

డబుల్ ఇళ్లలో వేగం

నిరుపేదలు కూడా సౌకర్యవంతమైన ఇళ్లలో జీవించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన రెండు పడక గదుల ఇళ్ల పథకం వేగం పుంజుకుందని ఈటల చెప్పారు. ఇప్పటికే 9,522 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, 1,68,981 ఇళ్లు పురోగతిలో ఉన్నాయని, తాజా బడ్జెట్‌లో ఆ పథకానికి రూ.2,643 కోట్లు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. ప్రజలకు ఎంతో అవసరమైన వైద్య రంగానికి రూ.7,375 కోట్లు కేటాయించామన్నారు. 8,792 ఉపాధ్యాయ పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియమించనున్నామని, వచ్చే విద్యాసంవత్సరంలో ఆ టీచర్లు స్కూళ్లల్లో ఉంటారని పేర్కొన్నారు. రోడ్లు, వంతెన నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయన్నారు. యాదాద్రి తరహాలో భద్రాచలం, వేములవాడ, ధర్మపురి, బాసర దేవాలయాలను కూడా అభివృద్ధి చేయనున్నట్టు ప్రకటించారు.

చెణుకులు లేకుండా సాదాసీదాగా...

గతంలో ఎప్పుడూ లేనంత సుదీర్ఘంగా ఈటల బడ్జెట్ ప్రసంగం సాగింది. దాదాపు గంటా ఇరవై నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించదగ్గ చెణుకులు లేకుండా సాదాసీదాగా ముగిసింది. ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకునే ఈ బడ్జెట్‌కు రూపమిచ్చినట్టు తెలిపారు. వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, శాసనమండలిలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దాదాపు గంటా పది నిమిషాల పాటు ఆయన ప్రసంగం కొనసాగింది.

ఇది ఎన్నికల బడ్జెట్ కాదు: ఈటల

కొందరు అంటున్నట్టుగా ఇది ఎన్నికల బడ్జెట్ కాదని, రాష్ట్రాభివృద్ధి కోసం దూరదృష్టితో రూపొందించిన బడ్జెట్ అని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో కలిసి శాసనసభ కమిటీ హాలులో గురువారం ఆయన మాట్లాడారు. ఉత్పాదక, సేవారంగంతోపాటు అన్ని వృత్తులు, వర్గాలకు తండ్రిలా అండగా ఉండే బడ్జెట్ అన్నారు. రాష్ట్రంలో సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత అని, ఆసరా లేని పెద్దలకు పెద్ద దిక్కులాగా ప్రభుత్వం ఉందని చెప్పారు. ఏ రాష్ట్రానికైనా, కుటుంబానికైనా అప్పులు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అప్పులు తెచ్చి ఆస్తులను, ఉత్పాదక వనరులను, సంపదను పెంచుతున్నామని వివరించారు. ఈ ఏడాది వ్యవసాయ అనుబంధ రంగాలకు 26 శాతం నిధులను అదనంగా కేటాయించామన్నారు.

జెండాపై రైతన్న

▶ మొదటి పేజీ తరువాయి

అందులో రూ.20,820 కోట్లు వ్యవసాయం, అనుబంధ రంగాలకే వెచ్చించనుంది.

సాగునీటికి గతేడాది మాదిరే..

వ్యవసాయం తర్వాత సాగునీటి రంగానికి రెండో ప్రాధాన్యమిచ్చింది. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి గతేడాది తరహాలోనే రూ.25 వేల కోట్ల బడ్జెట్ కేటాయించింది. కోటి ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంలో భాగంగా ప్రాజెక్టులపై ఖర్చు చేసే నిధులు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తుకు వెచ్చించే నిధులు రైతు ప్రయోజనాలను ఉద్దేశించినవే కావటం గమనార్హం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సబ్సిడీకి రూ.4,984 కోట్లు కేటాయించింది. వచ్చే ఏడాదిలో సాధారణ ఎన్నికలు జరుగనున్నాయి. మరోసారి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్నా.. అది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌గా ఉంటుంది. అందుకే సాధారణ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన చివరి బడ్జెట్‌లో అన్ని వర్గాలపై ప్రభుత్వం వరాలు కురిపిస్తుందన్న ప్రచారం జరిగింది. కానీ ఆకర్షణీయ పథకాల జోలికి వెళ్లకపోవడం గమనార్హం.

రైతుల తర్వాత మైనారిటీలు

రాష్ట్రంలో మొత్తం 76 లక్షల మంది రైతులున్నారు. వారిని ఆకట్టుకోవటమే లక్ష్యంగా ప్రభుత్వం భారీ కసరత్తు చేసింది. అన్నదాతల తర్వాత మైనారిటీలను ఆకట్టుకునేందుకు ఎక్కువ నిధులు వెచ్చించింది. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్‌లో మైనారిటీలకు రూ.4,400 కోట్లు కేటాయిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2,000 కోట్లు వెచ్చించిందని మంత్రి ఈటల రాజేందర్ ప్రకటించారు.

బీసీలు, ఎంబీసీలకు పాత నిధులే

గతేడాది బీసీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వం వాటిని ఖర్చు చేయటంలో మాత్రం ఆసక్తి కనబరచలేదు. బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాల (ఎంబీసీలు)కు గతేడాది రూ.వెయ్యి కోట్లు కేటాయించినా నిధులు ఖర్చు చేయలేదు. అయినా ఈసారి రూ.వెయ్యి కోట్లు కేటాయించింది. బీసీలు, ఎస్సీ, ఎస్టీ యువతకు భారీ సబ్సిడీపై స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. మూడేళ్లుగా ఆచరణలో విఫలమైంది. ఈసారి ఆర్థిక చేయూతనిచ్చే స్వయం ఉపాధి పథకాలకు రూ.1,682 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో దాదాపు 38 లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఆసరా పెన్షన్లకు రూ.5,366 కోట్లు కేటాయించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులకు రూ.3,282 కోట్లు కేటాయించింది. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి నిధి(సీడీపీ)కి రూ.480 కోట్లు వెచ్చించనుంది. వరుసగా నాలుగేళ్లు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన మిషన్ భగీరథ పథకానికి రూ.1,803 కోట్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి రూ.1,500 కోట్లు కేటాయించింది. బడ్జెటేతర నిధులతో వీటిని పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గ్రామ పంచాయతీలకు రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రభుత్వం తరఫున అందిస్తామని ప్రకటించిన సీఎం.. బడ్జెట్‌లో ఈ మేరకు నిధులు సర్దుబాటు చేశారు. గ్రామ పంచాయతీల నిధికి రూ.1,500 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.1,000 కోట్ల కేటాయింపులు చేసింది. కార్పొరేషన్లకు కూడా రూ.700 కోట్ల ప్రత్యేక నిధిని ప్రకటించింది.

ముఖ్యమంత్రి నిధికి 3 వేల కోట్లు

గతంలో ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధికి బడ్జెట్ నుంచి కేటాయింపులు చేయటంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రభుత్వం ఈసారి రూ.3000 కోట్లు కేటాయించినా బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్‌ఆర్‌ఐ శాఖకు ఈసారి రూ.100 కోట్లు కేటాయించింది. దీంతో ప్రవాస తెలంగాణవాసుల అభివృద్ధి, సంక్షేమానికి కొత్త కార్యక్రమాలు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా గల్ఫ్‌లో ఉన్న తెలంగాణవాసుల కష్టాలు తీర్చేందుకు ఈ నిధులను వెచ్చించే అవకాశాలున్నాయి.

NTPC లిమిటెడ్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్
మెటీరియల్స్ & కాంట్రాక్ట్స్ డిపార్ట్‌మెంట్
PO: జ్యోతి నగర్, జిల్లా: పెద్దపల్లి
తెలంగాణ–505215
టెండరు కోరుతూ ప్రకటన

RS/MMD/P/NIT-01 Mar/2018 తేది: 16.3.18

NTPC రామగుండం దిగువ తెలిపిన మెటీరియల్స్ సరఫరా కోసం అర్హతగల బిడ్డర్ల నుండి ఇ–టెండరింగ్ ద్వారా ఆన్‌లైన్ బిడ్లు కోరుతోంది.

క్ర.సం. 1, GEPNIC Ref No. 2018_NTPC_ 2251_1 వివరణ: 400 KV 2000A కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ సేకరణ, పరిమాణం–39 నం.లు టెండరు రుసుము (INR): 2,250. బయానా (INR): 4,86,000/–, డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 16.03.18, బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 10.04.2018 (1600 గం॥) టెక్నికల్ BOD: 12.04.2018 (1600 గం॥)

ఆధార డాక్యుమెంట్లను దిగువ తెలిపిన వారికి అడ్రస్ చేసి పంపాలి: AGM (పర్చేజ్), 1వ అంతస్తు, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, జ్యోతినగర్, NTPC- రామగుండం, జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ–505215. ఐటమ్ వివరణ/ టెక్నికల్ స్పెసిఫికేషన్స్. క్వాలిఫయింగ్ ఆవశ్యకతలు మరియు ఇతర వివరాలు (www.ntpctender.com లేదా https://eprocurentpc.nic.in/nicgep/app)లో లభిస్తాయి లేదా సీనియర్ మేనేజర్ (పర్చేజ్) ఆఫీస్ వారిని 08728–264227/ 264211/264205 వద్ద సంప్రదించవచ్చును లేదా asravani@ntpc.co.in/ aknannam@ntpc.co.in/tvrao02@ntpc.co.in పై ఇ–మెయిల్ చేయవచ్చును లేదా స్వయంగా కార్యాలయంలో సంప్రదించవచ్చును.

NIT Ref No. 09/CS/17-18/NIT-14
తేది: 16.03.2018

NTPC దిగువ తెలిపిన వాటి కోసం అర్హత గల బిడ్డర్లు/ పార్టీలు నుండి ఇ–బిడ్లు/ ఇ–టెండర్లు/ ప్రతిపాదనలు కోరుతోంది:

క్ర.సం. 1 NIT Ref No: BI No: 40086161 వివరణ: 2018–19 సంవత్సరానికి స్టేజ్–II & III HT మోటార్స్ సంబంధిత ఏరియా వర్క్స్ O/H, ప్రివెంటివ్ & బ్రేక్ డౌన్ మెయింటెనెన్స్ కోసం జాబ్ కాంట్రాక్ట్ అంచనా వ్యయం: రూ. 38.94 లక్షలు, టెండరు రుసుము: రూ. 950/–, బయానా: రూ. 87,000/–, కాలవ్యవధి: 12 నెలలు. టెండరు డాక్యుమెంట్స్ అమ్మకం/డౌన్‌లోడ్ కోసం అఖరి తేది (పైన తెలిపిన NITs/BIs కోసం): 30.03.2018, 16.00 గం॥

ఆధార డాక్యుమెంట్లను దిగువ తెలిపిన వారికి అడ్రస్ చేసి పంపాలి: AGM (కాంట్రాక్ట్స్), 4వ అంతస్తు, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, జ్యోతి నగర్, NTPC- రామగుండం, జిల్లా పెద్దపల్లి, తెలంగాణ–505215

వివరమైన IFB/NIT కోసం దర్శించండి www.ntpc.co.in లేదా www.ntpctender.com లేదా DGM (C&M)/ AGM (C&M) వారిని ఫోన్: 08728–264215/ 264363 పైన లేదా ఇ–మెయిల్: sreekumarv@ntpc.co.inపైన లేదా స్వయంగా కార్యాలయం వద్ద సంప్రదించవచ్చును. (బిడ్డర్లు టెండరు ప్రకటనల కోసం క్రమబద్ధంగా NTPC వెబ్‌సైట్‌ను చూడవలసిందిగా సూచించబడుచున్నారు)

నమోదిత కార్యాలయం: NTPC భవన్, SCOPE కాంప్లెక్స్, 7, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, లోధి రోడ్డు, న్యూ ఢిల్లీ– 110003
CIN: L40101DL1975GOI007966
RDM/PR/2017-18/22
విద్యుత్ రంగాన్ని ముందుకు నడిపిస్తోంది

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం
PR సర్కిల్, కరీంనగర్
సవరణ

సవరణ నం. 1 తేది: 08.03.2018

ఇ–ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నం. 501,514 & 516/SE/Tenders/2017-18 తేది: 15.02.2018 బిడ్ దాఖలు ప్రారంభ తేది మరియు ముగింపు తేది: ఇంతకు ముందు: 24.02.2018 నుండి 03.03.2018, చదువుకోవలసినది 16.03.2018 నుండి 23.03.2018 తదుపరి వివరాలను ఇ–ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tenders.telangana.gov.in నుండి పొందవచ్చును.

సం/– సూపరింటెండింగ్ ఇంజినీర్ PR సర్కిల్, కరీంనగర్
DIPR RO. No. 3354/CL/ADVT/1/1/2017-18 Dt: 15.03.2018

OSMANIA UNIVERSITY, HYDERABAD
TS Ed.CET – 2018 NOTIFICATION
(Conducted on behalf of TSCHE)

Telangana State Education Common Entrance Test through Computer Based Test (TS Ed.CET – 2018(CBT)) for the year 2018 will be conducted by Osmania University, Hyderabad in accordance with G.O. Ms. No. 13 SE(Trg)) Dept. dt. 27-05-2017 for admission into B.Ed. (Two Years) regular course in the Colleges of Education in Telangana State for the academic year 2018-2019. Eligible Candidates should submit their applications ONLINE mode only from 18-03-2018. Application registration fee of Rs. 650/- (Rs.450/- for SC/ ST) should be paid at TS Online /AP Online Centers in Telangana State or A.P/ through Payment Gateway (Credit card/ Debit card/ Net Banking). The detailed information regarding the eligibility, syllabus, model paper, mock test, related instructions and procedure for online submission of applications are available on the website: http://edcet.tsche.ac.in

Last date for Submission of online applications	Without late fee	20.04.2018	Date & Time of Test : 31-05-2018 & 01-06-2018 10.00A.M to 12.00 Noon & 2.30 PM to 4.30 PM
	With late fee Rs.500/-	30.04.2018	

Date : 15-03-2018 CONVENER, TS. Ed.CET - 2018

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION
TSPSC
Prathibha Bhavan, M.J.Road, Nampally, Hyderabad

Staff Nurse in Director of Public Health & Family Welfare and Telangana Vaidya Vidhana Parishad (Health, Medical & Family Welfare Department) notified vide Commission's notification no.57/2017

TSPSC has conducted Written Examination for the above notification on 11/03/2018. The Preliminary Keys of these exams will be available on TSPSC website from 16/03/2018. The objections on thePreliminary Keys will be accepted online on TSPSC website from 20/03/2018 to 26/03/2018. Candidates are advised to note the above dates and submit their objections through the link provided. Objections received beyond 26/03/2018 will not be considered at any cost. For further details please visit www.tspsc.gov.in

Date : 15/03/2018 Sd/- SECRETARY
DIPR RO: 675PP/CL/Advt/1/1/2017-18, Dt: 15-03-18

తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ఖమ్మం
ఆసక్తి వ్యక్తీకరణ (E.O.I)

ROC No. DB/KMC /63/EOI/2018/II తేది: 13-03-2018

మున్సిపల్ సాలిడ్ వేస్ట్ (మేనేజ్‌మెంట్ అండ్ హ్యాండ్లింగ్) రూల్స్, 2016 (ఇందులో ఇకమీదట "MSW రూల్స్"గా పిలువబడును)తో సహా వర్తించే చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా ఆచరణసాధ్యమైన మరియు కొనసాగించదగు సాంకేతికతల ద్వారా MSW ప్రాసెస్ చేసేందుకు మున్సిపల్ సాలిడ్ వేస్ట్ (MSW) ప్రాసెసింగ్ మరియు డిస్పోజల్ సదుపాయాన్ని నెలకొల్పుట, మల్లెమడుగు వద్ద ఎ. 10.00లలో కొత్త డంపింగ్ యార్డ్ స్థాపన మరియు రిసోర్స్ రికవరీ అనగా వ్యర్థాలను పూడ్చివేయుట, వేరుచేయుట పవర్ జెనరేషన్‌తో విడదీయుట, రీసైక్లింగ్ మరియు ఎ.3.00లలో పాత డంపింగ్ యార్డ్‌ను SWM రిసోర్స్ పార్క్‌గా అభివృద్ధి చేయుట మరియు మిగిలిన ఏరియాలో పట్టణ నివాస ప్రాంతాల కోసం థీమాటిక్ పార్క్ ఏర్పాటు చేయుట కోసం కమిషనర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వారు దిగువ తెలిపిన తేదీల ప్రకారం అర్హులైన కన్సల్టెన్సీల నుండి సంస్థల (చట్టబద్ధమైన హోదాకలిగిన కంపెనీలు, సంస్థలు మొ॥వి) నుండి గ్లోబల్ ఆసక్తి వ్యక్తీకరణ కోరుతున్నారు.

1. EOI డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం ప్రారంభ తేది : 13-03-2018న సా. 5.00 గంటలకు.
2. EOI డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం ముగింపు తేది: 21-03-2018న సా. 4.00 గంటలకు.
3. సీల్డ్ కవర్‌లో EOI దాఖలు కోసం తేది : 21-03-2018న సా. 4.30 గంటలకు.

బయానా మొత్తం రూ. 10,000/–ను కమిషనర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పేరున DD/BC రూపంలో దాఖలు చేయాలి. విడి కవర్లలో సీలు వేసిన సాంకేతిక మరియు ఆర్థిక బిడ్‌ను 21-03-2018న సా. 5.00 గం. వరకు కమిషనర్ చాంబర్ వద్ద EOI బాక్స్‌లో వేయవలెను మరియు అవి 21-03-2018న సా. 5.00 గంటలకు తెరువబడతాయి. ఏవైనా విచారణల కోసం శ్రీ M. ప్రవీణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, సెల్ నం. 6281303488ను సంప్రదించవచ్చును. తదుపరి వివరాల కోసం www.manakmc.com ను సంప్రదించవలెను.

సం/– సూపరింటెండింగ్ ఇంజినీర్
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO. No. 673PP/CL/ADVT/1/1/2017-18, Dt: 15-03-18

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే.) శాఖ, ఫారం–C
(చట్టం లోని సెక్షన్ 11 క్రింద రూల్ 10 ఎ మినహాయింపు గలదు (నిబంధన 6/12 చూడండి)
గెజిట్ నెం.బి/2018 తేది: 11.03.2018
కలెక్టర్ నిర్మల్ గారి ఫైల్ నం. బి1/294/2018 తేది: 11.03.2018
రెవిన్యూ మండలాధికారి, భైంసా గారి ఫైల్ నం.సి/155/2017 తేది: 02.03.2018

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ నిర్మల్ గారి ఆదేశానుసారం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలము ధర్మోర గ్రామములో విస్తీర్ణం ఎ.5-19 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం పంచగుడి వద్ద గోదావరి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణం – (ప్యాకేజి 28) క్రిందికి రోడ్డు (R&B) నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జరిచేయనైనది.

కావున పైన తెలిపిన (R&B) రోడ్డు నిర్మాణం లోకేశ్వరం మండలం ధర్మోర గ్రామములో భూముల విస్తీర్ణం ఎ.5-19 గుంటల / హెక్టార్ల నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలతో యున్న భూములు భూసేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

గ్రామము: ధర్మోర మండలము: లోకేశ్వరం జిల్లా: నిర్మల్

క్ర.సం.	సర్వే నెం.	[illegible]	[illegible]	విస్తీర్ణం ఎ.గు	భూమి పట్టాదారు / అనుభవదారు ఆసక్తి దారు పేరు మరియు తండ్రి పేరు/ భర్త పేరు	తూ	ద	ప	ఉ	[illegible]
1	190/4	[illegible]	[illegible]	0.12	[illegible]	రోడ్డు	191	రోడ్డు	189	
2	191/3	[illegible]	[illegible]	0.10	[illegible]	191/2	191/3	రోడ్డు	192	
3	191/4/1	[illegible]	[illegible]	0.0725	[illegible]	190/1	191/2	రోడ్డు	192	
4	191/5	[illegible]	[illegible]	0.1075	[illegible]	191/3	191/6	రోడ్డు	192	
5	199/5	[illegible]	[illegible]	0.09	[illegible]	199/1	211/1	రోడ్డు	199	
6	199/2/2	[illegible]	[illegible]	0.09	[illegible]	191/2/1	191/3	రోడ్డు	203	
7	199/2/1	[illegible]	[illegible]	0.08	[illegible]	199/2/2	199/1	రోడ్డు	205	
8	199/1	[illegible]	[illegible]	0.09	[illegible] (పట్టాదార్) [illegible] (అనుభవదారు)	198	199/1	రోడ్డు	203	
9	211/3	[illegible]	[illegible]	0.11	[illegible]	211/1/1	212	రోడ్డు	210	
10	211/2	[illegible]	[illegible]	0.07	[illegible]	211/1	212	రోడ్డు	210	
11	211/1	[illegible]	[illegible]	0.26	[illegible]	199	211/1	రోడ్డు	210	
12	212/2	[illegible]	[illegible]	0.07	[illegible]	211	215	రోడ్డు	213	
13	215/2	[illegible]	[illegible]	0.27	[illegible]	212	216	రోడ్డు	212	
14	216/1a	[illegible]	[illegible]	0.03	[illegible]	215	216/1	రోడ్డు	218	
15	216/1a	[illegible]	[illegible]	0.02	[illegible]	216/1	216/1	రోడ్డు	218	
16	216/2	[illegible]	[illegible]	0.02	[illegible]	216/2	242	రోడ్డు	218	
17	242/1	[illegible]	[illegible]	0.02	[illegible]	216/3	242	రోడ్డు	241	
18	242/2	[illegible]	[illegible]	0.01	[illegible]	216/3	242/1	రోడ్డు	241	
19	242/3	[illegible]	[illegible]	0.01	[illegible]	242	242	రోడ్డు	243	
20	252	[illegible]	[illegible]	0.10	[illegible]	242	255	రోడ్డు	255/1	
21	255/2	[illegible]	[illegible]	0.02	[illegible]	252	255	రోడ్డు	278	
22	255/1	[illegible]	[illegible]	0.03	[illegible]	255/2	280	రోడ్డు	278	
23	357/1	[illegible]	[illegible]	0.07	[illegible]	282	357/2	రోడ్డు	282	
24	357/2/1	[illegible]	[illegible]	0.13	[illegible]	357/1	357/3	రోడ్డు	311	
25	357/3	[illegible]	[illegible]	0.16	[illegible]	357/2	రోడ్డు	రోడ్డు	311	
26	నాలా	నాలా		0.04	వాగు ప్రవాహం	215	216	రోడ్డు	218	
	మొత్తం			5.19						

Govt. Land - 0.04
Assigned Land - 0.36
Patta Land - 4.19
Total Land - 5.19

[illegible]

సం/– రెవిన్యూ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, భైంసా
సం/– సంయుక్త పాలనాధికారి నిర్మల్
సం/– జిల్లా కలెక్టరు నిర్మల్
DIPR RO No.1722/LA/PP/2017-18

సాక్షి ఉద్యోగ అవకాశాలు

EUROPE Free Recruitment
Opportunities Oil Rig / Shipyard / Construction
- Electricians / Welders
- JCB / Fork Lift / Crane Operators
- A/C Mechanics / Machinist
- Turners / CNC Operator
- Ductman / Foremen/ Motor Mech
- Riggers / Scaffolders / Painters
- Motor Mechanic / Kitchen Helpers
- Instrument Technicians
- Waiter / House Keeping Supers.
- Cooks / Conti / Indian / House Keeper
- Safety Officers / Mechanical Suprs.
- Shovel Operators / Fitters
- Fabricators / Pipe Fitters
- Carpenters (Fur / Shutt)
- Diesel / Petrol Mechanics
- Steel Fixers / Masons
- Plumbers / Sand Blasters
- Bakery / Pastry Cook
- Asst. Cooks / Room Boys
- Drivers / Security Guards

Sunday Closed · No Sub Agents
Earn : 70,000 - 190,000/- per Month + O.T + Free Food + Accommodation. Long Term renewal , Age: 20 - 46 yrs
Apply through Courier within 15 days with Bio-data,copies of Experience Certificates, Passport Copies & 2 passport size photo. MALE ONLY
Freshers welcome with Diploma / ITI / Apprenticeship
Tel. : 08898338305 / 08898338304 / 022-32039760
Euro Star Visa Services Pvt. Ltd.
Shop No.1, Ground Floor, Makhdhomi Palace Building, Opp. Vakola Masjid, Near St. Charles School, Vakola, Santacruz (East), Mumbai- 400055. www.eurostarvisa.com

Walk-in Interviews
A Leading Bulk Drug Manufacturers having recognized by USFDA, EUGMP and WHO-GMP Certification requires the following personnel immediately at our factory situated near Sangareddy,(About 50 Km from Hyderabad), Sangareddy District Telangana State.

Tr. Chemist (Production)
Fresh BSC / Graduates in Chemistry may also be preferable.

Chemist (Production):
B.Sc with 1-3 yrs exp. in Bulk Drugs companies of repute.

Chemist / Sr. Chemist (Powder Processing / Packing area)
B.Sc with 1 to 3 years hands on experience in Powder Processing Packing Area in any Bulk Drug Companies of repute.

Interested candidates may walk in interview with your updated Resume along with original certificates with 2 passport size photographs and xerox copies of testimonials with present pay slips (if any) on 17-03-2018 (Saturday) between 0900 Hrs to 1400 hrs. At:

Hotel Sitara Grand
Opposite Cine Town Multiplex, Miyapur Junction, Miyapur, Hyderabad, Telangana-500049.
Mobile No: 93986 05770. E-Mail: hr@ covalentlab.com
Candidates whoever fails to attend walk in interview, may please apply their latest CVs to the above mail ID.



ఉగాది
ఆఫర్లు*
Big C®
U can't hide temptation
0% INTEREST
EMI STARTS ₹ 9 PER DAY*
0% DOWN PAYMENT
*Conditions apply
ప్రతి మొబైల్ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతి*
SAMSUNG
Galaxy S9 | S9+
The Camera. Reimagined.
Stocks Available
iPhone X
అదనంగా
₹10000 CASH BACK
SAMSUNG J7 Pro
అదనంగా
₹2000 CASH BACK
NOKIA 5
₹2490 విలువ గల రైస్ కుకర్ ఉచితం
mi
Redmi Note 5
Stocks AVAILABLE
moto c
₹4999
Surprise GIFT
Panasonic Eluga A4
3GB + 32GB
₹2490 విలువ గల రైస్ కుకర్ ఉచితం
oppo A83
Surprise GIFT
vivo V7 / V7+
Surprise GIFT
GIONEE P7 Max
3GB ₹6999
Surprise GIFT
LG Stylus 3
₹4999 విలువ గల ట్రాలీ సూట్‌కేస్ ఉచితం
LAVA Z60
Surprise GIFT
Micromax Selfie 2 Note
₹6999
3GB + 32GB
Finger Print Sensor
SONY R1 Plus
Surprise GIFT
NOKIA 2
₹4999 విలువ గల ట్రాలీ సూట్‌కేస్ ఉచితం
Jio DIGITAL LIFE
₹1500
వీడియో కాలింగ్
₹49 ఉచిత వాయిస్ + అన్‌లిమిటెడ్ డేటా 28 రోజులకు
Karbonn A1 Indian
₹2999
Lowest 4G 1GB Mobile
Surprise GIFT
జోడీ ఆఫర్
4G
₹2999
సూపర్ జోడీ ఆఫర్
Micromax + LAVA + Karbonn
₹1899
జోడీ ఆఫర్
LAVA + Karbonn
₹1299
0* INTEREST
DOWN PAYMENT
PROCESSING FEE
EMI & FINANCE OPTIONS
BAJAJ FINSERV
CAPITAL FIRST
HOME CREDIT
HDFC BANK
www.bigcmobiles.in
Helpline 1800 123 4578
Big C
U can't hide temptation

సాక్షి
శుక్రవారం, మార్చి, 16

బీజేపీ కళ్లు తెరుస్తుందా?

ఉప ఎన్నికలు జరిగినప్పుడు సర్వసాధారణంగా పాలకపక్షాలే గెలుస్తాయి. కానీ ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు బీజేపీ, జేడీ(యూ)లకు షాకిచ్చాయి. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన ఘన విజయాన్ని ఆవిరిచేశాయి. ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరిగిన రెండు లోక్‌సభ స్థానాల్లోనూ బీజేపీ ఓడిపోయింది. బిహార్‌లో ఉప ఎన్నిక జరిగిన ఒక లోక్‌సభ స్థానాన్ని లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ గెల్చుకోగా, రెండు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఆర్జేడీ, బీజేపీ చెరొకటీ గెల్చుకున్నాయి. ఈ ఉప ఎన్నికలు అనేక విధాల కీలకమైనవి. యూపీలోని గోరఖ్‌పూర్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సొంత స్థానం. ఆయన గోరఖ్‌పూర్ మఠం ప్రధాన పూజారిగా ఉంటూ ఇక్కడ అయిదు దఫాలు విజయం సాధించారు. అంతక్రితం కూడా ఆ మఠం ప్రధాన పూజారులే విజేతలు. వెరసి ముప్పై ఏళ్లుగా అది బీజేపీదే. మరో స్థానం ఫుల్పూర్ 2014లో తొలిసారి బీజేపీ గెలిచిన స్థానం గనుక అక్కడ ఇప్పుడెదురైన ఓటమి ఆ పార్టీని పెద్దగా బాధించదు. ఇక బిహార్‌లో లాలూ జైల్లో ఉన్నా ఆయన తనయుడు తేజస్వియాదవ్ గట్టిగా కృషి చేసి తమ పార్టీ స్థానాలను నిలబెట్టుకోగలిగారు.

ఉప ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా రావడం బీజేపీకి ఇది మొదటిసారేమీ కాదు. గత సార్వత్రిక ఎన్నికలు జరిగిన నాలుగు నెలల తర్వాత పది రాష్ట్రాల్లో మూడు లోక్‌సభ స్థానాలకూ, 33 అసెంబ్లీ స్థానాలకూ జరిగిన ఉపఎన్నికల్లో బీజేపీ సగం స్థానాలు పోగొట్టుకుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో ఆ పార్టీకి ప్రతికూల ఫలితాలొచ్చాయి. ఈమధ్య రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం అదే జరిగింది. ఏ పార్టీకైనా ఎన్నికల్లో గెలుపు అర్థమైనంతగా ఓటమి అర్థంకాదు. ఎందుకంటే ఓటమి అనాథ. ఎవరికి వారు నెపాన్ని ఎదుటివారిపైకి నెట్టే యత్నం చేస్తారు. అందువల్ల ఇప్పుడెదురైన చేదు అనుభవానికి కారణాలేమిటో అర్థం కావడానికి బీజేపీకి మరికొంత సమయం పడుతుంది. నిజానికి ఉప ఎన్నికలను పాలకపక్షాలు పెద్దగా పట్టించుకునేవి కాదు. అక్కడ గెలిచినా, ఓడినా అదనంగా ఒరిగేదేమిటని అనుకునేవి. కానీ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాల సారథ్యం మొదలయ్యాక పంచాయతీ నుంచి పార్లమెంటు వరకూ బీజేపీ ప్రతి ఎన్నికనూ తీవ్రంగా తీసుకుంటోంది. ఉప ఎన్నికలను కూడా వదలడం లేదు. ప్రస్తుత ఉపఎన్నికలనూ అలాగే భావించింది. కనుకనే ఇప్పుడు వెల్లడైన ఫలితాలు ఆ పార్టీని కుంగదీస్తున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో ఉన్న 80 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ 71 గెల్చుకుంది. మోదీ ఆ రాష్ట్రంలోని వారణాసి స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలాగే సరిగ్గా సంవత్సరం క్రితం అక్కడి అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 403 స్థానాలకు 312 సాధించింది. ఇలాంటి రాష్ట్రంలో మూడు దశాబ్దాలుగా గెల్చుకుంటున్న లోక్‌సభ స్థానాన్ని, అందునా మొన్నటివరకూ సీఎం ప్రాతినిధ్యం వహించిన స్థానాన్ని చేజార్చుకోవడం చిన్న విషయం కాదు. సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీలు ఏకమవుతాయనిగానీ... ఏకమైనా ఇంతటి ప్రభావం చూపగలవనిగానీ తాము అనుకోలేదని, అతి విశ్వాసమే దెబ్బతీసిందని బీజేపీ నేతలు చెబుతున్నారు. కానీ గత ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50 శాతం బీజేపీ ఖాతాలో పడ్డాయి. ఆ రెండు పార్టీల ఓట్లనూ కలిపి లెక్కేసినా బీజేపీ కన్నా అవి చాలా దూరంలో ఉన్నాయి. ఆ ఓట్లన్నీ ఇప్పుడెందుకు గల్లంతయ్యాయి? బీఎస్పీ నేత మాయావతి వ్యూహాత్మకంగా ఎన్నికల బరినుంచి తప్పుకుని ప్రధాన శత్రువుగా భావించే ఎస్పీకి మద్దతు ప్రకటించడం ఉప ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేసింది. దళిత ఓటర్లు మాయావతి పిలుపు అందుకుని మూకుమ్మడిగా ఎస్పీకి ఓట్లేశారని ఫలితాలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఎన్నికల్లో యాదవులకే పెద్దపీట వేసే అలవాటున్న ఎస్పీ ఈసారి రెండు స్థానాలనూ ఓబీసీలకు కేటాయించడం కూడా గెలుపునకు దోహదపడింది. వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో రెండు పార్టీలూ చేతులు కలిపితే బీజేపీ కంగారుపడక తప్పదు.

బిహార్ ఉప ఎన్నికలు సైతం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, జేడీ(యూ)నేత నితీష్ కుమార్‌తోపాటు బీజేపీ పెద్దల్ని కూడా నిరాశపరిచాయి. 2015లో జేడీ(యూ), ఆర్జేడీ, కాంగ్రెస్‌ల కూటమి బీజేపీని ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా...ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఆ కూటమినుంచి నితీష్ వైదొలగి, సీఎం పదవికి రాజీనామా చేసి, విపక్షంలో ఉన్న బీజేపీతో చేతులు కలిపి కొత్త ప్రభుత్వానికి సారథ్యంవహించడం మొదలెట్టారు. పైగా రెండు కేసుల్లో దోషిగా తేలి లాలూ జైల్లో ఉన్నారు. ఆయన కుటుంబసభ్యులందరూ అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్నారు. లాలూ కుమారుడు తేజస్వియాదవ్ ఎన్నికల పోరులో అనుభవమున్న వ్యక్తికాదు. కనుక ఈ ఉప ఎన్నికలో గెలుపు ఖాయమని అధికార కూటమి భావించింది. కానీ ఓటర్లు వేరేలా తలిచారు.

కొత్తగా అధికారంలోకొచ్చే ప్రభుత్వాలు మెరుగైన, సమర్థవంతమైన పాలన అందించడానికి బదులు పోలీసులకు విస్తృతాధికారాలిస్తాయి. వారు చేసే హడావుడి కారణంగా ప్రభుత్వం చాలా చురుగ్గా ఉన్నట్టు అందరూ భావిస్తారని పాలకుల విశ్వాసం. యోగి ఆదిత్యనాథ్ కూడా దీన్ని తుచ తప్పకుండా పాటించారు. పోలీసులు ముందుగా ప్రేమికులపై ప్రతాపం చూపడం ప్రారంభించారు. ఆ తర్వాత ఈవ్‌టీజింగ్‌ను కట్టడి చేసే పేరుతో నడి బజారుల్లో అతిగా ప్రవర్తించారు. నేరస్తులను అరికట్టే పేరిట ఏకంగా వరస ఎన్‌కౌంటర్లకు దిగారు. యోగి అధికారం స్వీకరించాక ఏడాది వ్యవధిలో 1,142 ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిల్లో 38మంది చనిపోయారు. ప్రతి ఎన్‌కౌంటర్‌కూ వేర్వేరు కథలు వినిపించే ఓపిక లేక కాబోలు ఒకే మాదిరి కథనాన్ని 9 ఎఫ్ఐఆర్‌లలో చేర్చారు. నేరాన్ని కట్టడి చేసే పేరుతో ప్రభుత్వమే ఇలా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడటాన్ని జనం మెచ్చరు. ఇలాంటివన్నీ యోగి పాలనను పలచన చేశాయి. ఈ ఉప ఎన్నికలను హెచ్చరికగా భావించి లోపాలను సరిదిద్దుకోనట్టయితే, విపక్షాలను తక్కువగా అంచనా వేస్తే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏటికి ఎదురీదాల్సిన పరిస్థితుల్లో పడొచ్చు.



మన పట్ల, మన చుట్టూ ఉన్న వారిపట్ల, సమాజం, దేశం పట్ల మన నిబద్ధతకు సంబంధించిన వ్యక్తీకరణే ఓటు.

– షరోన్ సాల్జ్‌బెర్గ్
అమెరికన్ రచయిత్రి

గ్రహం అనుగ్రహం


శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, తిథి బ.చతుర్దశి సా.5.40 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం శతభిషం రా.6.19 వరకు, తదుపరి పూర్వాభాద్ర, వర్జ్యం రా.1.01 నుంచి 2.42 వరకు, దుర్ముహూర్తం ఉ.8.33 నుంచి 9.21 వరకు, తదుపరి ప.12.31 నుంచి 1.19 వరకు, అమృతఘడియలు ఉ.10.35 నుంచి 11.54 వరకు.

సూర్యోదయం : 6.14
సూర్యాస్తమయం : 6.04
రాహుకాలం : ఉ.10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు

నమాజ్ వేళలు

ఫజర్ : 5.12
జొహార్ : 12.25
అసర్ : 4.45
మగ్రీబ్ : 6.26
ఇషా : 7.38

అవగాహన లేమితోనే వైఫల్యం


యోగేంద్ర యాదవ్

భారత్‌లో 20వ శతాబ్దపు కమ్యూనిస్టు వామపక్షం మరణించింది. కానీ 21వ శతాబ్దంలోకూడా అది తన ప్రాసంగికతను కొనసాగిస్తోంది. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామిక జవాబుదారితనం, పర్యావరణ స్వావలంబన కోసం నిలబడుతోంది. ఈ లక్ష్య సాధన కోసం అది కొత్త మార్గాలను అన్వేషించడంలో తపన పడుతోంది. ఈ సానుకూల అర్థంలో వామపక్షం భారత్‌కు పరాయిది కాదు. నిజానికి సూటిగా చెప్పాలంటే మన రాజ్యాంగ నిర్మాణపు భావజాలమే వామపక్ష స్వభావంతో ఉంటోంది. అందుకే.. వామపక్షం మరణించింది. కానీ వామపక్ష భావజాలం చిరకాలం వర్ధిల్లాలి.

ఇటీవలే ఒక సోషల్ మీడియా కోణంగి నన్ను కమ్మీ–డాగ్ (కమ్యూనిస్టు కుక్క) అని పిలిచాడు. వెంటనే నేను తీవ్ర ఆలోచనలో మునిగిపోయాను. కుక్క అనే అంశాన్ని ఈ సందర్భంలో అర్థం చేసుకోవడం సులభమే. త్రిపురలో ప్రజా తీర్పు నేపథ్యంలో ప్రత్యేకించి బీజేపీ సోషల్ మీడియా పోకిరీలు పట్టలేని సంతోషంతో ఉండటమే కాకుండా కమ్యూనిస్టులపై తీవ్ర నిందాత్మక వ్యాఖ్యలు గుప్పిస్తున్న సందర్భం అది. దీన్ని పక్కనపెడితే, నేను కూడా తప్పకుండా కమ్యూనిస్టునే అయివుంటాను అని అతగాడు ప్రకటించిన అభిప్రాయమే నన్ను ఆలోచింపజేసింది.



సోషల్ మీడియా కోణంగిలు నిరక్షర కుక్షిలే..!

'వాట్సాప్ యూనివర్సిటీ' ఉత్పత్తి చేసిన కోణంగిల–ట్రోల్స్–నిరక్షరాస్యత కింద నేను దీన్ని కొట్టిపడేయాలి. నన్ను కమ్యూనిస్టుగా పిలవడానికి నాకున్న ఏకైక అర్హత ఏమిటంటే నేను జేఎన్‌యూలో చదవడం, గడ్డం పెట్టుకున్న వారిని సమర్థించడం, తరచుగా గుడ్డ సంచీ వాడటమే. ఇది మినహా నా జీవితం పొడవునా నేను కమ్యూనిస్టు సిద్ధాంతం, దాని ఆచరణను విమర్శిస్తూ వచ్చాను. విద్యార్థిగా నేను సమతా యువజన్ సభలో చేరాను. ఇది జేఎన్‌యూలో సీపీఎం అనుబంధ విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐకి వ్యతిరేకంగా పనిచేసే సంఘం. తర్వాత గాంధియన్–సోషలిస్ట్ స్రవంతికి చెందిన సమతా సంఘటన్, సమాజ్‌వాదీ పరిషత్‌తో పనిచేశాను. ఇవి కమ్యూనిస్టు, వామపక్ష పార్టీలకు చాలా దూరంగా ఉంటాయి. విద్యావిషయకంగా నేను 1980లు, 1990లలో ప్రాబల్యంలో ఉండిన మార్క్సిస్ట్ ఛాందసత్వం పట్ల అసమ్మతి తెలిపాను. పైగా నేను పనిచేస్తున్న సీఎస్‌డీఎస్ (వర్ధమాన సమాజాల అధ్యయన కేంద్రం) తరచుగా వామపక్ష మేధావుల దాడికి గురయ్యేది.

చాలా స్పష్టంగా ఈ బీజేపీ ట్రోల్స్‌కి ఇదేమాత్రం తెలీదన్నది స్పష్టం. నేను కొనసాగుతున్న మేధో ప్రపంచం అసలు ఉనికిలోనే ఉండదని వీళ్ల భావన కావచ్చు. వీళ్ల ప్రాపంచిక దృక్పథం చాలా సరళంగా ఉంటుంది. అదేమిటంటే పేదలు, విప్లవం గురించి మాట్లాడే ఎవరినైనా సరే వామపక్షం, కమ్యూనిస్టు, సోషలిస్టు, మావోయిస్టు, అర్బన్ నక్సలైట్, రెడ్ అని ముద్రలు వేసేయడమే వీరికి తెలిసిన విద్య. తగిన సాక్ష్యాధారాల విషయంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఈ ట్రోల్స్ మరికొంత లోతైన భావనను సూచిస్తున్నారు. అదేమిటంటే వామపక్షానికి మన కాలంలో అర్థం మారిందన్నదే.

ఈరోజు వామపక్షానికి రెండు రకాల విశిష్ట అర్థాలున్నాయి. పాత అర్థంలో చూస్తే కమ్యూనిస్టులు అంటే మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నమ్మేవారు, సోవియట్ రష్యా తరహా ప్రభుత్వ సోషలిజాన్ని బలపర్చేవారు, భారత్‌లోని అనేక కమ్యూనిస్టు పార్టీలలో ఏదో ఒకదానికి చెంది ఉండేవారు అని అర్థం. వామపక్షానికి ప్రస్తుతం ఏర్పడిన కొత్త అర్థంలో సమానత్వ భావనవైపు నిలబడే ప్రతి ఒక్కరూ చేరతారు. కమ్యూనిస్టు వామపక్షాలు, గాంధియన్ సోషలిస్టులు, సోషలిస్టులు, అంబేద్కరిస్టులు, ఫెమినిస్టులు అందరూ ఈ కోవలోకి వస్తారు. ఈ అన్ని రకాల శ్రేణులకు చెందినవారు ఈ ముద్రను అంగీకరించరు. పైగా ఇది పెద్దగా ఉపయోగపడే వర్ణన కాదు కూడా. కానీ కొత్త ప్రపంచం వీళ్లను ఈ దృష్టితోనే చూస్తోంది.

అంతర్గత పోరు అంతిమ పతనాన్ని ఆపగలదా?

పాత వామపక్షం మరణించింది. త్రిపురలో 25 ఏళ్లుగా సాగిన సీపీఎం పాలన నాటకీయంగా పతనం కావడం.. భారతీయ కమ్యూనిస్టు పార్టీల పతనం, క్షీణతకు చెందిన సుదీర్ఘ ప్రక్రియను మరోసారి ఎత్తి చూపింది. 1970లలో వామపక్ష నిరోధక ప్రక్రియ మొదలయ్యాక, దాని ప్రభావం కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపురలకు, జేఎన్‌యూకు మాత్రమే పరిమితమైపోయింది. 2011లో పశ్చిమబెంగాల్‌లో వామపక్ష పరాజయంతో కమ్యూనిస్టు పార్టీల అంతిమ పతనం ప్రారంభమయింది. వారు ఇప్పుడు కేరళలో పాలనలో ఉన్నప్పటికీ, సీపీఎంలో తీవ్రమవుతున్న అంతర్గత ముఠా పోరు దాని అంతిమ పతనాన్ని తిరగతోడే అవకాశాలను ఏరకంగానూ పెంపొందించదు. ఇక పార్లమెంటేతర కమ్యూనిస్టులుగా పేరొందిన చిన్న బృందం మావోయిస్టులు రాజ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం అనే కాల్పనిక భ్రమను అనుసరిస్తున్నారు కానీ భారత భద్రతా బలగాల ముట్టడిలో అంతమయ్యేందుకు వీరు చేరువలో ఉన్నారు.

స్వేచ్ఛ కోసం మానవ ఆకాంక్షను మరిస్తే ఎలా?

పాత వామపక్ష మరణం అనేది ఏమాత్రం విస్మరించలేని ముగింపు. యుఎస్ఎస్ఆర్ తరహా సోవియట్ సోషలిజానికి చెందిన రాజకీయ, ఆర్థిక వ్యవస్థ విఫలమైంది. రాజకీయంగా అది ప్రవచించిన సోషలిస్టు ప్రజాస్వామ్యం నియంతృత్వం ముసుగులో పార్టీ నియంతృత్వాన్ని ప్రతిపాదించే వాస్తవ ఉద్దేశాన్ని కలిగివుంది. సోవియట్ యూనియన్, తూర్పు యూరోపియన్ కమ్యూనిస్టు వ్యవస్థల పతనం ఆ తరహా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా తీర్పును స్పష్టంగా సూచించింది. తన పాలనలో స్టాలిన్ లక్షలాదిమంది రైతులను వధించడం, పోల్‌పాట్ సాగించిన మారణకాండ వంటివి కమ్యూనిజం ముసుగులో కొనసాగిన నిరంకుశాధికారపు అతి చర్యలకు తిరుగులేని ఉదాహరణగా నిలిచిపోయాయి.

కమ్యూనిస్టు రాజకీయ వ్యవస్థ స్వేచ్ఛకోసం మానవుడి తృష్ణను గుర్తించడంలో విఫలం కాగా, కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ మార్కెట్ తర్కాన్ని, ఆర్థిక ప్రోత్సాహకాల అవసరాన్ని గుర్తించడంలో విఫలమైంది. ఉత్పత్తి సాధనాలపై ప్రభుత్వ యాజమాన్యం ఒక రకం సమానత్వాన్ని సృష్టించింది కానీ ఆర్థిక వ్యవస్థను అది అత్యల్ప సమతుల్యస్థితికి కుదించివేసి వాణిజ్యతత్వాన్ని, సృజనాత్మకతను చంపేసింది. ఇక ప్రభుత్వ సోషలిజం సృష్టించి పెట్టిన నిరంకుశాధికార వైపరీత్యం మార్కెట్లు దాంతో నడవవు అనే సత్యానికి అద్భుత తార్కాణంగా నిలిచిపోయింది. పైగా, పర్యావరణం, నిర్ణయాలను తీసుకోవడంలో కేంద్రీకరణకు సంబంధించిన ఈ ఆర్థిక వ్యవస్థల రికార్డు భయానకంగా మిగిలిపోయింది.

నిస్వార్థ త్యాగమూర్తులు జాతి వ్యతిరేకులా?

అంతర్జాతీయ కారణాలతోపాటు, భారత్‌లో కమ్యూనిస్టు వామపక్షం కుప్పగూలడానికి ఇక్కడి సమాజాన్ని అర్థం చేసుకోవడంలో దానికి ఎదురవుతున్న అసమర్థతే ప్రధాన కారణం. మన కమ్యూనిస్టుల సైద్ధాంతిక పార్శ్వంలోకి యూరోకేంద్రకవాదం జొరబడింది. దీంతో తాము పనిచేస్తున్న సమాజాన్ని వ్యవస్థాగతంగానే వీరు తప్పుగా అర్థం చేసుకున్నారు. మన దేశంలో అసమానత్వ కేంద్రంగా కులం ఉందన్న వాస్తవాన్ని అర్థం చేసుకోవడంలో వీరు విఫలమయ్యారు. అలాగే భారత జాతీయ ఉద్యమం ప్రాధాన్యత స్వభావాన్ని అవగాహన చేసుకోవడంలో వైఫల్యం కూడా ఈ సమస్యలోంచే పుట్టుకొచ్చింది. మరింత లోతుగా చూస్తే, సగటు భారతీయుడి సాంస్కృతిక సున్నితత్వాన్ని తీర్చిదిద్దిన మత, సంప్రదాయిక ప్రపంచాన్ని గుర్తించి, ఎత్తిపట్టడంలో కమ్యూనిస్టులు విఫలమయ్యారు. వేలాది కమ్యూనిస్టుల నిస్వార్థ పూరితమైన త్యాగాలను నిర్లక్ష్యం చేసి వారిని జాతి వ్యతిరేకులుగా ముద్రించడం తప్పే అవుతుంది. కానీ బయట నుంచి వారు భారత్‌కు తీసుకొచ్చిన సిద్ధాంతమే వారి అంతిమ వైఫల్యానికి దారితీయడం విషాదకరం.

దీనర్థం ఏమిటంటే 20వ శతాబ్దపు కమ్యూనిస్టు వామపక్షం ధోరణి మరణించింది. ఇది ఒకందుకు మంచిదే, కానీ రెండో కోణంలో మరింత లోతుగా చూస్తే, వామపక్షం 21వ శతాబ్దంలోకూడా తన ప్రాసంగికతను కొనసాగిస్తోంది. ఈ కోణంలో వామపక్షం సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామిక జవాబుదారీతనం కోసం, పర్యావరణ స్వావలంబన కోసం నిలబడుతోంది. దోపిడీ, అన్యాయంతో కూడిన బలమైన పెట్టుబడిదారీ వ్యవస్థలోనూ అది 'వామపక్షం'గానే ఉంటూ కొనసాగుతోంది. కానీ ఈ లక్ష్య సాధన కోసం అది కొత్త మార్గాలను అన్వేషించడంలో తపన పడుతోంది. ఈ సానుకూల అర్థంలో వామపక్షం భారత్‌కు పరాయిది కాదు. నిజానికి సూటిగా చెప్పాలంటే మన రాజ్యాంగ నిర్మాణపు భావజాలమే వామపక్ష స్వభావంతో ఉంటోంది.

చివరగా... వామపక్షం మరణించింది. కానీ వామపక్ష భావాలు చిరకాలం వర్ధిల్లాలి.

వ్యాసకర్త స్వరాజ్ అభియాన్, జైకిసాన్ సంస్థల్లో సభ్యులు | 98688 88986

సినిమా ఇలా చూపించారా?


తిలక్‌పై సినిమా సాకుతో రెండున్నర కోట్లను మాయం చేయడమే కాదు. వందకోట్ల బడ్జెట్‌తో సంబరాలు చేసుకున్న కమిటీ.. సంబంధిత కాగితాలనూ నిర్వహించకపోవడం, కోట్లాది ప్రజాధనం మాయమైనా పట్టించుకోకపోవడమే అసలు సమస్య.

విశ్లేషణ


మాడభూషి శ్రీధర్

బాలగంగాధర్ తిలక్ పేరు మీద సినిమా తీస్తానని కోట్లాది రూపాయలు ప్రభుత్వం నుంచి తీసుకుని పాత సీరియల్ ముక్కలను సినిమాగా ఇచ్చి ప్రజాధనం కాజేసిన విషయం వి.ఆర్. కమలాపుర్కర్ ఆర్టీఐ దరఖాస్తు ద్వారా వెల్లడైంది. 2001లో భారత గణతంత్ర 50వ వార్షికోత్సవం, బాలగంగాధర్ తిలక్ శతాబ్ది సంబరాలు నిర్వహించడానికి ఒక ఉత్సవ విభాగాన్ని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. తిలక్ కథతో ఒక సినిమా తీయాలని ఈ ఉత్సవ విభాగం నిర్ణయించింది. ఈ విభాగానికి ఎంత బడ్జెట్ కేటాయించారు, ఏ కార్యక్రమాలు నిర్వహించారు, సినిమా సంగతేమయింది, అందుకు ఎంత ఖర్చు చేశారు? అని కమలాపుర్కర్ ఆర్టీఐ కింద అడిగారు. మంత్రిత్వ శాఖలో ఆ ఉత్సవ విభాగానికి సంబంధించిన దస్తావేజులు ఏవీ లేవని, వాటికోసం వెతుకుతున్నామని జవాబిచ్చారు. వినయ్ ధుమాలేకు తిలక్ సినిమా నిర్మాణం కోసం రెండు వాయిదాలలో 2.5 కోట్ల రూపాయలు ఇచ్చారు. ఆర్టీఐ దాఖలైన తరువాతనే ధనం మాయమైన విషయం తెలిసిందని సీపీఐఓ డిప్యూటీ సెక్రటరీ వివరించారు. కనీసం ఏమైందని అడగలేదని, సినిమా వచ్చిందా లేదా అని కూడా అధికారులు విచారించలేదని తేలింది. ఒక్క కాగితం కూడా తమ కార్యాలయంలో లేదని ఆమె చెప్పారు. ఈ ఉత్సవాల విభాగంలో అంతా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే ఉండడం, గణతంత్ర ఉత్సవాలు ముగిసిన వెంటనే విభాగం మూతపడడంతో వారు కూడా వెళ్లిపోయారనీ, వారెవరో ఎక్కడున్నారో ఎంత డబ్బు తీసుకున్నారో కూడా తమకు తెలియదని, ఆ వివరాలున్న ఫైళ్లు కూడా లేవని, అవి ఎక్కడికిపోయాయో తెలియదని అధికారులు తెలిపారు. దస్తావేజు లేవీ లేకపోవడం తీవ్రమైన లోపమని కమిషన్ భావించి రికార్డుల మాయంపైన దర్యాప్తు జరిపించాలని, రెండునెలల్లో నివేదికను సమర్పించాలని సూచించింది.

తనకు సీబీఐ చార్జిషీటు కాపీ ఇవ్వలేదని కమలాపుర్కర్, మంత్రిత్వ శాఖ కూడా చెప్పారు. సీబీఐ ప్రతినిధి, డీఎస్పీ కేఎస్ పథానియా తిలక్ సినిమా పేరుతో 2.5 కోట్ల రూపాయల స్వాహా జరిగినట్టు పరిశోధనలో తేలిందని, పాటియాలా హౌజ్ ఢిల్లీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసామని వివరించారు. ఎంత వెతికినా తిలక్ సినిమా ఫైల్ మాత్రం దొరకలేదని, ఫైల్ మాయం కావడానికి తాము కారణం కాదని, తమకు ఆ ఫైలును అప్పగించిన వారెవరూ లేరని కనుక తాము దానికి బాధ్యులము కాబోమని వివరించారు. గణతంత్ర 50వ వార్షికోత్సవాలకోసమే ఏర్పడిన విభాగం ఆ ఉత్సవాలు పూర్తికాగానే అంతరించిందని. ఆ విభాగం సాక్ష్యాలేమీ లేవని చెప్పారు. దూరదర్శన్ కోసం ఇదివరకు రూపొందించిన తిలక్ సీరియల్ లోని 7 భాగాలలో కొన్ని దృశ్యాలను ఇష్టం వచ్చినట్టు అతికించి దాన్నే కొత్త సినిమాగా సమర్పించారని తేలింది. అయితే పన్నెండేళ్లుగా ఈ ఫైలు కోసం, మాయమైన డబ్బుకోసం పరిశోధన చేయకపోవడం అన్యాయం. కమలాపుర్కర్ తన దగ్గర ఉన్న పత్రాలన్నీ ఇచ్చి ఫైళ్ల వెతకడానికి, నేరస్తులను పట్టుకోవడానికి సహకరించాలని



కమిషన్ ఆదేశించింది. ఫైల్ దొరకడం లేదనే నెపంతో పూర్తి సమాచారం ఇవ్వకపోవడం తప్పు అనీ అందుకు గరిష్ఠ జరిమానా ఎందుకు విధించకూడదో కారణాలను తెలియజేయాలని సీపీఐఓకు నోటీసు ఇచ్చింది.

సీపీఐఓ అందుకు వివరంగా జవాబిచ్చారు. ఫైలు దొరకకపోయినా దరఖాస్తు దారుడు అడిగిన సమాచారాన్ని సేకరించి ఇచ్చిందని వివరించారు. ప్రజల సొమ్ము కాజేసిన వారిని కాపాడే దురుద్దేశం ఇక్కడ ఎవరికీ లేదని, కమలాపుర్కర్‌తో సమన్వయం చేసి సమాచారం మొత్తం సేకరించామన్నారు. విజ్ఞాన్ భవన్ అనుబంధ భవనంలో, మంత్రిత్వ శాఖ రికార్డు గదుల్లో, జాతీయ పురావస్తు గ్రంథాలయంలో ప్రతి దస్తావేజును వెతికించామని, 15.1.2018నాడు సర్చ్ మెమొరాండంను విడుదల చేసి అన్ని విభాగాలకు పంపించామని, గత సంవత్సరమే ఫైళ్లుపోయాయని పోలీసు ఫిర్యాదు కూడా చేశామని, సీబీఐ పరిశోధనకు అవసరమైన ఫైళ్ల సాక్ష్యాలు కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. 2015లో కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం ఈ ఫైళ్లన్నీ చిట్టచివరిసారి ఎవరి అధీనంలో ఉన్నాయో కనుక్కునే ప్రయత్నం కూడా ఆరంభించామని వివరించారు. తాను కేవలం 8 నెలల కిందటే సీపీఐఓగా బాధ్యతలు స్వీకరించానని, కనుక తనకు ఈ సినిమా మోసం రికార్డులతో సంబంధమే లేదని తనపైన జరిమానా విధించడం భావ్యం కాదని విన్నవించారు.

కమలాపుర్కర్ 13.12.2012 నుంచి అనేక మార్లు ఆర్టీఐ దరఖాస్తులు సమర్పించారు. అనేకానేక అంశాల ద్వారా ఈ వ్యవహారానికి సంబంధించిన సమాచారం అడిగారు. ఫైళ్ల అదృశ్యం వల్ల ఆ సమాచారం ఇవ్వలేకపోయారు. కాని ఆయనే మరొక ఆర్టీఐ దరఖాస్తు ద్వారా తిలక్ సినిమాకోసం 2.5 కోట్ల రూపాయల మంజూరీ (విడుదల) పత్రం ప్రతిని ఇచ్చారు. ప్రసారభారతి 7 తిలక్ ఎపిసోడ్ల నిర్మాణ పత్రాలను కూడా ఆయనే ఇచ్చారు.


ధుమాలే పైన చార్జిషీటు దాఖలుచేసినా, అతనికి ఏ ఆధారమూ లేకుండా కోట్ల రూపాయలు సమర్పించిన అధికారులెవరు? ఫైళ్లమాయం చేసిన వారెవరు? ధుమాలే సమర్పించిన సినిమా సీడీ దూరదర్శన్ వారి ఏడు ఎపిసోడ్ల కత్తిరింపులు అతికింపులా కాదా అని చూసిన వారే లేరా అనే ప్రశ్నలకు సమాధానం మాత్రం దొరకలేదు. పూర్తి సమాచారం ఇచ్చారనీ, కావలసిన చర్యలు తీసుకున్నారని ప్రశంసించి, అప్పీలును ముగించడమైనది. (వీఆర్ కమలాపుర్కర్ వర్సెస్ సాంస్కృతిక మంత్రిత్వశాఖ CIC/SH/A/2016/000484 కేసులో 27.2.2018 నాటి ఆదేశం ఆధారంగా).

వ్యాసకర్త కేంద్ర సమాచార కమిషనర్
professorsridhar@gmail.com

పరిణత విప్లవకారుడు ప్రభాకర్

రెండు దశాబ్దాల క్రితం బీఎడ్ పూర్తి చేసి డీఎస్సీ పరీక్షకు అర్హుడైన ప్రభాకర్ తాజాగా తెలంగాణ డీఎస్సీ పరీక్ష సమయంలోనే ఎన్‌కౌంటర్‌కు గురై తన అంతిమ యాత్రలో ఊరేగవలసిరావడం కాకతాళీయమూ, విషాదం కూడా.

సందర్భం


వరవరరావు

రాజ్యం దృష్టిలో సంచలనాత్మక నాయకుడిగా నమోదు కాలేదు గానీ ప్రజల హృదయాల్లో ఇంచుమించు రెండు దశాబ్దాలుగా ప్రభాకరుడిగా వెలుగొందుతున్న దడబోయిన స్వామి విప్లవోద్యమం ఎదుర్కొనే తీవ్రమైన కష్టనష్టాల దృష్ట్యా జీవితంలోని పశ్చిమార్థంలోకి ప్రవేశిస్తున్నట్లే. తాను, తనతోపాటు క్యాంపులో ఉండిపోయిన ఆదివాసీ మహిళ రత్న.. తెలంగాణ గ్రేహౌండ్స్ దాడిచేసిన మార్చ్ 2వ తేదీ ఉదయం తీవ్ర అనారోగ్యంతో కదలలేని స్థితిలో ఉన్నారు. అయినా మొదట తనను గురిచూసి కాల్చిన గ్రేహౌండ్స్‌ను ప్రతిఘటించడానికే ప్రయత్నించాడు ప్రభాకర్. గ్రేహౌండ్స్‌లో మరణించిన సుశీల్‌కుమార్ శరీరంలో వెళ్లిన బుల్లెట్ ఎదురుగా వచ్చి తాకింది కాదు. వెనుకనించి దూసుకువచ్చిందని పోస్ట్‌మార్టమ్ రిపోర్టు. శవపరీక్ష చేసినవాళ్లు నిజాలు చెప్పవచ్చు చెప్పకపోవచ్చు గానీ శవాలు అబద్ధం చెప్పవు కదా.

దడబోయిన స్వామి ఏభైమూడేళ్లకు పూర్వం అప్పటి అవిభక్త వరంగల్ జిల్లాలో కడిపికొండ శివారుగ్రామంగా ఉన్న రాంపేట గ్రామంలో ఇద్దరన్నల తర్వాత మూడోవాడుగా ఒక పేద గొల్లకుటుంబంలో పుట్టాడు. నగర శివారు ప్రాంతంలో రాజకీయ, విద్యా చైతన్యం ఉండటం వల్ల పట్టుదలగా చదువుకున్నాడు. ఐదోతరగతి వరకు ఊర్లో, ఇంటర్‌వరకు కాజీపేటలో, డిగ్రీ కాకతీయ యూనివర్సిటీలో చేసి హనుమకొండ బీఎడ్ కాలేజీలో బీఎడ్ చేశాడు, తర్వాత ఎంఎస్సీ కూడా పూర్తి చేసి కడిపికొండ పరిసర గ్రామాల్లో విద్యావలంటీర్‌గా పనిచేసాడు.

స్వామికి బుద్ధి తెలిసేనాటికే కడిపికొండ, భట్టుపల్లి, కాజీపేట డీజల్‌కాలనీ, రోడ్డు దాటితే సోమిడి మొదలైన అన్ని గ్రామాల్లో విప్లవోద్యమం, రాడికల్ విద్యార్థి, యువజనోద్యమాలే గ్రామీణ వరంగల్ జిల్లాలో ప్రాధాన్యంలో ఉన్నవి. తనకంటే ముందు సీకేఎం కాలేజీ విద్యార్థి అయిన క్రాంతి రణదేవ్, తన ఊరివాడే అనదగిన శ్యాంసుందరరెడ్డి ఆయనకు నవయవ్వనం నాటికే వేలుపట్టుకొని నడిపించే రాడికల్ విద్యార్థి, యువజనోద్యమ నాయకులయ్యారు. సూరపనేని జనార్దన్, జన్నుచిన్నాలు నాయకత్వ వారసత్వాన్ని స్వీకరించి కాకతీయ యునివర్సిటీలో రాడికల్ విద్యార్థి ఉద్యమం మొదలు, జిల్లాలో విప్లవోద్యమం విస్తృతంగా నిర్మాణం చేసిన పులి అంజయ్య (సాగర్)కు పైన పేర్కొన్న గ్రామాలు పెట్టని కోటలు. ఈ వాతావరణంలో విద్యార్థిగానైనా, ఉపాధ్యాయునిగానైనా మసలుకున్న స్వామి 1985 నుంచే ప్రజలమధ్య వివిధ రకాల విప్లవ కార్యకలాపాల్లో పాల్గొంటూనే ఉన్నాడు. విద్యావలంటీర్‌గా పనిచేసే అవకాశం ఉపయోగించుకొని తన ఊరి పరిసర గ్రామాల్లో స్టడీసర్కిల్స్ ఏర్పాటుచేసి విప్లవ రాజకీయ అధ్యయనం, అధ్యాపనలను ప్రోత్సహించాడు.

ఆయన పనిచేసిన తీరుకు ఒక ఉదాహరణ చెప్పాలంటే తీవ్ర నిర్బంధం అమలవుతున్న 1999లో



రాజ్యం దృష్టిలో పడిన తన సీనియర్ ఒకరు శత్రువు దృష్టి మళ్లించడానికి ఖమ్మంలో కాంగ్రెస్ సేవాదళ్ శిబిరంలో పాల్గొనడానికి వెళ్తే తాను కూడ వెంట వెళ్లాడు. కానీ మళ్లీ అతనితో తిరిగి రాలేదు. పోలీసులకేమి ఉప్పు అందిందో కానీ వచ్చి ఇల్లంతా సోదా చేసారు. ఇంటి అటక పైన గెరిల్లా యూనిఫాం కనిపించింది. ఇంటివాళ్లను వేధించి, బెదిరించి స్వామి వెనక్కిరాగానే ఎస్పీ ఆఫీసుకు తీసుకురమ్మని పురమాయించి పోయారు. స్వామి ఇంటికివచ్చి పోలీసులు వచ్చి పోయారని ఇంటివాళ్లు చెప్పగానే అటక ఎక్కి చూసి ఇంక అదే పోకడగా వెళ్లిపోయాడు. అలా 2001లో అజ్ఞాత జీవితాన్ని ఎంచుకున్న స్వామి ఏడేళ్ల పాటు వరంగల్, జనగామ ఏరియాలో పనిచేసి కమాండర్ స్థాయికి ఎదిగాడు. 1993కన్నా ముందు సాగర్‌కు కొరియర్‌గా కూడ పనిచేసాడు.

ఇంత సుదీర్ఘకాలపు పట్టణ, గ్రామీణ విద్యార్థులు, యువకులు, ప్రజలమధ్యన వివిధ రంగాలలో పనిచేసిన అనుభవంతో ఒక స్థిమితమైన పరిణతితో ఆయన 2008లో దండకారణ్యానికి వెళ్లి అక్కడ అప్పటినుంచి స్థిరంగా సీపీఐ మావోయిస్టు సెంట్రల్ రీజినల్ బ్యూరోలో ప్రెస్‌వర్క్‌లో ఉన్నాడు. నాయకత్వానికి శ్రేణులకు అనుసంధానంగా పత్రిక, ప్రచురణలు వెలువరించడంలో నిరంతరం కృషిచేస్తూ నేర్చుకుంటూనే నేర్పుతూ దండకారణ్య స్పెషల్ జోనల్‌కమిటీ డివిజన్ కమిటీ నాయకత్వ స్థాయికి ఎదిగాడు. అంత కీలకమైన స్థానంలో ఇంత సుదీర్ఘకాలంగా ఉంటూ శత్రువు దృష్టి పడకుండా ఆయన వ్యవహరించిన తీరు ఆదర్శప్రాయమైనది.

రాంపేట గ్రామ ఉమ్మడి అవసరాల కోసం ఉపయోగించే ఏ అగ్రిమెంట్ కాగితంలోనైనా, యాదవ సంగం రికార్డుల్లో, స్థల కొనుగోలు కాగితాల్లో, స్మశాన వాటిక కాగితాల్లో, ప్రభుత్వ ఫిర్యాదుల్లో ప్రభాకర్ రాతే ఉంది. అలాంటి వ్యక్తి మార్చి 2న ఎన్‌కౌంటర్లో చనిపోయినప్పుడు వార్తల్లోనూ, బ్యానర్లలోనూ, మావోయిస్టు పార్టీ కేంద్ర రీజనల్ బ్యూరో ప్రెస్ ఇన్‌చార్జిగా ఉన్నాడని వచ్చిన వార్త రాంపేటకే ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఊళ్లో కాగితాలపై రాసిన పని అతడిని దక్షిణభారత దేశం దాకా తీసుకుపోయింది. 1998లో గ్రామంలోనే తొలి వ్యక్తిగా బీఎడ్ పూర్తి చేసి డీఎస్సీ పరీక్షకు అర్హుడైన ప్రభాకర్ 2018 మార్చి 2వ తేదీ తాజాగా తెలంగాణ డీఎస్సీ పరీక్ష జరిగిన సమయంలోనే తన అంతిమ యాత్రలో ఊరేగవలసిరావడం కాకతాళీయమూ, విషాదం కూడా.

(మార్చి 2న పూజారి కాంకేర్ అడవిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేలకొరిగిన దడబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్ స్మృతిలో)

వ్యాసకర్త విరసం సంస్థాపక సభ్యులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083



గురువారం గాంధీభవన్‌లో కోమటిరెడ్డి, సంపత్‌లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న ఉత్తమ్, జానారెడ్డి తదితరులు

బొందబెట్టే దాకా
పోరు ఆగదు

టీఆర్‌ఎస్‌పై విరుచుకుపడ్డ కోమటిరెడ్డి, సంపత్

- వివరణ కూడా తీసుకోకుండా బహిష్కరిస్తారా అని ఫైర్
- తమపై ముఖ్యమంత్రి కక్షగట్టారంటూ ఆవేదన
- 48 గంటల దీక్షను విరమింపజేసిన ఉత్తమ్, జానారెడ్డి

సాక్షి, హైదరాబాద్: అధికార టీఆర్‌ఎస్‌ను గద్దె దింపి బొందబెట్టేంత వరకు తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్.సంపత్ కుమార్ ప్రకటించారు. శాసనసభ నుంచి తమను బహిష్కరించినందుకు నిరసనగా గాంధీభవన్‌లో చేపట్టిన 48 గంటల ప్రజాస్వామ్య పరిరక్షణ నిరాహార దీక్షను గురువారం సాయంత్రం విరమించారు. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, పీఏసీ చైర్మన్ గీతారెడ్డి తదితరులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి, సంపత్ భావోద్వేగంతో మాట్లాడారు. 'గతంలో ఇదే గవర్నర్‌ను చేయిపట్టి గుంజి, ఆయన టేబుల్ ఎత్తుకెళ్లి, బెంచీలు ఎక్కి, మైకు విరిచిన వ్యక్తి హరీశ్‌రావు. కాని మేం ఏమీ చేయకున్నా మమ్మల్ని సభ నుంచి బహిష్కరించే తీర్మానాన్ని ఆయన ప్రవేశపెట్టారు. ప్రజాస్వామ్యయుతంగా పని చేసిన మమ్మల్ని టీఆర్‌ఎస్ ప్రభుత్వం దిగజారి బహిష్కరించింది. అందుకే ఆ పార్టీని అంతమొందించేంత వరకు పోరాడతాం' అని శపథం చేశారు.

నోటీసులు ఇవ్వకుండా ఎలా బహిష్కరిస్తారు?: కోమటిరెడ్డి

సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, 'కేసీఆర్‌కు తెలంగాణ సమాజం అంటే గిట్టదు. కేవలం ఒక సామాజిక వర్గం మనుషులు, తన కుటుంబం, కొంతమంది తప్ప రాష్ట్రంలోని 4 కోట్ల మంది ఆయనకు పడదు. గజ్వేల్ నియోజకవర్గంలో జనం చచ్చిపోతున్నా ఏనాడూ వారి వంక చూడని కేసీఆర్.. నల్లగొండకు వచ్చి పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అక్కడ కేసీఆర్ మొహానికి ఎవరూ ఓట్లేయరు. ఇటీవల నేను గజ్వేల్‌కు వెళ్లాను. అప్పటి నుంచి నాపై సీఎం కక్ష కట్టారు' అని ఆరోపించారు. ఓ సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలంటేనే మూడుసార్లు నోటీసులిస్తారని, అలాంటిది ఎమ్మెల్యేలను నోటీసులు లేకుండా ఎలా బహిష్కరిస్తారని నిలదీశారు. తామంటే కేసీఆర్‌కు భయమని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు దమ్ముంటే నల్లగొండకు వచ్చి తనపై పోటీ చేయాలని కోమటిరెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ అయినా ఆయన కుటుంబ సభ్యులైనా తనపై పోటీకి దిగితే ఓడిపోవడం ఖాయమన్నారు. మంత్రులంతా కలసి నల్లగొండలో తిష్ట వేసినా తనను అడ్డుకోలేరని, తాను ఓడిపోతే గాంధీభవన్ మెట్లు కూడా ఎక్కనని, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని స్పష్టం చేశారు.

నా కుటుంబంపై పగబట్టారు: సంపత్

మరో ఎమ్మెల్యే సంపత్ మాట్లాడుతూ, కేసీఆర్‌కు దళితులు, బీసీలు, రెడ్లు అంటే భయం పట్టుకుందని, అందుకే వారి పట్ల విపరీత ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 'టీఆర్‌ఎస్‌లో చేరాలని, డబ్బులు ఇస్తామని నాపై చాలాసార్లు ఒత్తిడి తెచ్చారు. నా భార్య ఉద్యోగంపై విచారణ జరిపారు. నా తమ్ముడి కాంట్రాక్టులను రద్దు చేశారు. అయినా వినకపోవడంతో ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేశారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనంత దుర్మార్గ రాజకీయాలకు కేసీఆర్ పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రాణమున్నంత వరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని, తాను మరణిస్తే కాంగ్రెస్ జెండా కప్పాలని కోరుకుంటున్నట్లు ఆవేశంగా మాట్లాడారు. సమావేశంలో మండలిలో విపక్ష నేత షబ్బీర్ అలీ, కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి, పద్మావతి, దొంతి మాధవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చిన్నారెడ్డి, వంశీచంద్ రెడ్డి, పార్టీ నేతలు బలరాం నాయక్, మల్లు రవి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ దీక్షకు టీజేఏసీ చైర్మన్ కోదండరాం, సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ సంఘీభావం ప్రకటించారు.

తీర్పు వచ్చే వరకు చర్యలు ఆపండి

కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిన కాంగ్రెస్

సాక్షి, న్యూఢిల్లీ: తమ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల శాసన సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై హైకోర్టు తీర్పు వెలువడేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు. పార్టీ సీనియర్ నేతలు మర్రి శశిధర్‌రెడ్డి, నంది ఎల్లయ్య, వీహెచ్ తదితరులు గురువారం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఓపీ రావత్‌ను కలసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా స్పీకర్ తమ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేశారని, దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు.


థర్డ్ ఫ్రంట్ పెద్ద స్టంట్: జైపాల్ రెడ్డి

దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ కూటమి థర్డ్ ఫ్రంట్ అంటూ కేసీఆర్ పెద్ద స్టంట్లు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీతోనే కలసి ఉంటారని అన్నారు. ఇకపై దేశంలో బీజేపీకి అన్నీ పరాజయాలే అని, వారణాసిలో కూడా ప్రధాని మోదీ ఓడిపోతారని జోస్యం చెప్పారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలు చాలా బాధాకరమని, తమ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాల రద్దు సరికాదని పేర్కొన్నారు.


ఇంత మొండితనమా..?

రిజర్వేషన్ల అంశంపై కేంద్రాన్ని నిలదీసిన టీఆర్‌ఎస్ ఎంపీలు

సాక్షి, న్యూఢిల్లీ: జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకునే అధికారం తెలంగాణకు ఇవ్వాలని ఇన్నిరోజులుగా అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని టీఆర్‌ఎస్ ఎంపీలు విమర్శించారు. కేంద్రానికి అర్థమైతలేదా.. లేక మొండితనమా..? అని దుయ్యబట్టారు. రిజర్వేషన్ల అంశంపై లోక్‌సభలో గురువారమూ ఎంపీలు నిరసన చేపట్టారు. ఎంపీలు జితేందర్‌రెడ్డి, కల్వకుంట్ల కవిత, బి.వినోద్‌కుమార్, అజ్మీరా సీతారాం నాయక్, బూర నర్సయ్య గౌడ్, సీహెచ్ మల్లారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బాల్క సుమన్, కొత్తా ప్రభాకర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీబీ పాటిల్, నగేశ్, పసునూరి దయాకర్ సభ వెల్‌లోకి దూసుకెళ్లి ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. సభా కార్యక్రమాలు స్తంభించడంతో సభాపతి సభ పలుమార్లు వాయిదా వేశారు. అనంతరం టీఆర్‌ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ హాల్‌లోనూ ఆందోళన చేపట్టామని, వివిధ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు.



- ఉద్యోగుల హెల్త్ స్కీంలో మార్పులు ఉండబోవని, స్కీంను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు హామీ ఇచ్చినట్లు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హెల్త్ స్కీంను ఆరోగ్య శ్రీ పథకం పరిధిలోకి మార్చారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు.







సంతోషంగా లేం

'హ్యాపినెస్ ఇండెక్స్'లో 133వ స్థానంలో భారత్ • పాకిస్తాన్, శ్రీలంక కన్నా వెనుకంజే
• ప్రథమ స్థానంలో ఫిన్లాండ్, అమెరికాకు 18వ ర్యాంకు

లండన్: ప్రపంచంలో సంతోషమయ జీవితాన్ని గడుపుతున్న దేశాల్లో భారత్ స్థానం దిగజారింది. 156 దేశాలతో కూడిన జాబితాలో భారత్ 133వ స్థానంతో సరిపెట్టుకుంది. గతంలో భారత్ ర్యాంకు 122 కావడం గమనార్హం. సార్క్‌దేశాలతో (దక్షిణాసియా) పోల్చితే యుద్ధ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న అఫ్గానిస్తాన్ (145 ర్యాంక్) కన్నా మాత్రమే ఈసారి మెరుగైన స్థితిలో ఉంది. పొరుగుదేశాలైన పాకిస్తాన్–75, భూటాన్–97, నేపాల్–101, బంగ్లాదేశ్–115, శ్రీలంక–116 భారత్ కన్నా మెరుగైన ర్యాంకులు సాధించాయి. ఈ నెల 20న 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపినెస్'ను పురస్కరించుకుని ఐరాసకు చెందిన సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ సొల్యూషన్స్ నెట్‌వర్క్(ఎస్‌డీఎస్‌ఎన్) ఈ వార్షిక నివేదిక విడుదల చేసింది. అత్యంత సంతోషమయ దేశంగా ఫిన్‌లాండ్ నిలవగా ఆ తరువాతి స్థానాల్లో వరసగా నార్వే, డెన్మార్క్ ఉన్నాయి. వలస దారుల స్థితిగతులు, తలసరి ఆదాయం, స్వేచ్ఛ, విశ్వాసం, దాతృత్వం, అవినీతిరాహిత్యం, ఆరోగ్యకర ఆయుఃప్రమాణం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నివేదిక రూపొందించారు. 170 పేజీల రిపోర్ట్‌లో...ప్రపంచాన్ని పీడిస్తున్న ఊబకాయం, కుంగుబాటు, మత్తు పదార్థాలు వంటి ఆరోగ్య సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇతర దేశాలతో పోల్చితే ఈ సమస్యలు అమెరికాలో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. గతంలో అగ్రస్థానంలో ఉన్న డెన్మార్క్‌ను వెనక్కి నెట్టి ఈ ఏడాది సూచీలో అత్యంత సంతోషకరమైన దేశంగా ఫిన్‌లాండ్(గతంలో అయిదోస్థానం) నిలిచింది. ప్రకృతి, భద్రత, పిల్లల సంరక్షణ, మంచి పాఠశాలలు, ఉచిత వైద్యసేవలు వంటి అంశాల్లో ఫిన్‌లాండ్ అత్యుత్తమ మార్కులు సాధించింది. అమెరికా 18వ స్థానంలో (గతేడాది 14), బ్రిటన్–19, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్–20వ స్థానాల్లో నిలిచాయి. ఈ జాబితాలో సిరియా కన్నా వెనిజులా వెనుకబడింది. భారత్, చైనా లాంటి వర్ధమాన దేశాల్లో ప్రజలు గ్రామాల నుంచి పట్టణాలకు తరలిపోతున్నా వారు సంతోషంగా ఉండట్లేదని తేలింది.

తొలి ఐదు	చివరి ఐదు ర్యాంకులు
1. ఫిన్లాండ్	156. బురుండి
2. నార్వే	155. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్
3. డెన్మార్క్	154. దక్షిణ సూడాన్
4. ఐస్‌లాండ్	153. టాంజానియా
5. స్విట్జర్లాండ్	152. యెమెన్

బ్రాండెడ్ బాటిళ్లలో విషం

90 శాతం సీసాల్లో ప్లాస్టిక్ అవశేషాలు • భారత్ సహా 9 దేశాల్లో పరిశోధన



న్యూయార్క్: దాహాన్ని తీర్చుకునేందుకు గుక్కెడు నీళ్లు తాగాలన్నా భయపడే పరిస్థితులొచ్చాయి. తమ నీళ్లు అత్యంత సురక్షితమైనవని ప్రకటనలు గుప్పించే కంపెనీల నీళ్ల బాటిళ్లలో భారీగా సూక్ష్మస్థాయి ప్లాస్టిక్ అవశేషాలు ఉన్నట్లు ఓ అధ్యయనంలో తేలింది. అమెరికా, చైనా, భారత్, బ్రెజిల్, ఇండోనేసియా, కెన్యా సహా 9 దేశాల్లో న్యూయార్క్ స్టేట్ వర్సిటీ శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలో ఈ విషయం తేలింది. 9 దేశాల్లో ప్రజాదరణ పొందిన 11 బ్రాండ్లకు చెందిన 259 ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను పరీక్షించారు. ఈ నీళ్ల బాటిళ్లలో సగటున ఒక్కోదానిలో 325 ప్లాస్టిక్ అవశేషాలు, గరిష్టంగా ఓ బాటిల్‌లో 10,000 ప్లాస్టిక్ అవశేషాలు ఉన్నట్లు గుర్తించారు. పరీక్షించిన 259 బాటిళ్లలో 90 శాతం వాటిలో ప్లాస్టిక్ రేణువులు ఉన్నాయనీ, 17 బాటిళ్లలో ప్లాస్టిక్ అవశేషాలు లేవని తేల్చారు. జర్నలిజం ప్రాజెక్ట్ ఆర్బ్ మీడియా సూచన మేరకు తాము ఈ పరిశోధన చేశామన్నారు. కుళాయి నీళ్లతో పోల్చుకుంటే ఈ వాటర్ బాటిళ్లలో ప్లాస్టిక్ అవశేషాలు రెండింతలు అధికంగా ఉన్నాయి. దీంతో మంచినీళ్లలో ప్లాస్టిక్ వల్ల కలిగే ముప్పును సమీక్షిస్తామని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) తెలిపింది.


సరైన విధానం కాదు

నీళ్ల బాటిళ్లలో ప్లాస్టిక్ అవశేషాలను గుర్తించేందుకు ఆర్బ్ మీడియా, న్యూయార్క్ స్టేట్ వర్సిటీ అనుసరించిన విధానాన్ని నెస్లే సంస్థ తప్పుపట్టింది. శాస్త్రవేత్తలు వాడిన నైల్‌రెడ్‌డై సాంకేతికతతో కచ్చితమైన ఫలితాలు వెలువడే అవకాశం లేదని వెల్లడించింది. మరోవైపు తాము కఠినమైన పద్ధతుల ద్వారా నీళ్ల శుద్ధీకరణను చేపడుతున్నట్లు కోకాకోలా బీబీసీకి తెలిపింది.



గత ఏడేళ్లలో సిరియాలో సర్వం కోల్పోయిన 7,40,000 మంది చిన్నారులకు గుర్తుగా జర్మనీలోని బెర్లిన్‌లో 740 టెడ్డీబేర్ బొమ్మలను పేరుస్తున్న చిన్నారి

ఆర్మీలో ఐదేళ్లు చేస్తేనే ప్రభుత్వ ఉద్యోగం!



న్యూఢిల్లీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను ఆశించే అభ్యర్థులందరూ తప్పనిసరిగా ఐదేళ్లపాటు సైన్యంలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని రక్షణరంగంపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీ సంఘం కేంద్రానికి సిఫార్సు చేసింది. త్రివిధ దళాల్లో సైనిక సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కమిటీ ఈ మేరకు ఓ నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. ఈ విషయాన్ని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం(డీవోపీటీ) దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు కమిటీ తెలిపింది. ఈ సమస్య తీవ్రతను రక్షణశాఖ డీవోపీటీ దృష్టికి సరిగ్గా తీసుకెళ్లలేకపోయిందని ఆక్షేపించింది. ప్రస్తుతం భారత ఆర్మీలో 7,679 మంది అధికారులతో పాటు 20,185 మంది జూనియర్ కమిషన్డ్ అధికారులు, నేవీలో 1,434 మంది అధికారులతో పాటు 14,730 మంది సెయిలర్లు, వాయుసేనలో 146 మంది అధికారులు, 15,357 మంది ఎయిర్‌మెన్ల స్థానాలు ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది.

రజనీ పార్టీలోకి ధనుష్, సౌందర్య





సాక్షి ప్రతినిధి, చెన్నై: ప్రముఖ నటుడు రజనీకాంత్ తమిళనాట కొత్తగా పెట్టబోయే రాజకీయ పార్టీలో ఆయన కుటుంబసభ్యులు చేరనున్నట్లు తెలుస్తోంది. రజనీకాంత్ చిన్న కూతురు సౌందర్యతోపాటు పెద్ద కుమార్తె ఐశ్వర్య భర్త, నటుడు ధనుష్‌లు పార్టీలో చేరతారని సమాచారం. రజనీకాంత్ ప్రస్తుతం హిమాలయాల్లో ఆధ్యాత్మిక పర్యటనలో ఉన్నారు. కాగా, రాజకీయాల్లోకి వచ్చిన వారు త్యాగాలకు సిద్ధం కావాలని, తాను సైతం అందుకు సిద్ధంగా ఉన్నానని రజనీకాంత్ అన్నారు. రిషీకేశ్‌లో ఓ ఇంగ్లిష్ చానల్ ప్రతినిధితో ఆయన మాట్లాడారు. 'రాజకీయ నాయకుడిగా కొత్త పాత్రను దేవుడిచ్చాడు. ఈ పాత్రకూ 100 శాతం న్యాయం చేయగలను' అని చెప్పారు.

ప్రశ్నపత్రం లీకేజీ అబద్ధం: సీబీఎస్‌ఈ

న్యూఢిల్లీ: 12వ తరగతి అకౌంటెన్సీ ప్రశ్నపత్రం బహిర్గతమైందన్న ఆరోపణలను సీబీఎస్‌ఈ కొట్టిపారేసింది. పరీక్ష కేంద్రాల్లో సీళ్లు చెక్కుచెదరకుండా ఉన్నాయని వివరణ ఇచ్చింది. బూటకపు వార్తలు ప్రచారం చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది. ప్రశ్నపత్రం లీకైందంటూ తనకు ఫిర్యాదులు వచ్చినట్లు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా గురువారం ఉదయం ట్వీట్ చేయడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది. దీనిపై సీబీఎస్‌ఈ సీనియర్ అధికారి ఒకరు స్పందిస్తూ..ప్రశ్నపత్రం లీక్ కాలేదని తెలిపారు. పరీక్షల స్ఫూర్తిని దెబ్బతీయడానికే కొందరు పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల ద్వారా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

జయ్ షా కేసులో 'ది వైర్'కు ఊరట

న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా కొడుకు జయ్ వ్యాపార లావాదేవీలపై కథనం ప్రచురించి పరువు నష్టం కేసు ఎదుర్కొంటున్న మీడియా సంస్థ ది వైర్, ఆ సంస్థ పాత్రికేయులకు స్వల్ప ఊరట లభించింది. ఏప్రిల్ 12 వరకు ఈ కేసు విచారణను నిలిపేయాలంటూ గురువారం సుప్రీంకోర్టు గుజరాత్ ట్రయల్ కోర్టును ఆదేశించింది. అలాగే గుజరాత్ హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ ది వైర్ పాత్రికేయులు దాఖలుచేసిన పిటిషన్‌పై 2 వారాల్లోగా స్పందించాలని జయ్ షా, ఇతరులకు సూచించింది. పాత్రికేయులకు ట్రయల్ కోర్టు జారీచేసిన సమన్లను రద్దు చేయడానికి నిరాకరించింది. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్, వెబ్ మీడియాకు ధర్మాసనం చీవాట్లు పెట్టింది. ' కొందరు తామే జడ్జీలమనుకుంటూ తీర్పులిస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఇతరుల గురించి ఏమనుకుంటే అదే రాయకూడదు' అని వ్యాఖ్యానించింది.

దౌత్యాధికారిని పిలిపించుకున్న పాక్



ఇస్లామాబాద్/న్యూఢిల్లీ: భారత్‌లో పాక్ హైకమిషనర్ సొహైల్ మహమూద్‌ను పాక్ వెనక్కు పిలిపించుకుంది. న్యూఢిల్లీలోని పాక్ దౌత్యకార్యాలయంలోని ఉద్యోగులను భారత అధికారులు వేధిస్తున్నారని, అందుకే చర్చలకోసం పిలిపించినట్లు పాక్ తెలిపింది. పాక్ దౌత్యవేత్తలు, వారి కుటుంబీకులు, కార్యాలయ ఉద్యోగులపై నిఘా సంస్థల వేధింపులు ఎక్కువయ్యాయని భారత ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని పాక్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముహ్మద్ ఫైజల్ ఇస్లామాబాద్‌లో ఆరోపించారు. కాగా, పాక్ తన దౌత్యాధికారిని స్వదేశానికి చర్చలకోసం పిలిపించుకోవటం సహజంగా జరిగేదేనని దీనిపై పెద్ద వివాదమేమీ లేదని భారత్ స్పష్టంచేసింది. పాక్‌లోని భారత ఎంబసీ అధికారులకు ఇంతకన్నా చాలా సమస్యలు ఎదురవుతున్నాయని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ తెలిపారు.

ఏడుగురు మంత్రులు ఏకగ్రీవం

న్యూఢిల్లీ: రాజ్యసభకు ఏడుగురు కేంద్ర మంత్రులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జైట్లీ మాత్రం పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది. న్యాయశాఖ మంత్రి రవిశంకర్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి జవదేకర్, చమురు మంత్రి ప్రధాన్, సామాజిక న్యాయ శాఖ మంత్రి థావర్‌చంద్ గెహ్లాట్, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ఇంకా పురుషోత్తం రుపాలా, మన్సుఖ్ మండావియా ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రధాన పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం కాగా పశ్చిమ బెంగాల్, కర్ణాటక, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణల్లో స్థానాల కంటే అభ్యర్థులు ఎక్కువ మంది ఉండటంతో ఈ నెల 23న ఎన్నికలు జరుగనున్నాయి. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని 10 స్థానాలకు గాను 11 మంది బరిలో ఉండటంతో అక్కడ ఎన్నికలు అనివార్యమయ్యాయి. అక్కడి అభ్యర్థుల్లో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీతోపాటు జయా బచ్చన్, జీవీఎల్ నరసింహా రావు బరిలో ఉన్నారు. అసెంబ్లీ బలాబలాల ప్రకారం ఇక్కడున్న పదింటిలో 8 సీట్లను బీజేపీ గెలుచుకోవచ్చు.

విపక్షాలన్నీ ఏకతాటిపైకి..!

మోదీపై మూకుమ్మడి పోరుకు కసరత్తు • మారుతున్న సమీకరణాలు

• బీఎస్పీతో వైరం గతమే.. దీన్ని మరిచిపోవటమే మంచిది: అఖిలేశ్
• విపక్షాలను కలిపేందుకు రాహుల్‌గాంధీ చొరవ

లక్నో/ముంబై: యూపీ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమితో దేశవ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. 20 ఏళ్లకు పైగా రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న ఎస్పీ, బీఎస్పీలు ఏకమై సాధించిన ఈ ఫలితాలతో బీజేపీ వ్యతిరేక బలమైన కూటమి నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకుంటామని బీఎస్పీ అధినేత్రి మాయావతి ఉద్ఘాటించారు. తాజా ఓటమితో బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లొచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. బీఎస్పీతో కలిసి ముందుకెళ్లేందుకు సిద్ధమేనని ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సంకేతాలిచ్చారు. గతాన్ని మరిచిపోయి (బీఎస్పీ, ఎస్పీ మధ్య వైరం, కాంగ్రెస్ విమర్శలు).. బీజేపీని ఎదుర్కొనేందుకు సిద్ధమేనని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్‌తో ఇప్పటికీ సత్సంబంధాలే ఉన్నాయని అఖిలేశ్ తెలిపారు. కాగా విపక్షాలను ఏకం చేసేందుకు రాహుల్ ఒక్కో పార్టీ నేతతో వ్యక్తిగతంగా సమావేశమవుతున్నారు. దీంతో 2019లో పోటీ బీజేపీ వర్సెస్ విపక్ష కూటమిగా ఎన్నికల పోరు జరగనుంది.

బీజేపీకి నిద్ర పట్టదు: మాయావతి
చండీగఢ్‌లో నిర్వహించిన ర్యాలీలో మాయావతి మాట్లాడుతూ.. బీజేపీని ఓడించేందుకు ఎస్పీ సభ్యులకు బీఎస్పీ మద్దతిచ్చిందని పేర్కొన్నారు. అందుకే.. వారి కంచుకోటలో బీజేపీని ఘోరంగా ఓడించామన్నారు. మోదీకి సరైన గుణపాఠం చెప్పేందుకే ఎస్పీతో చేయి కలిపామని ఆమె తెలిపారు. ఈ దెబ్బకు నిద్రకరువైన బీజేపీ.. ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువ ఆలస్యం చేస్తే మరింత ముప్పుతప్పదని బీజేపీకి ఇప్పటికే అర్థమై ఉంటుందని మాయావతి ఎద్దేవా చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం నియంతృత్వ పోకడలు 1975నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నాయని మాయావతి విమర్శించారు.

గతం గతః: అఖిలేశ్.. కాంగ్రెస్‌తో ఈ ఎన్నికల వరకు పొత్తులేకున్నా.. ఆ పార్టీతో సత్సంబంధాలే ఉన్నాయని అఖిలేశ్ ప్రకటించారు. 'సమాజ్‌వాదీలు అందరినీ గౌరవిస్తారు. అందుకే మాకు అన్ని పార్టీలతో సత్సంబంధాలున్నాయి. ప్రజలు పాత ఘటనలను (బీఎస్పీతో విభేదాలు, ప్రచారంలో కాంగ్రెస్ విమర్శలు) గుర్తుచేసుకున్నారు. కానీ కొన్నిసార్లు గతాన్ని మరిచిపోవటమే మంచిది. దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు మార్గాలను అన్వేషిస్తున్నాం' అని అఖిలేశ్ పేర్కొన్నారు.

బీజేపీ మునుగుతున్న నావ: పట్నాయక్
ఈ ఫలితాలు విపక్ష కూటమిని బలోపేతం చేస్తాయని బీజేపీ మిత్రపక్షమైన శివసేన అభిప్రాయపడింది. విపక్షాల ఐక్యకూటమి వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించగలవని ఎన్సీపీ తెలిపింది. 'బీజేపీ చాలా వేగంగా మునుగుతున్న నావ' అని ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు.

రాహుల్–పవార్ భేటీ: ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌తో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ముంబైలో బుధవారం రాత్రి సమావేశమయ్యారు. 2019 ఎన్నికల్లో మోదీని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై వీరిద్దరూ చర్చించారు. తృణమూల్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీతోనూ రాహుల్ సమావేశం కానున్నారు.



గురువారం లక్నోలో మీడియాతో మాట్లాడుతున్న అఖిలేశ్ యాదవ్

కాంగ్రెస్‌లో గుబులు!

యూపీ ఎన్నికల ఫలితాలతో విపక్ష కూటమి బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నప్పటికీ.. లోలోపల హస్తం పార్టీ గుండెల్లో గుబులు రేగుతోంది. ఎందుకంటే.. యూపీలో కాంగ్రెస్ పోటీచేసిన రెండుచోట్లా డిపాజిట్ కూడా దక్కలేదు. ఒకవైపు, బీజేపీపై కాంగ్రెస్ సమరశంఖం పూరిస్తూనే.. మరోవైపు తన బలాన్ని పెంచుకోలేక విఫలమవుతున్న నేపథ్యంలో.. ప్రాంతీయ పార్టీలు బలపడే అవకాశం ఉంది. ఒకవేళ 2019కి ముందు జరగనున్న ఎన్నికల్లో (కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్).. కాంగ్రెస్ విజయం సాధించలేని పక్షంలో.. విపక్షాల ఐక్యకూటమి బలహీనపడటం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎస్పీ–బీఎస్పీ కూటమి గెలవటం బీజేపీ కన్నా కాంగ్రెస్‌కే బలమైన సవాలంటున్నారు. 'ప్రాంతీయ పార్టీలు కూడా తాము బలపడాలనుకుంటాయి. కానీ.. కాంగ్రెస్‌కు ఎందుకు ఎక్కువసీట్లు ఇవ్వాలనుకుంటాయి. అలాంటప్పుడు, యూపీ లాంటి పెద్ద రాష్ట్రంలో 5–6 కన్నా ఎక్కువ సీట్లలో పోటీచేసే అవకాశం మాకు ఉండకపోవచ్చు' అని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించటం ఆ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న ఆందోళనకు అద్దంపడుతోంది. పెద్దరాష్ట్రాల్లో ఇప్పటికే కాంగ్రెస్ కన్నా కొత్తకూటమిలో ఉంటాయని భావిస్తున్న ప్రాంతీయపార్టీలే బలంగా ఉన్నాయి.

'అమ్మ' పేరుతో దినకరన్ పార్టీ

బహిష్కరణకు గురైన వారితో పాటు మొత్తం 21 మంది ఎమ్మెల్యేలు హాజరు



సాక్షి ప్రతినిధి, చెన్నై: అన్నాడీఎంకే బహిష్కృత నేత, చెన్నై ఆర్కేనగర్ ఎమ్మెల్యే టీటీవీ దినకరన్ 'అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం' అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. మదురై జిల్లా మేలూరులో గురువారం నిర్వహించిన సభలో ఆయన పార్టీ పేరును ప్రకటించారు. పైన నలుపు, మధ్యలో తెలుపు, కిందిభాగంలో ఎరుపు, మధ్యలో జయలలిత ఫొటోతో కూడిన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఐఏడీఎంకే పార్టీని ద్రోహుల నుంచి తిరిగి దక్కించుకునేందుకు పోరాడుతామని సీఎం, డెప్యూటీ సీఎంలను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఎంజీఆర్, జయలలిత సారథ్యం వహించిన అన్నాడీఎంకే పార్టీని, రెండాకుల చిహ్నాన్ని సాధించి తీరుతామని, అప్పటి వరకు 'అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం' పేరుతో రాబోయే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తామని తెలిపారు. ఇది రాజకీయ పార్టీ కాదు, తాత్కాలికంగా చేసుకున్న ఒక ఏర్పాటు మాత్రమేనన్నారు. ఆర్కేనగర్ ఉప ఎన్నికల్లో కేటాయించిన కుక్కర్ గుర్తునే పార్టీ చిహ్నంగా ఖరారు చేసుకున్నామన్నారు. కాగా, ఈ కార్యక్రమానికి ఏఐఏడీఎంకే నుంచి బహిష్కృతులైన 18 మంది ఎమ్మెల్యేలతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలు హాజరుకావటం గమనార్హం.

రేపటి నుంచే కాంగ్రెస్ ప్లీనరీ

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో శనివారం, ఆదివారం రెండ్రోజుల పాటు కాంగ్రెస్ ప్లీనరీ నిర్వహించనున్నారు. శుక్రవారం స్టీరింగ్ కమిటీ భేటీ అయి ప్లీనరీలో ఆమోదించాల్సిన తీర్మానాలకు తుదిరూపు ఇస్తుంది. పార్టీ విజన్, భవిష్యత్‌లో ఆచరించాల్సిన వ్యూహాలను పార్టీ అధ్యక్షుడు రాహుల్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈసారి సమావేశాల్లో నాయకుల కన్నా కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బ్లాక్ స్థాయి కార్యకర్తలు మొదలుకొని సీనియర్ నాయకుల వరకు ప్లీనరీకి హాజరుకానున్నారు. రాజకీయ పరిస్థితి, ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, నిరుద్యోగంపై పార్టీ తీర్మానాలు చేస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రారంభ, ముగింపు ఉపన్యాసాలను రాహులే చేస్తారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై మాట్లాడేందుకు కార్యకర్తలకు కూడా అవకాశం ఇవ్వనున్నట్లు తెలిసింది.

కేజ్రీవాల్ రాజీమార్గం



చండీగఢ్: శిరోమణి అకాలీ దళ్ నేత, మాజీ మంత్రి విక్రమ్ సింగ్ మజీతియాకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పారు. మాదక ద్రవ్యాల రాకెట్‌తో మజీతియాకు సంబంధముందంటూ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కేజ్రీవాల్ ఆరోపించారు. ఆ సమయంలో రాష్ట్ర కేబినెట్ మంత్రి కూడా అయిన మజీతియా కోర్టులో కేజ్రీవాల్‌పై పరువు నష్టం కేసు వేశారు. ఈ ఆరోపణలు అవాస్తవాలని ఇటీవల కేజ్రీవాల్ అంగీకరించటంతోపాటు తనకు కోర్టులో లిఖిత పూర్వకంగా క్షమాపణలు చెప్పారని మజీతియా చెప్పారు. ఈ విషయాన్ని ఆయన మీడియాతో చెప్పారు. కేజ్రీవాల్ క్షమాపణలను స్వీకరిస్తున్నానన్నారు. కేజ్రీవాల్‌తోపాటు క్షమాపణలు చెప్పిన ఆప్ నేత ఆశిష్ ఖేతాన్‌పై వేసిన పరువు నష్టం కేసును ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. దీనిపై ఆప్ ఢిల్లీ విభాగం అధికార ప్రతినిధి భరద్వాజ్ మాట్లాడుతూ 'సీఎం కేజ్రీవాల్‌పై వారణాసి, అమేథీ, పంజాబ్, అస్సాం, మహారాష్ట్ర, గోవా తదితర ప్రాంతాల్లో 20కి పైగా సివిల్, క్రిమినల్ కేసులున్నాయి. వీటి కోసం ముఖ్యమంత్రి బాధ్యతలను పక్కనబెట్టి కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ కేసులన్నీ ఆయన రాజకీయ ప్రత్యర్థులు పెట్టినవే. ఈ నేపథ్యంలోనే సాధ్యమైనంత వరకు రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని పార్టీ న్యాయవిభాగం నిర్ణయించింది' అని అన్నారు. ఓ కేసుకు సంబంధించి కేంద్రమంత్రి జైట్లీకి కూడా కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.



యాకుస్క్‌లోని ఎయిర్‌పోర్టు రన్‌వేపై చెల్లాచెదురుగా పడిన బంగారం, ప్లాటినం కడ్డీలు

రన్‌వేపై బంగారం కురిసిన వేళ

మాస్కో: రష్యాలోని ఓ ఎయిర్‌పోర్ట్‌లో బంగారం వర్షంలా కురిసింది. రవాణా విమానం నుంచి టన్నుల కొద్ది బంగారం రనేవ్‌పై పడింది. యాకుస్క్ విమానాశ్రయంలో గురువారం విమానం టేకాఫ్ అవుతుండగా తలుపు సమయానికి మూసుకోకపోవడంతో ఇలా జరిగింది. రన్‌వేపై చెల్లాచెదురుగా బంగారం పడి ఉన్న దృశ్యాలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించాయి. ఆ బంగారాన్ని ఎవరూ దొంగిలించకుండా అక్కడ భద్రతా సిబ్బందిని మోహరించారు. సుమారు రూ. 2456 కోట్ల విలువైన మూడు టన్నుల బంగారం, ప్లాటినం కడ్డీలు జారిపడినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఆ సమయంలో విమానం మొత్తం 9 టన్నుల బరువైన బంగారం, ప్లాటినంను రవాణా చేస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనపై ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియాలో జోకులు పేలాయి. 'నేనిప్పుడు యాకుస్క్‌లో ఉంటే బాగుండేది' అని ఒకరు అనగా.. 'మాస్కో నుంచి యాకుస్క్‌కు టికెట్ బుక్ చెయ్' అని మరో నెటిజన్ తన ఫ్రెండ్‌ను కోరాడు. ' వెంటనే ఎయిర్‌పోర్టుకు వెళ్లండి..అక్కడ ఆకాశం నుంచి బంగారం కురుస్తోందట!' అని ఓ వ్యక్తి హాస్యోక్తి విసిరాడు.

నిరసనల మధ్యే బిల్లులు ఆమోదం

• లోక్‌సభలో గ్రాట్యుటీ చెల్లింపులు, ప్రత్యేక పరిహార సవరణ బిల్లులు
• ఎలాంటి చర్చా లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం
• వరుసగా 9వ రోజు ఉభయసభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు

న్యూఢిల్లీ: వరుసగా తొమ్మిదో రోజు కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో ఎలాంటి కార్యకలాపాలు జరగకుండానే పార్లమెంటు ఉభయసభలు శుక్రవారానికి వాయిదాపడ్డాయి. అయితే విపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభలో ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో రెండు బిల్లుల్ని ఆమోదించారు. ఇక రాజ్యసభలో ఆర్థిక బిల్లు, వినిమయ బిల్లుల్ని చర్చకు చేపట్టాలని ప్రయత్నించినా.. ప్రతిపక్షాల గందరగోళంతో సభ ముందుకు సాగలేదు. బ్యాంకింగ్ కుంభకోణంపై ఓటింగ్‌తో కూడిన చర్చకు కాంగ్రెస్, తృణమూల్ సహా ఇతర పార్టీలు పట్టుబట్టగా, ఏపీ ప్రత్యేక హోదాపై వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీలు ఆందోళన కొనసాగించాయి. రిజర్వేషన్ల కోటా పెంచాలంటూ టీఆర్‌ఎస్, కావేరీ నదీ జలాల నిర్వహణ బోర్డు ఏర్పాటు కోసం అన్నాడీఎంకేలు వెల్‌లోకి వెళ్లి నిరసన తెలిపాయి. నిరసనల మధ్యే లోక్‌సభలో గ్రాట్యుటీ చెల్లింపుల(సవరణ) బిల్లు, ప్రత్యేక పరిహార(సవరణ) బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పార్టీల నిరసనల హోరు మధ్య చర్చ జరిగే అవకాశం లేనందున మూజువాణి ఓటుతో బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. అంతకుముందు ఉదయం గ్రాట్యుటీ చెల్లింపుల బిల్లును కార్మిక శాఖ మంత్రి సంతోశ్ గంగ్వార్ ప్రవేశపెడుతూ.. ఈ బిల్లు ముఖ్యంగా మహిళలతో పాటు ఉద్యోగులందరికీ చాలా ప్రయోజనకరమని పేర్కొన్నారు. ప్రసూతీ సెలవుల్ని కూడా ఉద్యోగి సర్వీసు కాలంలో భాగంగానే ఈ బిల్లు పరిగణిస్తుంది. గ్రాట్యుటీ అవసరమైనప్పుడల్లా చట్ట సవరణ చేయాల్సిన అవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అధికారం కల్పిస్తూ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే 5 ఏళ్లు అంతకంటే ఎక్కువ కాలం ఒక సంస్థలో పనిచేసి రిటైరయ్యే లేదా వైదొలిగే వారు పొందే గ్రాట్యుటీపై రూ.20లక్షల వరకు పన్ను ఉండదు. ప్రస్తుతం రూ.10 లక్షల వరకు గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు ఉంది. ఇక ప్రత్యేక పరిహారం(సవరణ) బిల్లు ప్రకారం... అవతలి వ్యక్తి వ్యాపార ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, నష్ట పరిహారాన్ని కోరే హక్కు కక్షిదారుకు ఉంటుంది. కాగా, విపక్షాల నిరసనలు పెరగడంతో సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. అనంతరం సమావేశమైనా అదే పరిస్థితి ఉండడంతో స్పీకర్ సభను శుక్రవారానికి వాయిదా వేశారు.



గురువారం రాజ్యసభలో బడ్జెట్ సమావేశాల దృశ్యం

మూడుసార్లు వాయిదా

ఇక రాజ్యసభ ఉదయం 11 గంటలకు సమావేశం కాగానే ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు, అనంతరం మరో గంటపాటు వాయిదాపడింది. మధ్యాహ్నం 3 గంటలకు సభ భేటీ కాగానే డిప్యూటీ చైర్మన్ కురియన్ మాట్లాడుతూ.. ఆర్థిక బిల్లు, వినిమయ బిల్లు ఆమోదానికి సహకరించాలని ప్రతిపక్షాల్ని కోరారు. విపక్షాలు ఆందోళన కొనసాగించడంతో సభను మర్నాటికి వాయిదా వేశారు. ఆర్థిక బిల్లుపై చర్చ జరగకపోవడానికి ఆందోళన చేస్తున్న సభ్యులదే బాధ్యతని పేర్కొన్నారు. సభ వాయిదాకు ముందు శనగలపై కస్టమ్స్ పన్ను పెంపు నోటిఫికేషన్ ఆమోదం కోసం మంత్రి జైట్లీ తీర్మానం ప్రవేశపెట్టారు.

113వ రోజు

15–03–2018, గురువారం
వల్లభరావుపాలెం,
గుంటూరు జిల్లా



ప్రజలను మోసం చేయడానికే మీ సీనియారిటీ పనికొచ్చింది..

కసుకర్రులో దారిపక్కనే ఓ అన్న దీక్ష చేస్తూ కనిపించాడు. ప్రత్యేక హోదా కోసం నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడట. నన్ను చూడగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హోదా విషయంలో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేశాయని ఆక్రోశించాడు. రైతు కుటుంబానికి చెందిన ఆ అన్న పేరు పూల సుబ్రహ్మణ్యం. ప్రభుత్వాలు దిగొచ్చేవరకూ దీక్ష కొనసాగిస్తానని చెప్పాడు. ఆ అన్న పట్టుదల నన్ను ఆకట్టుకుంది. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని అభినందించకుండా ఉండలేకపోయాను. ప్రజలందరూ ఏకమై పోరాడితే ఎంతటి వారైనా దిగిరాక తప్పదు. ప్యాకేజీ పేరుతో మోసగించాలనుకున్న బాబు గారు.. ప్రజాగ్రహానికి తలొగ్గి, మాటమార్చి హోదా గళమెత్తడమే ఇందుకు నిదర్శనం.

'సార్.. మీ నాన్నగారి ఆరోగ్యశ్రీ వల్లే వీడికి రెండుసార్లు గుండె ఆపరేషన్ జరిగింది. దాదాపు రూ.3 లక్షల పైచిలుకు వైద్యం ఉచితంగా అందింది. నిజంగా వీడికి పునర్జన్మే. మీ నాన్నగారి పుట్టినరోజైన జూలై 8వ తేదీనే వీడూ పుట్టాడు. మీరన్నా, మీ కుటుంబమన్నా మాకు ప్రాణం. అందుకే వీడికి జగన్ అని పేరు పెట్టుకున్నాం' అంటూ పెద్దపులుగువారి పాలేనికి చెందిన సముద్రాలన్న చెప్పాడు. తన కొడుకును పిలుచుకుని వచ్చి నన్ను కలిశాడు. పేదవాడికి మంచి చేస్తే ఎంతగా గుండెల్లో గుర్తుగా పెట్టుకుంటాడో కదా!

వల్లభరావుపాలెం దాటాక దూరంగా పొలాల్లో పనిచేసుకుంటున్న మహిళా కూలీలు పరుగు పరుగున వచ్చి నన్ను కలిశారు. ఆ అక్కచెల్లెమ్మలు ఆయాసపడుతూ నా దగ్గరకు రాగానే.. వారిని ఆప్యాయంగా పలకరించాను. వారి కష్టసుఖాలు చెప్పుకొన్నారు. వారిలో నాగమణి అనే ఓ అవ్వ కూడా ఉంది. ఆమె కథ నన్ను కదిలించింది. ఆ అవ్వ వయసు 65 సంవత్సరాలట. 'నాయనా.. నా భర్తకు పోలియో. నా కూతురికేమో భర్త పోయాడు. ఆమె ఇద్దరి పిల్లల్ని నేనే సాకుతున్నా. నా బిడ్డకు వితంతు పింఛన్ కూడా రావడం లేదు' అంటూ బాధపడింది. 'గతేడాది రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని మినుము వేశాను. తలమాడు తెగులొచ్చి పంటంతా మాడిపోయింది. రూ.30 వేల దాకా నష్టం వచ్చింది. ప్రభుత్వం నుంచి ఏ సాయం అందలేదు. ఇప్పుడు కూలికి పోతున్నాను నాయనా' అని చెప్పింది. అంత పెద్ద వయసులో కూడా తప్పనిసరి పరిస్థితుల్లో, కష్టాలకు ఎదురీదుతున్న ఆ అవ్వకు ఎలాంటి చేయూత అందకపోవడం చాలా బాధనిపించింది. ప్రకృతి కన్నెర్ర ఓ వైపు, ప్రభుత్వ కర్కశత్వం మరోవైపు ఇలాంటివారి జీవితాలను తలకిందులు చేస్తున్నాయి. రైతులే కూలీలుగా మారుతున్న దయనీయ పరిస్థితులు నెలకొంటున్నాయి. వ్యవసాయ సంక్షోభ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గ్రామీణాంధ్ర దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది.

రాష్ట్రానికి జీవనాడి అయిన ప్రత్యేక హోదాపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సడలని పట్టుదలతో పార్లమెంటులో కదం తొక్కుతున్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు కోరుతూ పాదయాత్ర నుంచి, నేను రాసి పంపిన లేఖలనందుకుని, సానుకూలంగా స్పందించిన పార్టీలకు ధన్యవాదాలు.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. 40 ఏళ్ల సీనియారిటీ అంటూ గొప్పలు చెప్పుకొంటున్నారు. మీ సీనియారిటీ ఆద్యంతం దేనికి ఉపయోగపడింది? నాడు వైస్రాయ్ హోటల్లో ఎమ్మెల్యేలను దాచి, పిల్లనిచ్చిన సొంత మామకే వెన్నుపోటు పొడిచి అధికారం చేజిక్కించుకోవడానికా? ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు రూ.20, 30 కోట్లు ఇచ్చి కొనుగోలు చేయడానికా? రాష్ట్రాన్ని అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికా? ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టి ప్యాకేజీ పేరుతో ఐదు కోట్ల మంది తెలుగు వారిని మోసం చేయడానికా?

వైఎస్. జగన్

బాబు పాలనలో అన్నీ కష్టాలే

ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఎదుట వాపోయిన రైతులు, రైతు కూలీలు

- ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని ఆవేదన
- మనందరి ప్రభుత్వం రాగానే అందరినీ ఆదుకుంటామని జననేత భరోసా

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

ఏ పంటకూ గిట్టు బాటు ధర లేదని, ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోలేదని.. ఇలాగైతే తామెలా బతకాలని పలువురు రైతులు, రైతు కూలీలు ఏపీ ప్రతిపక్ష నేత ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో అన్నీ కష్టాలే అని, అన్ని విధాలుగా నష్టపోయామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ముఖ్యమంత్రి అయితేనే తమ బతుకులు బాగుపడతాయన్నారు. ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గంలో 113వ రోజు ప్రజా సంకల్ప యాత్ర సాగించారు. ఈ సందర్భంగా దారిపొడవునా రైతులు, ఉద్యోగులు, కూలీలు, వివిధ సంఘాల నేతలు ఆయనకు కష్టాలు చెప్పుకున్నారు. బాబు పాలనలో ఒక్క హామీ కూడా నెరవేరక ఇక్కట్లు పడుతున్నామని వివరించారు. వల్లభరావుపాలెం గ్రామానికి చెందిన మాగులూరి నాగమణి అనే మహిళా రైతు మినుము పంటకు గిట్టుబాటు ధర లేదని వాపోయింది. దీంతో అప్పుల పాలయ్యానని, ఉన్న అప్పులు మాఫీ కాక, కొత్త అప్పులు పుట్టక రైతులు అల్లాడిపోతున్నారని చెప్పింది. వ్యవసాయం వదిలేసి కూలి పనికి పోతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది.

హోదా ఇస్తామని ఇవ్వలేదు..

ప్రత్యేక హోదా కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు కుటుంబానికి చెందిన పూల సుబ్రహ్మణ్యం వైఎస్ జగన్‌తో తన బాధ చెప్పుకున్నాడు. కసుకుర్రు గాంధీ బొమ్మ సెంటర్‌లో దీక్ష చేస్తున్న ఆయన.. తాను బీజేపీలో సభ్యుడినని, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేస్తున్నానని తెలిపారు. అనేకసార్లు బీజేపీ కేంద్ర నాయకులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబును కలిసి ప్రత్యేక హోదా గురించి వివరించానన్నారు. ప్రత్యేక హోదా కుదిరేపనికాదని వెంకయ్యనాయుడు.. చేద్దాం.. చూద్దాం అని చంద్రబాబు అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈనెల 12 నుంచి దీక్ష చేపట్టినట్లు వివరించారు. ఆయన్ను అభినందించి వైఎస్ జగన్ ముందుకు సాగారు. వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ జాబితాలో చేర్చాలని అఖిల భారత వడ్డెర్ల సంక్షేమ సంఘ నాయకులు వల్లెపు నాగేశ్వరరావు, వల్లెపు మహేష్‌లు జగన్‌ను కోరారు. కేంద్ర ప్రభుత్వ జాబితాలో తమ కులం సంచార జాతుల్లో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలుగా మాత్రమే గుర్తించిందని వివరించారు.

పిల్లలను చదివించుకోలేకపోతున్నాం..

'నిత్యం మేము కష్టపడక తప్పదు. మాకు రోజు కూలి రూ.200 ఇస్తారు. ఎన్నో ఏళ్లుగా కూలీలుగానే బతుకుతున్నాం. పిల్లలను చదివించుకోలేకపోతున్నాం. మా బతుకులు బాగుపడాలంటే మీరు సీఎం కావాలన్నా..' అని సుజాత, కస్తూరి, సుగుణమ్మ, కోటేశ్వరమ్మలు జగన్‌తో అన్నారు. పాదయాత్రగా వస్తున్న జగన్‌ను చూసి, పొలాల్లో నుంచి వారు పరుగెత్తుకుంటూ వచ్చారు. పొలాల్లో వారు పడుతున్న బాధలు వివరించారు. కూలి రేట్లు పెంచడంతో పాటు రైతులకు మేలు చేసే పనులు చేయాలని కోరారు. పలువురు కల్లు గీత కార్మికులు సమస్యలు వివరించారు. ప్రభుత్వం తమ వద్ద పన్నులు కట్టించుకుని అన్యాయం చేస్తోందన్నారు. కనీసం పెన్షన్ కూడా రావడం లేదని అడవుల దీవికి చెందిన సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశాడు. అందరి సమస్యలను ఓపికగా విన్న జననేత.. మనందరి ప్రభుత్వం రాగానే అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పేదల చదువు కోసం ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అయినా భరిస్తామని చెప్పారు.





1877లో తొలి హైదరాబాద్ బడ్జెట్..




నిజాం హయాంలో బడ్జెట్ సమావేశ దృశ్యం..

ఇన్‌పుట్స్‌: మహమ్మద్ మంజూర్

ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ పాలనా కాలం నుంచి హైదరాబాద్ సంస్థానంలో వార్షిక బడ్జెట్ల విధానంలో ప్రారంభమైంది. ఆ రోజుల్లో సంస్థానం ప్రధానిగా మీర్ తురాబ్ అలీఖాన్ సాలార్ జంగ్-1 ఉన్నారు. ఆయన పర్యవేక్షణలో సంస్థానం తొలి వార్షిక బడ్జెట్‌ను రూపొందించి.. ఆరో నిజాం ముందు ప్రతిపాదించారు. దాని మేరకు నిజాం నిధులను మంజూరు చేశారు. నిజాం సంస్థానంలో మొత్తంగా 1877లో సాధారణ వార్షిక బడ్జెట్ విధానం అమల్లోకి వచ్చింది.





సామాజిక ఆర్థిక సర్వే 2018

10.4%
పెరిగిన జీడీపీ

రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జీడీపీ) గత ఏడాది కన్నా 10.4 శాతం పెరిగింది. 2016-17లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.4,97,513 కోట్లు కాగా, 2017-18లో ఇది రూ.5,49,479 కోట్లుగా నమోదైంది. జాతీయ స్థూల ఉత్పత్తితో పోల్చినా మన స్థూల ఉత్పత్తి సగటు ఎక్కువగా నమోదవుతోందని గణాంకాలు చెపుతున్నాయి. జాతీయ స్థూల ఉత్పత్తి ఈ ఏడాది రూ.1,30,03,897 కోట్లు ఉంటుందని అంచనా కాగా, అది గత ఏడాది కన్నా 6.6 శాతమే ఎక్కువ. అదే రాష్ట్ర స్థూల ఉత్పత్తి మాత్రం 10.4 శాతం పెరిగింది. ఇక జాతీయ స్థూల ఉత్పత్తిలో మన రాష్ట్రం గత ఏడాది 4.02 శాతం వాటా నమోదు చేయగా, ఈ ఏడాది అది 4.37 శాతానికి పెరిగింది.



తలసరి ఆదాయం
అదుర్స్

రాష్ట్రాభివృద్ధికి కీలక ఆర్థిక ప్రాతిపదిక అయిన తలసరి ఆదాయం రాష్ట్రంలో పెరుగుతోంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,75,534గా నమోదైంది. 2016-17తో పోలిస్తే ఇది 13.4 శాతం ఎక్కువ. గత ఏడాది తలసరి ఆదాయం రూ.1,54,734 మాత్రమే. జాతీయ తలసరి ఆదాయంకన్నా రాష్ట్ర తలసరి ఆదాయం చాలా ఎక్కువ ఉండటం గమనార్హం. జాతీయ తలసరి ఆదాయం రూ.1,12,764 మాత్రమే. రాష్ట్ర తలసరి ఆదాయం.. జాతీయ తలసరి ఆదాయం కన్నా రూ.62,770 ఎక్కువగా నమోదైంది.




నిలకడగా
వృద్ధి రేటు

ఆర్థిక రంగ అభివృద్ధి విషయంలో రాష్ట్రంలో 9 శాతం వృద్ధి నమోదైనట్టు సామాజిక ఆర్థిక సర్వే చెబుతోంది. పెద్ద నోట్ల రద్దు, వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమలు లాంటి కారణాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో వృద్ధి రేటు మందగించినా, అందుకు భిన్నంగా రాష్ట్ర వృద్ధి రేటు నిలకడగా ఉంది. గత రెండేళ్లలోనూ రాష్ట్రం రెండంకెల వృద్ధి రేటు నమోదు చేయడం విశేషం. రాష్ట్ర స్థూల విలువ 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.6,61,052 కోట్లని సర్వే చెబుతోంది. అందులో రూ.97,885 కోట్లతో వ్యవసాయ అనుబంధ రంగాల వాటా 14.8 శాతం కాగా, రూ.4,32,520 కోట్లతో సేవా రంగం 65.4 శాతం వాటా సాధించింది. పరిశ్రమల రంగం రూ.1,30,647 కోట్లతో 19.8 వాటా నమోదు చేసుకుంది.



రాష్ట్రంలో పంటల సాగు, ఉత్పత్తి



68%
పంట రుణాలు

రుణాల విషయానికి వస్తే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ణయం ప్రకారం 2017-18 సంవత్సరంలో రూ.98,542.7 కోట్ల రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.38,298 కోట్లు(39శాతం) ఇవ్వాలని నిర్ణయించింది. అందులో 2017 సెప్టెంబర్ 30 నాటికి 68 శాతం పంట రుణాలిచ్చినట్టు సామాజిక ఆర్థిక సర్వే చెబుతోంది.

అన్నదాతా సుఖీభవ



బడ్జెట్‌లో పెట్టుబడి సాయం పథకానికి రూ. 12,000 కోట్లు

సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అన్నదాతకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రైతుల కోసం కొత్తగా ప్రారంభించే రెండు పథకాలకు భారీగా నిధులు కేటాయించింది. ఖరీఫ్, రబీలకు కలిపి ఎకరాకు రూ. 8 వేల చొప్పున అందజేసే 'పెట్టుబడి' పథకానికి రూ. 12 వేల కోట్లు కేటాయించింది. అందులో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,854 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,089.60 కోట్లు కేటాయింపులు చేసింది. ప్రస్తుత లెక్కల ప్రకారం దాదాపు 72 లక్షల మంది రైతులకు 1.65 కోట్ల ఎకరాల భూమికి పెట్టుబడి పథకం కింద సీజన్‌కు రూ. 4 వేల చొప్పున ప్రభుత్వం అందించనుంది. వచ్చే నెల 19 నుంచి పెట్టుబడి సాయాన్ని రైతులకు అందిస్తారు. రబీ సీజన్‌కు నవంబర్‌లో పెట్టుబడి సాయం అందజేస్తారు. అందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. చెక్కుల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం ఇస్తారు. ఖరీఫ్‌లో రైతులందరికీ పెట్టుబడి సాయం అందజేస్తారు. 1.65 కోట్ల ఎకరాలకు రైతులకు రూ. 6,600 కోట్లు అందజేస్తారు. ఇక మిగిలే రూ. 5,400 కోట్లు రబీలో రైతులకు ఇస్తారు. రబీలో పంట సాగు చేసే రైతులను గుర్తించి వారికి మాత్రమే పెట్టుబడి సాయం అందజేస్తారు.


రైతు బీమాకు రూ. 500 కోట్లు

రైతుల కోసం కొత్త బీమా పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు కేవలం పంటలు నష్టపోతేనే వాటి కింద రైతుకు బీమా పరిహారం ఇచ్చేవారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా కింద రూ. 6 లక్షలు ఇచ్చే అవకాశం ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త పథకంలో అన్నదాతలు ఒకవేళ సాధారణ మరణం పొందినా, ఆత్మహత్యలు చేసుకున్నా, ప్రమాదంలో చనిపోయినా కూడా ఆయా రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందజేస్తారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించారు. ఆ ప్రకారం రాష్ట్రంలో ఉన్న 72 లక్షల మంది రైతుల తరపున ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లిస్తుంది. కాగా, కీలకమైన రైతు సమన్వయ సమితి కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులేమీ కేటాయించలేదు. కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే రూ. 200 కోట్లను మూలనిధి కింద విడుదల చేయడంతో బడ్జెట్‌లో కేటాయింపులేవీ చూపించలేదు.

ఇతర విభాగాలకు ఇవీ కేటాయింపులు (రూ. కోట్లలో)

కేటాయింపు	విభాగం
1,920	పశుసంవర్ధకశాఖ నిర్వహణ, ప్రగతి బడ్జెట్
522	వ్యవసాయ యాంత్రీకరణకు...
500	వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు
775	కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు
6	వ్యవసాయ అధికారులకు ట్యాబ్‌ల కోసం
178.68	విత్తన సరఫరాకు
158.94	రైతు వేదికల నిర్మాణానికి
17.60	రాష్ట్ర ఉద్యాన వర్సిటీకి
9	లేబొరేటరీల అభివృద్ధికి
132	మార్కెటింగ్‌శాఖ చేపడుతున్న విస్తరణకు..
120	గ్రీన్‌హౌస్, పాలీహౌస్‌ల నిర్మాణానికి
105	ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి
21.25	వెటర్నరీ వర్సిటీకి..
8.48	ప్రాథమిక సహకార సంఘాలకు సాయం
210	పంటల బీమాకు..
127	సూక్ష్మ సేద్యానికి
10	వ్యవసాయ విస్తరణకు

రూపాయి



(అంకెలు కోట్లలో)

ప్రాధాన్యతలకు పెద్దపీట

బడ్జెట్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్



సాక్షి, హైదరాబాద్: అన్ని వర్గాలను సమతుల్యం చేసుకుంటూనే ప్రాధాన్యతా రంగాలకు పెద్దపీట వేసేలా 2018-19 బడ్జెట్ అంచనాలు ఉన్నాయని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. అన్ని రంగాల అభివృద్ధి, సంక్షేమానికి ఉపయోగపడేలా బడ్జెట్ పూర్తి సమతుల్యంతో ఉందన్నారు. రాష్ట్ర ఆదాయ వనరులు, అవసరాలు, ప్రభుత్వ లక్ష్యాలకు నడుమ సమన్వయాన్ని బడ్జెట్ కూర్పు సాధించిందన్నారు. వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు ప్రతిపాదించడం సంతోషకరమని కేసీఆర్ వ్యాఖ్యానించారు. సాగునీటి ప్రాజెక్టులతోపాటు రైతుకు పెట్టుబడి మద్దతు పథకం, విద్యుత్ సబ్సిడీలకు అధిక నిధులు సమకూర్చడం ద్వారా తెలంగాణలో వ్యవసాయరంగ అభివృద్ధికి బడ్జెట్ అవకాశం కల్పించిందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వం అమలు పరుస్తున్న కార్యక్రమాలు మరింత విజయవంతంగా ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను సమర్థంగా అమలు పరిచేందుకు వార్షిక ఆర్థిక ప్రణాళికను రూపొందించినందుకు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఉన్నతాధికారులను సీఎం అభినందించారు.

అప్పుల రాష్ట్రంగా తయారు చేశారు

కేసీఆర్‌పై జీవన్‌రెడ్డి మండిపాటు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు ముందు రూ.70 వేల కోట్ల అప్పు ఉండేదని, రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత టీఆర్ఎస్ నాలుగేళ్ల పాలనలో అది మరో రూ.70 వేల కోట్లు పెరిగిందని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత జీవన్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల రాష్ట్రంగా తెలంగాణను తయారు చేశారన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లపాటు ప్రధాని మోదీ పాట పాడిన సీఎం కేసీఆర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ప్లేట్ ఫిరాయించారని విమర్శించారు.

వ్యవసాయానికి రూ.9 వేల కోట్లు అదనం

2017-18 బడ్జెట్‌కంటే భారీగా పెరిగిన నిధులు

సాక్షి, హైదరాబాద్

ప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించింది. 2017-18 బడ్జెట్లో రూ.6,498.15 కోట్లు కేటాయిస్తే, 2018-19 ప్రగతి బడ్జెట్లో రూ.15,511 కోట్లు కేటాయించింది. ఏకంగా రూ.9,013 కోట్లు అదనంగా కేటాయించడం గమనార్హం. అందులో ఈసారి కొత్తగా ప్రవేశపెట్టబోయే 'పెట్టుబడి' పథకానికి రూ.12 వేల కోట్లు, రైతు బీమాకు రూ.500 కోట్లు కేటాయించారు. ఇవిగాక వ్యవసాయ యాంత్రీకరణకు 2017-18 బడ్జెట్లో రూ.336.80 కోట్లు కేటాయిస్తే, 2018-19 బడ్జెట్లో రూ.522 కోట్లు కేటాయించారు. ఈసారి వరినాటు యంత్రాలను రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5 వేల వరకు పంచేందుకు సర్కారు సన్నద్ధం కావడంతో ఈ మేరకు నిధులు కేటాయించారు. ఇక పంటల బీమా పథకానికి గత బడ్జెట్లో రూ.343 కోట్లు కేటాయిస్తే, ఈసారి 500 కోట్లు కేటాయించారు. విత్తన సరఫరాకు గత బడ్జెట్లో రూ.138 కోట్లు కేటాయిస్తే, తాజా బడ్జెట్లో రూ.178 కోట్లు కేటాయించారు. రైతు వేదికల కోసం రూ.158 కోట్లు కేటాయించారు. ఉద్యానశాఖకు 2017-18 బడ్జెట్లో రూ.207 కోట్లు కేటాయిస్తే, తాజా బడ్జెట్లో రూ.376 కోట్లు కేటాయించడం గమనార్హం. అయితే వ్యవసాయ మార్కెటింగ్‌కు 2017-18 బడ్జెట్లో రూ. 457 కోట్లు కేటాయిస్తే, తాజా బడ్జెట్లో కేవలం రూ.122 కోట్లు మాత్రమే కేటాయించారు. ఏకంగా రూ. 335 కోట్లు తగ్గించారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా..

పెట్టుబడి పథకం, రైతు బీమా వంటి రెండు పథకాలు బడ్జెట్లో ప్రవేశపెట్టడం అభినందనీయం. ఈ బడ్జెట్ పూర్తిగా రైతును రాజుగా చేసేదిలా ఉంది. ఈ రెండు పథకాలు దేశంలో ఎక్కడా లేవు. ఇక రైతు బీమా పథకం అనేది ఆయా కుటుంబాలకు విశ్వాసాన్ని కలిగిస్తుంది. సన్న చిన్నకారు రైతులకు పెట్టుబడి పథకం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అనేకమంది రైతులు సాగు చేసేందుకు ముందుకు వస్తారు.

– డాక్టర్ పిడిగం సైదయ్య, ఉద్యాన వర్సిటీ

పెట్టుబడి పథకంపై అనుమానాలు

పెట్టుబడి పథకానికి రూ.12 వేల కోట్లు కేటాయించారు. ఖరీఫ్‌కు అందరికీ ఇచ్చినా, రబీలో సాగు చేసే రైతులకే ఇస్తారు. అప్పుడు ఇంత సొమ్ము అవసరంలేదు. ఇందులో ఏదో మతలబు ఉంది. రైతులను మభ్య పెట్టేందుకే సర్కారు పెట్టుబడి పథకానికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు చూపిస్తుంది.

– సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం జాతీయ నేత

2018-19 బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ.కోట్లలో)

మొత్తం బడ్జెట్	**1,74,453.83**
ప్రగతి పద్దు	1,04,757.90
నిర్వహణ పద్దు	69,695.93
రెవెన్యూ ఆదాయం	1,30,975.11
రెవెన్యూ వ్యయం	1,25,454.70
రెవెన్యూ మిగులు	5,520.41
మొత్తం ఆదాయం	
రాష్ట్రం సొంత పన్నులు	73,751.88
పన్నేతర ఆదాయం	8,973.92
కేంద్రం పన్నుల వాటా	19,207.43
కేంద్రం నుంచి గ్రాంట్లు	29,041.88
మొత్తం ఖర్చు	
రెవెన్యూ వ్యయం	1,25,454.70
పెట్టుబడి వ్యయం	33,369.10
రుణాలు, అడ్వాన్సులు	9,035.56
పెట్టుబడులకు చెల్లింపులు	6,594.48
ద్రవ్య లోటు	29,077.07

అప్పు.. ఇంతింతై

సాక్షి, హైదరాబాద్

తెలంగాణ రుణ ప్రస్థానం భారీ బడ్జెట్‌తోపాటే ఉరకలేస్తోంది. వచ్చే ఏడాదికి అప్పు ఏకంగా రూ.2.21 లక్షల కోట్లు దాటనుంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి అప్పుల మొత్తం రూ.1,80,238 కోట్లకు చేరుతుందని ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రస్తావించింది. గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం రూ.1,51,133 కోట్ల అప్పులు చేసినట్లు వెల్లడించింది. వీటితో పాటు ఇప్పటికే మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర కార్పొరేషన్ల పేరిట మరో రూ.41,538 కోట్ల అప్పు చేసినట్లుగా వెల్లడించింది. వెరసి మొత్తం అప్పు రూ.2.21 లక్షల కోట్లు దాటడం ఖాయంగా కనిపిస్తోంది. వీటికి తోడు సాగునీటి ప్రాజెక్టుల రుణ సమీకరణకు తెలంగాణ వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, రాష్ట్ర రైతు సమన్వయ సమితి కార్పొరేషన్‌ను ఇటీవలే ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసింది. వీటి ద్వారా దాదాపు రూ.20 వేల కోట్లు అప్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్‌కు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయనుంది. దీంతో కార్పొరేషన్ల అప్పు అంతకంతకూ పెరిగిపోనుంది. సాధారణంగా కేంద్రం నిర్దేశించిన ఎఫ్ఆర్‌బీఎం చట్ట పరిధిలోకి లోబడే రాష్ట్రాలు రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర జీఎస్‌డీపీలో 3.25 శాతం మేరకు రుణాలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే రెవెన్యూ మిగులు ఉన్న రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణకు కేంద్రం 3.50 శాతం వరకు పెంచుతూ వెసులుబాటు కల్పించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.23 వేల కోట్ల మేర అప్పు తీసుకున్న ప్రభుత్వం వచ్చే ఏడాది రూ.29 వేల అప్పులు తీసుకోనుంది. అంతమేరకు జీఎస్‌డీపీలో 3.45 శాతం ద్రవ్యలోటును బడ్జెట్‌లో ప్రస్తావించింది. నిబంధనల ప్రకారం రాష్ట్ర అప్పు జీఎస్‌డీపీలో 25 శాతం మించకూడదని, అంతకు మించితే ఆర్థిక క్రమశిక్షణ పాటించని రాష్ట్రాల జాబితాలో చేరిపోయే ప్రమాదం ఉంటుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేసే అప్పులు జీఎస్‌డీపీలో 21.39 శాతానికి చేరనున్నాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి ఉమ్మడి రాష్ట్రం నుంచి పంచుకున్న అప్పు రూ.70 వేల కోట్లు. గడిచిన నాలుగేళ్లలో ఈ అప్పు అంతకంతకు పెరిగిపోయింది.

2.21 లక్షల కోట్లు దాటనున్న రాష్ట్ర అప్పు

1.51 లక్షల కోట్లు ప్రస్తుతమున్న అప్పు

41 వేల కోట్లు కార్పొరేషన్ల పేరిట..



సంవత్సరం	అప్పులు (రూ.కోట్లల్లో)
2015-16	93,115
2016-17	1,27,829
2017-18	1,51,133
2018-19	1,80,238
కార్పొరేషన్ల అప్పు (జనవరి 2018 నాటికి)	
మిషన్ భగీరథ	7,031
ఇరిగేషన్	16,413
ఇతర రుణాలు	18,094

వడ్డీలకే 13 వేల కోట్లు!

చేసిన అప్పులు తిరిగి చెల్లించటం రాష్ట్ర ఖజానాకు భారంగా మారనుంది. 2016-17లో రాష్ట్ర ప్రభుత్వం రూ.8,609 కోట్ల వడ్డీలు చెల్లించినట్లు అకౌంటెంట్ జనరల్ తన గణాంకాల్లో ధ్రువీకరించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపరిచింది. అలాగే 2017-18లో వడ్డీల చెల్లింపులకు రూ.1,1138 కోట్లు వెచ్చింది. సవరణ బడ్జెట్‌లోనూ ఇవే గణాంకాలున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం ఈ వడ్డీల భారం రూ.1,1691 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. దాదాపు రూ.29 వేల కోట్ల అప్పులను అంచనా వేసిన ప్రభుత్వం.. వడ్డీల లెక్కలను మాత్రం తక్కువ చేసి చూపినట్లు స్పష్టమవుతోంది. వడ్డీల మోత రూ.13 వేల కోట్లు దాటే అవకాశాలున్నాయి.

1880-81 నిజాం బడ్జెట్ ఇదీ..

భూమి శిస్తు **2.9** కోట్లు	అబ్కారీ ఆదాయం **19.38** లక్షలు
అటవీ ఆదాయం **1.91** లక్షలు	ఆదేశీయ పట్టీ, ఇతర ఆదాయం **2.35** లక్షలు

1940 నాటికి భారీగా బడ్జెట్


ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1911లో సంస్థాన బాధ్యతలు చేపట్టారు. ఆరో నిజాం హయాంలో సాలర్ జంగ్-1 ప్రవేశపెట్టిన సంస్కరణలను, చేపట్టిన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లారు. దీంతో హైదరాబాద్ సంస్థానం మరింత వేగంగా అభివృద్ధి చెందింది. సంస్థాన బడ్జెట్ 1940 నాటికి భారీగా రూపుదిద్దుకుంది. దాంతో బడ్జెట్ రూపొందించేందుకు అక్బర్ హైదరీ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు.



రవాణా రంగం

సంవత్సరం	కేటాయింపులు
2018-19	4,461
2017-18	3,851
2016-17	4,711
2015-16	5,907
2014-15	4,438

(కేటాయింపులు రూ.కోట్లలో)



సామాజిక ఆర్థిక సర్వే 2018



సరుకుల ఎగుమతుల విషయంలో ఈసారి కొన్ని రంగాలు వెనకబడ్డాయి. 2015-16తో పోలిస్తే 2016-17లో ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రానిక్ మెషినరీ, ఎయిర్‌క్రాఫ్ట్, టూల్స్ తయారీ పరిశ్రమలు వెనుకంజలో ఉన్నాయి. అయితే ముత్యాలు, లోహాల తయారీ పరిశ్రమ మాత్రం 185 శాతం వృద్ధి సాధించింది.

1,158 కోట్లు

గనులు, ఖనిజాల శాఖ ఆదాయంలో వృద్ధి నమోదైంది. గత ఏడాది కన్నా 17 శాతం వృద్ధితో ఈ ఏడాది (డిసెంబర్ 2017 వరకు)లో రూ.1,158 కోట్లు ఆర్జించింది.



నాలుగు దశల్లో జరిగిన మిషన్ కాకతీయ పనుల్లో ఇప్పటి వరకు 37,224 చెరువులను పునరుద్ధరించే ప్రతిపాదనలు రాగా, 26,302 చెరువుల పునరుద్ధరణ పూర్తయింది. ఈ చెరువుల ద్వారా 20.08 లక్షల ఎకరాల ఆయకట్టుకు లబ్ధి చేకూరింది. మిషన్ కాకతీయ పనులపై నాబ్కాన్ సంస్థ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నల్లగొండ జిల్లాల్లో సర్వే చేయగా రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న 90 శాతం కుటుంబాలకు లబ్ధి కలిగిందని తేలింది. రైతుల వ్యవసాయ ఆదాయంలో ప్రస్తుత ధరల ప్రకారం 78.5 శాతం వృద్ధి కనిపించిందని, 9.02 మిల్లీమీటర్ల మేర భూగర్భజలాలు పెరిగినట్టు తేలింది.

2,72,763

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు మంజూరు చేయబడిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు. ఇందులో 2,40,153 ఇళ్లకు పరిపాలనా అనుమతులు లభించాయి. వాటిలో 1,38,795 ఇళ్లను గ్రౌండింగ్ చేయగా, ఇప్పటివరకు 5,824 ఇళ్లు పూర్తయ్యాయి.




మన రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా బాగానే ఉంది. 2014లో స్వదేశీ, విదేశీ పర్యాటకులు కలిపి 7,24,74,284 మంది రాష్ట్రానికి రాగా, 2015లో 9,46,42,994 మంది వచ్చారు. ఇక, 2016లో 9,53,27,400 మంది పర్యాటకులు రాగా, 2017 అక్టోబర్ నాటికి 5,34,51,396 మంది వచ్చారు.



తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి హైదరాబాద్‌లో 66 జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించారు. 2015లో 19, 2016లో 28, 2017లో 19 కార్యక్రమాలు జరిగాయి.

శాఖల వారీగా కేటాయింపులు

(రూ.కోట్లలో)



ఆర్టీసీకి మళ్లీ నిరాశే!

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి మొండి చేయి చూపించింది. ఆర్టీసీ ఉద్యోగులకు భారీగా ఫిట్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఆ రూపంలో ఆర్టీసీపై పడే భారాన్ని తగ్గిస్తామని, ప్రభుత్వపరంగా సాయం చేస్తామని అప్పట్లో ప్రకటించింది. కానీ బడ్జెట్ కేటాయింపులకు వచ్చేసరికి మాత్రం నామమాత్రంగా ఇస్తూ చేయి దులుపుకుంటోంది. గత బడ్జెట్‌లో ఆర్టీసీకి రూ.వెయ్యి కోట్లు కేటాయించిన సర్కారు.. ఈసారి రూ.975 కోట్లతో సరిపెట్టింది. అసలు గతేడాదికి సంబంధించిన నిధులే ఇంకా రూ.600 కోట్ల వరకు విడుదల కావాల్సి ఉండటం గమనార్హం.

- బస్సుపాసుల నిధులు, రుణాలకే నిధులు
- గ్రాంట్లేమీ ఇవ్వని సర్కారు
- మొత్తం కేటాయింపులు రూ.975 కోట్లు



పాస్‌ల సొమ్మూ పద్దులోనే..

వివిధ కేటగిరీ బస్సు పాస్‌లకు సంబంధించిన నిధులను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఇది సంవత్సరానికి రూ.520 కోట్ల వరకు ఉంటుంది. ప్రభుత్వం ఈ మేరకు నిధులను పద్దులో చూపింది. ఇక కొత్త బస్సుల కొనుగోలుకు రుణంగా రూ.140 కోట్లు, ప్రభుత్వ పూచీకత్తు అప్పులు తీర్చేందుకు రుణంగా మరో రూ.315 కోట్లు కేటాయించింది. ఈ రెండూ కూడా రుణాలే కాబట్టి.. ఆర్టీసీ వాటిని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం గ్రాంటు కింద నిధులిస్తుందని భావించినా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆర్టీసీ నిరుత్సాహానికి గురైంది.

ఆలయానికి కొత్త రూపు

సాక్షి, హైదరాబాద్: యాదగిరిగుట్ట, రాష్ట్రంలోని మిగతా ప్రధాన ఆలయాలనూ అభివృద్ధి చేయనున్నట్టు ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించింది. భద్రాచలం, వేములవాడ, బాసర, ధర్మపురి ఆలయాలకు నిధులు కేటాయించింది. భద్రాచలం అభివృద్ధికి రూ.100 కోట్లను కేటాయించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రూ.100 కోట్లు, బాసర, ధర్మపురి దేవాలయాలకు రూ.50 కోట్ల చొప్పున కేటాయించారు. యాదాద్రికి బడ్జెట్‌లో రూ.250 కోట్లు ప్రతిపాదించారు.



దేవాదాయశాఖపై కినుక!

దేవాదాయ శాఖకు మరోసారి ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది. ధూపదీప నైవేద్యాలు, పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ, దళిత వాడల్లో రామాలయాల నిర్మాణం తదితరాలకు సంబంధించి దేవాదాయశాఖ సర్వశ్రేయోనిధికి గతేడాది తరహాలోనే రూ.50 కోట్లతో సరిపెట్టింది. ఇక బ్రాహ్మణ కార్పొరేషన్‌కు గతేడాది లాగానే రూ.100 కోట్లు ఇచ్చారు. దేవాలయ ఉద్యోగులు, అర్చకుల వేతన సవరణ నేపథ్యంలో జీతాలు పెరిగినందున.. దేవాలయాల నుంచి చెల్లించగా మిగతా మొత్తాన్ని ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వాల్సి ఉంది. దీనికి గత బడ్జెట్‌లో రూ.50 కోట్లు ఇవ్వగా.. ఈసారి దాన్ని రూ.72 కోట్లకు పెంచారు.

- యాదాద్రికి రూ.250 కోట్లు కేటాయింపు
- భద్రాచలం, వేములవాడకు 100 కోట్ల చొప్పున
- బాసర, ధర్మపురికి 50 కోట్ల చొప్పున నిధులు

పల్లెకు పట్టం



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.15,562 కోట్లు కేటాయింపు

సాక్షి, హైదరాబాద్

బడ్జెట్‌లో ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసింది. సాగునీటి శాఖ తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రాధాన్యం కల్పించింది. 2018–19 బడ్జెట్‌లో ఈ శాఖకు ఏకంగా రూ.15,562.84 కోట్లను కేటాయించింది. ఇందులో రూ.12,776 కోట్లను ప్రగతి పద్దుగా, రూ.2,786.78 కోట్లను నిర్వహణ పద్దుగా పేర్కొన్నారు. ఈ మేరకు భారీ నిధులతో ప్రగతి పద్దును గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రభుత్వం కేటాయించింది. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తామని సీఎం కేసీఆర్ పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకారం కొత్త పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు కూడా చేయనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే గ్రామ పంచాయతీల కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల నుంచి గ్రామ పంచాయతీలకు రూ.1,500 కోట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇవికాక ఇతర సాధారణ అభివృద్ధి నిధులను మంజూరు చేస్తారు. తండాలను, ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో మంత్రి ఈటల పేర్కొన్నారు.

బడ్జెట్‌లో సాగునీటి శాఖ తర్వాత పెద్దపీట

ఆర్థిక సంఘం నిధుల నుంచి పంచాయతీలకు రూ.1,500 కోట్లు	ఆసరా పింఛన్లకు రూ.5,388 కోట్లు	బోదకాలు బాధితులకు రూ.వెయ్యి పింఛన్

ఆసరాకు రూ.5,388.89 కోట్లు



ఆసరా పింఛన్ల విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఉదారంగా వ్యవహరిస్తోంది. గత బడ్జెట్‌లో కొత్తగా ఒంటరి మహిళలకు పింఛన్‌ను ప్రకటించి.. ప్రస్తుతం అమలు చేస్తోంది. తాజాగా బడ్జెట్‌లో బోదకాలు వ్యాధి బాధితులకు ప్రతి నెల రూ.వెయ్యి ఇవ్వనున్నట్లు ప్రకటించింది. సీఎం ఇటీవల ప్రకటించిన ప్రకారం బోదకాలు వ్యాధి బాధితులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఆసరా పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం.. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత, బీడీ కార్మికులకు నెలకు రూ.వెయ్యి చొప్పున సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తోంది. అలాగే వికలాంగులకు నెలకు రూ.1,500 చొప్పున పంపిణీ చేస్తోంది. రాష్ట్రంలో మొత్తంగా 41,78,291 మందికి సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తోంది. ఇందుకు ఏటా సగటున రూ.5,300 కోట్లను ఖర్చు చేస్తోంది. ఆసరాకు ఈ ఏడాది రూ.5,388.89 కోట్లు కేటాయించింది.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు కేటాయింపులు

ఏడాది	కేటాయింపులు
2014-15	13,761
2015-16	13,896
2016-17	14,262
2017-18	14,775
2018-19	15,562

'భగీరథ'కు రూ.1,803 కోట్లు




రాష్ట్ర ప్రజలకు సురక్షిత తాగునీటిని సరఫరా చేసే లక్ష్యంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే 15 పట్టణాలకు, 2,900 గ్రామాలు, 5,752 ఆవాసాలకు లబ్ధి చేకూరింది. ఈ ఏడాది భగీరథ పథకానికి రూ.1,803.35 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలోని ప్రాంతాలను 26 సెగ్మెంట్లుగా విభజించి పనులు చేపడుతున్నారు. 67 ఇన్‌టెక్ వెల్స్, 153 వాటర్ ఫిల్టర్స్, 1,69,705 కిలోమీటర్ల పైపులైన్లు, 35,514 ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు. మిషన్ భగీరథ కార్పొరేషన్‌కు 80 శాతం రుణాల రూపంలోనే నిధులు సమకూరుతున్నాయి. మిగిలిన 20 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తోంది. గత బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ పథకానికి రూ.3 వేల కోట్లను కేటాయించింది.

సాక్షి
నల్లగొండ | శుక్రవారం | మార్చి | 16 | 2018

1880 నాటికి పూర్తిస్థాయి ఆర్థిక వ్యవస్థ


ఐదో నిజాం హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖలు


(a) Principal Head of Revenue ;
(b) Interest and Debt Redemption ;
(c) Mint, Paper Currency and Exchange ;
(d) Office ;
(e) Payments to His Exalted Highness ;
(f) Administration charges which included :
(i) General Administration ;
(ii) Military (Defence) ;
(iii) Justice, Jails, and Police (internal protection) ;
(iv) Departments of internal developments like Education, Medical, Sanitation, Religions, Agriculture etc. ;
(v) Municipalities and Public improvements ;
(vi) Buildings and Communications ;
(vii) Commercial and quasi-commercial concerns ;
(viii) Development ;
(ix) Famine Relief and Insurance ;

నిజాం సంస్థానంలో 1864 నుంచి 1880 సంవత్సరాల మధ్య ఆర్థిక సంస్కరణలు అమలయ్యాయి. ఈ సమయంలో దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదాయం మూడింతలు పెరిగింది. దాంతో రోడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు, విద్యా వైద్య సౌకర్యాలు పెరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు, అతిథి గృహాలను నిర్మించారు. 1880 నాటికి నిజాం సంస్థానం దేశంలో ఆర్థికంగా బలమైన సంస్థానంగా మారింది.



సాగునీటి రంగం..



25,000 2018-19
24,998 2017-18
26,625.32 2016-17
11,733.93 2015-16
6,500 2014-15

(కేటాయింపులు రూ.కోట్లలో)

సామాజిక ఆర్థిక సర్వే 2018



నైరుతీ రుతుపవనాల వల్ల రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 715.8 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా.. 2017లో 645.6 మిల్లీమీటర్లు నమోదైంది. ఈశాన్య రుతుపవనాల విషయానికి వస్తే సాధారణ వర్షపాతం 127 మిల్లీమీటర్లు కాగా.. కొంచెం ఎక్కువగా 129.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



రాష్ట్రంలో పత్తి పంట సాగు విస్తీర్ణం ఈ ఏడాది భారీగా పెరిగింది. 2016-17లో 14.09 లక్షల హెక్టార్లలో పత్తి పంట సాగు కాగా, 2017-18లో 19.03 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేపట్టారు. అంటే గత ఏడాది కన్నా 35.06 శాతం ఎక్కువగా పత్తి వైపు రైతులు మొగ్గు చూపారు. అయితే గత ఏడాది 34.44 లక్షల బేళ్ల పత్తి దిగుబడి రాగా, ఈ ఏడాది 43.32 లక్షల బేళ్లు దిగుబడి వస్తుందని అంచనా.

38.87 లక్షలు

రాష్ట్ర జనాభాలో 11% మందికి ఆసరా పెన్షన్ల ద్వారా లబ్ధి కలుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక పింఛన్లు పొందుతున్న వారి సంఖ్య .



తలసరి ఆదాయం విషయంలో హైదరాబాద్ జిల్లా కన్నా రంగారెడ్డి జిల్లా ప్రజలు అధిక్యత కనబరుస్తున్నారు. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.3,68,747 కాగా, హైదరాబాద్ తలసరి ఆదాయం రూ.3,15,745గా నమోదైంది. ఇక, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో నాగర్‌కర్నూలు జిల్లా రూ.82,694 తలసరి ఆదాయంతో వెనుకబడి ఉంది. లక్షలోపు తలసరి ఆదాయం కలిగిన జిల్లాల్లో వనపర్తి, మహబూబ్‌నగర్, వికారాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, వరంగల్ అర్బన్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ ఉన్నాయి. వరంగల్ అర్బన్ కన్నా ఎక్కువగా వరంగల్ రూరల్ జిల్లాలో రూ.1,03,914 తలసరి ఆదాయం నమోదు కావడం విశేషం.



వ్యవసాయ రుణాల విషయంలో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా రూ.3,610 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌లో రూ.3,126 కోట్లు, నల్లగొండలో రూ.3,071 కోట్లు టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఇక, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అత్యల్పంగా రూ.453 కోట్లు మాత్రమే వ్యవసాయ రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు.

89,41,311

రాష్ట్రంలో మొత్తం ఉన్న ఎల్పీజీ కనెక్షన్లు. ఇందులో హైదరాబాద్‌లోనే 13,59,542 ఉండగా, అత్యల్పంగా మహబూబాబాద్‌లో 64,621 కనెక్షన్లు ఉన్నాయి.

‘సాగు’.. బాగు బాగు

సాగునీటికి మూడోసారి రూ.25 వేల కోట్లు కేటాయింపు

ప్రగతి పద్దు... రూ.21,301.35 కోట్లు..

నిర్వహణ పద్దు... రూ.3,698 కోట్లు..


కాళేశ్వరానికి అగ్రతాంబూలం.. రూ.6,094 కోట్లు కేటాయింపు



తాజా బడ్జెట్‌లో సాగునీటి రంగానికి నిధుల ప్రవాహం కొనసాగింది. సాగునీటి కోసం ఏటా రూ.25 వేల కోట్లు కేటాయిస్తామని రెండేళ్ల కింద సీఎం కేసీఆర్ ప్రకటించిన మేరకు.. 2018-19 బడ్జెట్‌లోనూ రూ.25 వేల కోట్లు కేటాయించారు. ఇందులో ప్రగతి పద్దు కింద రూ.22,301.35 కోట్లు, నిర్వహణ పద్దు కింద రూ.3,698.65 కోట్లు ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు ఈసారి కూడా నిధుల్లో అగ్రతాంబూలం దక్కింది. పాలమూరు-రంగారెడ్డితోపాటు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులకూ ప్రాధాన్యమిచ్చారు. సాగునీటి ప్రాజెక్టులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధుల సమీకరించనున్న దృష్ట్యా.. దేవాదుల ప్రాజెక్టుకు గతంలో ఎన్నడూ లేనంతగా ఏకంగా రూ.1,966 కోట్లు కేటాయించారు. కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే సీతారామ, తుపాకులగూడెం, ఇందిరమ్మ వరద కాల్వలకూ పూర్తిస్థాయి బడ్జెట్ ఇచ్చారు.

– సాక్షి, హైదరాబాద్

రెండు ప్రాజెక్టులకు భారీగా..



ఈసారి సాగునీటి బడ్జెట్‌లో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.6,094 కోట్లు ఇచ్చారు. గతేడాది ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధులతోపాటు కార్పొరేషన్ ద్వారా రూ.9 వేల కోట్ల వరకు రుణాలు తీసుకున్నారు. మొత్తంగా రూ.13 వేల కోట్ల మేర ఖర్చు చేశారు. ఈ ఏడాది కూడా కార్పొరేషన్ రుణాలు కలిపి ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఇక పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గతేడాది రూ.4 వేల కోట్లు కేటాయించగా.. ఈసారి రూ.3 వేల కోట్లు ఇచ్చారు. ముఖ్యంగా ఈసారి డిండి, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారు.

చిన్న నీటి వనరులకు రూ.2,415 కోట్లు..

చిన్న నీటి వనరులకు ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ కాకతీయ కింద 7 వేల చెరువులను పునరుద్ధరిస్తున్న నేపథ్యంలో కేటాయింపులు పెంచారు. మొత్తంగా చిన్న నీటి వనరుల అభివృద్ధికి గతేడాది రూ.2 వేల కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది రూ.2,415 కోట్లు ఇచ్చారు. ఇందులో మిషన్ కాకతీయకు రూ.1,500 కోట్లు కేటాయించారు. గతేడాది మిషన్ కాకతీయకు రూ.1,243 కోట్లు కేటాయించగా.. రూ.1,233 కోట్లకు సవరించారు. భూగర్భ జల వనరుల అభివృద్ధికి రూ.77.50 కోట్లు ఇచ్చారు. ఇక చిన్న నీటి వనరుల అభివృద్ధి కోసం కేంద్ర పథకాలైన గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) నుంచి రూ.244 కోట్లు, సాగునీటి సత్వర ప్రాయోజిత పథకం (ఏఐబీపీ) కింద రూ.65 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది.

కేటాయింపులు ఘనం.. రుణాలే ఆధారం!



వేగంగా ప్రాజెక్టులను పూర్తిచేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఎన్నడూ లేనంతగా గతేడాది సాగునీటికి రూ.26 వేల కోట్లకుపైగా కేటాయించింది. కానీ చివరికి వ్యయాన్ని రూ.20 వేల కోట్లకు సవరించింది. ఇందులో కార్పొరేషన్ల పేరిట రుణాలే ఎక్కువగా ఉన్నాయి. తక్షణ ఆయకట్టునిచ్చే ప్రాజెక్టుల కింద చేసిన ఖర్చు అంతంత మాత్రంగానే ఉండటం గమనార్హం. గతేడాది ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ.13,107 కోట్లు ఖర్చుచేయగా.. అందులో కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలే రూ.9,013 కోట్లు. అంటే ఈ రుణాలు తీసేస్తే.. రాష్ట్ర నిధుల్లోంచి జరిపిన కేటాయింపులు రూ.11 వేల కోట్లు మాత్రమే. ఈసారి సైతం దేవాదుల, తుపాకులగూడెం, సీతారామ, వరద కాల్వ ప్రాజెక్టులకు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నందున.. మళ్లీ రుణాలతోనే గట్టెక్కించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

- మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులకు గతేడాది రూ.1,720 కోట్లు కేటాయించినా.. చివరికి రూ.645.48 కోట్లకు సవరించారు. ముఖ్యంగా కల్వకుర్తికి బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించగా.. రూ.370 కోట్లే ఖర్చు చేశారు. ఈ ఏడాది తిరిగి రూ.500 కోట్లు కేటాయించారు. నెట్టెంపాడుకు గతేడాది రూ.235 కోట్లు కేటాయించినా.. రూ.70 కోట్లకు సవరించారు.
- ప్రధాన ప్రాజెక్టు అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు రూ.4 వేల కోట్లు కేటాయించినా.. చివరికి రూ.1,660 కోట్లకు తగ్గించారు.
- కోయిల్‌సాగర్, భీమా, దిగువ పెన్‌గంగ, ఎల్లంపల్లి పరిధిలోనూ కేటాయింపులు భారీగా చూపినా నిధుల ఖర్చు అంతంత మాత్రంగానే ఉంది.
- ప్రాణహిత ప్రాజెక్టుకు నిధులను రూ.775 కోట్ల నుంచి రూ.220 కోట్లకు.. డిండికి రూ.500 కోట్ల నుంచి రూ.260 కోట్లకు.. తుపాకులగూడేనికి రూ.505 కోట్లకుగాను రూ.120 కోట్లకు సవరించారు.
- చాలా ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ, సహాయ పునరావాస సమస్యలు, కేంద్ర సంస్థల నుంచి అటవీ, పర్యావరణ అనుమతుల జాప్యం, కోర్టుల కేసుల కారణంగా ప్రాజెక్టుల పరిధిలో అనుకున్న నిధుల ఖర్చు జరగలేదు.

ఈ ఏడాది కేటాయింపులు ఇవీ.. (రూ.కోట్లలో)

భారీ నీటిపారుదల	21,890.87	చిన్న నీటిపారుదల	2,743.65
ఆయకట్టు ప్రాంత అభివృద్ధి	251	వరద నిర్వహణ	114.48

మొత్తం 25,000

రాష్ట్రంలోని ప్రాజెక్టులకు కేటాయింపుల తీరు (రూ.కోట్లలో)

ప్రాజెక్టు	2017-18	2017-18 (సవరణ)	2018-19
కాళేశ్వరం	6,681.87	8,298.11	6,094.41
ప్రాణహిత	775.44	220	350
పాలమూరు	4,000	1,660.45	3,035.10
సీతారామ, భక్తరామదాస	990	380	1,225,01
డిండి	500	260	524.93
సాగర్ ఆధునీకరణ	488.17	488.17	197.30
ఎల్లంపల్లి	397.97	150	300
తుపాకులగూడెం	505	120	500
జూరాల	50	25	45
దేవాదుల	1,500	1,373.86	1,966.46
ఎస్సారెస్పీ-1	198.25	190	200
ఎస్సారెస్పీ-2	150	118.86	200
వరద కాల్వ	799.30	890.59	689.93
కల్వకుర్తి	1,000	370	500
నెట్టెంపాడు	235	70	200
భీమా	200	118	170
కోయిల్‌సాగర్	198.36	20	120
సంగంబండ	2	4.50	9
ఆర్డీఎస్	20	28.82	144.50
లెండి	30	40	
దిగువ పెనుగంగ	360	200	250
నిజాంసాగర్	108.42	70	100.10
సింగూరు	49.50	42	50
అలీసాగర్, గుత్ప	3.50	1.50	
ఎస్ఎల్‌బీసీ	900	652.85	700
కడెం	207.72	319.25	159.54
నల్లవాగు	10	9	10
పాలెంవాగు	30	4.05	20
మోదికుంటవాగు	83	5.41	111.50
సుద్దవాగు	20	3.31	4.90
స్వర్ణ	20	10	16
మత్తడివాగు	10	10	6
ఎన్టీఆర్ సాగర్	15	3	10
కొమరంభీం ప్రాజెక్టు	150	88.30	100
ఘణపూర్	50	26.50	40
శనిగరం	73.05	42.82	82.40
జగన్నాథ్‌పూర్	75	13	50
మూసీ	30	4.62	25
అసిఫ్‌నహర్	30.45	4.62	25

సాగునీటికి నాలుగేళ్లుగా బడ్జెట్ కేటాయింపుల తీరు.. (రూ.కోట్లలో)


ఏడాది	ప్రగతి పద్దు	నిర్వహణ పద్దు	మొత్తం	సవరణ
2015-16	8,500	3,233.93	11,733.93	10,933.57
2016-17	25,000	1,625.32	26,625.32	15,723.72
2017-18	23,673.73	1,324.27	24,998	20,040.04
2018-19	21,301.35	3,698.65	25,000	----

రాయితీలు పెరిగినా..

‘విద్యుత్’ వాతే!

బడ్జెట్‌లో విద్యుత్ రాయితీలు రూ. 5,650 కోట్లకు పెంపు

డిస్కంల ఆర్థిక లోటు అంచనాలు రూ. 9,970.98 కోట్లు



ఎన్నికల తర్వాత భారీగా విద్యుత్ చార్జీల పెంపు!

సాక్షి, హైదరాబాద్: సాధారణ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో భారీ ఎత్తున విద్యుత్ చార్జీల పెంపు తప్పేటట్లు లేదు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలినాళ్లలో ఎదురైన తీవ్ర విద్యుత్ కొరతను అధిగమించి కోతల్లేని విద్యుత్ సరఫరాను అందిస్తుండటం, గత జనవరి 1 నుంచి సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్‌కు శ్రీకారం చుట్టడం ద్వారా దేశంలో రాష్ట్రం పేరు మార్మోగిపోయింది. అయితే ఈ అవసరాల కోసం డిస్కంలు భారీ మొత్తంలో విద్యుత్ కొనుగోళ్లు జరుపుతుండటంతో వాటిపై తీవ్ర ఆర్థిక భారం పడింది. దీంతో కొన్నేళ్ల నుంచి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న డిస్కంల ఆర్థిక లోటు 2018-19 ముగిసే నాటికి రూ.9,970.98 కోట్లకు పెరగనుందని ఆయా సంస్థల యాజమాన్యాలే ఇటీవల రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ)కి నివేదించాయి. వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న విద్యుత్ చార్జీలనే 2018-19లో సైతం యథాతథంగా కొనసాగించాలని ప్రతిపాదించాయి. 2017-18లో డిస్కంలకు ప్రభుత్వం రూ.4,484.30 కోట్ల విద్యుత్ సబ్సిడీ కేటాయించగా, గురువారం ప్రవేశపెట్టిన 2018-19 బడ్జెట్‌లో రూ.5,650 కోట్లకు పెంచింది. అయినా, తీవ్ర నష్టాల నుంచి డిస్కంలు గట్టెక్కే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రభుత్వ విద్యుత్ సబ్సిడీలను సర్దుబాటు చేసినా రూ.4320.98 కోట్ల నష్టాలను మూటగట్టుకోనున్నాయి. ఈ నష్టాలను పూడ్చుకోవడానికి సాధారణ ఎన్నికల తర్వాత డిస్కంల యాజమాన్యాలు ట్రూ అప్ పేరుతో భారీగా విద్యుత్ చార్జీలు పెంచే అవకాశాలున్నాయి.

‘పెట్టుబడి’తో రైతుకు లబ్ధి..

పెట్టుబడి పథకానికి బడ్జెట్లో రూ. 12 వేల కోట్లు కేటాయించారు. దీంతో రైతులు ప్రైవేటు అప్పులకు వెళ్లకుండా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి వీలు కలుగనుంది. ఖరీఫ్, రబీల్లో ఎకరానికి రూ. 8 వేల చొప్పున రైతులకు అందజేస్తారు. ఈ పథకం రైతుల జీవితాల్లో వెలుగు నింపనుంది. రైతు బీమా పథకం వల్ల అన్నదాత ఏ కారణంతో చనిపోయినా రూ. 5 లక్షల బీమా అందనుంది.

– పార్థసారథి, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి

కీలక రంగాలకు తగిన కేటాయింపులు

2018–19 బడ్జెట్ అసాధారణం. కీలక రంగాలకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరిగాయి. వ్యవసాయం కోసం రూ.12 వేల కోట్లు, రైతు లక్ష్మి కోసం రూ. 8 వేల కోట్లు కేటాయించడం ద్వారా ఆర్థికవృద్ధి గణనీయంగా పెరుగుతుంది. 2013–14లో 5.4 శాతం ఉన్న జీడీపీ 2016–17 ఆర్థిక సంవత్సరానికి 10.1కి, 2017–18 లో 10.4 శాతానికి పెరిగింది. జాతీయ జీడీపీ కేవలం 6.6 శాతం మాత్రమే ఉండగా తెలంగాణ జీడీపీ 10.4 శాతానికి పెరగడం వృద్ధికి నిదర్శనం. రైతుల సంక్షేమం కోసం ఆర్థిక మంత్రి ఈటల మరో విశిష్టమైన కేటాయింపులు చేశారు. రైతు బీమాకు రూ. 5 లక్షల బీమా వర్తింపజేయడం కోసం రూ. 500 కోట్లు కేటాయించడం, రైతు పనిముట్ల కోసం కూడా భారీగా నిధులు ఇవ్వడం సంతోషకరం. ఇప్పటిదాకా ప్రభుత్వం 13,934 ట్రాక్టర్లు, 31,274 పనిముట్లు, 26,179 స్ప్రేయర్లకు 50 నుంచి 95 శాతం సబ్సిడీ ఇచ్చింది. ఇక నుంచి రైస్ ట్రాన్స్‌ప్లాంటర్లను కూడా ఇస్తాం. కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 25 వేల కోట్లు, చేనేతకు రూ. 1,200 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.



– మంత్రి కేటీఆర్ ట్వీట్

నిధుల కోత సరికాదు..

2017–18 బడ్జెట్‌తో పోలిస్తే మార్కెటింగ్‌శాఖకు రూ. 336 కోట్ల మేరకు నిధులు తగ్గాయి. ఇలా నిధులు తగ్గించడంలో ప్రభుత్వ ఆంతర్యమేంటో అంతుబట్టడంలేదు. పెట్టుబడికి, రైతు బీమాకు అదనపు నిధులు కేటాయిస్తే ఈ బడ్జెట్లో పెద్దగా చెప్పుకోదగిన మార్పుల్లేవు.


– డి.నర్సింహారెడ్డి, జాతీయ వ్యవసాయ నిపుణులు

1852కు ముందు రెవెన్యూ వ్యవస్థే లేదు!



నాలుగో నిజాం నాసరుదౌల్లా పాలన కాలం 1829 నుంచి 1857 వరకు కొనసాగింది. ఆ కాలంలో రెవెన్యూ వ్యవస్థ అంటూ ఉండేది కాదు. ఆర్థిక వ్యవస్థ అంతా జాగీర్దార్లు, మక్తేదార్ల పరిధిలో ఉండేది. పంట శిస్తు సహా అన్నిరకాల పన్నుల వసూళ్లు, పన్నులు పెంచడం, తగ్గించడం అంతా వారి ద్వారానే జరిగేది. 1853లో సాలార్‌జంగ్–1 సంస్థానం ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. ఆర్థిక వ్యవహారాలు, పన్నుల విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. రెవెన్యూ బోర్డును ఏర్పాటు చేశారు. దాంతో ప్రభుత్వానికి నేరుగా ఆదాయం రావడం మొదలైంది.





సామాజిక ఆర్థిక సర్వే 2018

తగ్గిన ఆహార ధాన్యాల ఉత్పత్తి..

వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఈ ఏడాది 9.8 శాతం వృద్ధి నమోదైనప్పటికీ ఆహార ధాన్యాల ఉత్పత్తి, పంటల సాగులో మాత్రం గత ఏడాది కన్నా రాష్ట్రం వెనకబడింది. 2017–18 సంవత్సరానికి గానూ రెండో ముందస్తు అంచనాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 31.87 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. అయితే, గత ఏడాది 34.39 లక్షల హెక్టార్లలో సాగు కావడం గమనార్హం. అంటే గత ఏడాదితో పోలిస్తే పంటల సాగు 7.33 శాతం తగ్గిందన్నమాట. ఇక, ఆహార ధాన్యాల దిగుబడి విషయంలోనూ తగ్గుదల కనిపిస్తోంది. గత సంవత్సరం మొత్తం 101.29 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, ఈ ఏడాది 95.01 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతుందని సామాజిక ఆర్థిక సర్వే అంచనా వేసింది.




పంటల సాగులో నల్లగొండ ఫస్ట్

సాగుకు యోగ్యమైన భూముల్లో పంటల సాగు విషయంలో నల్లగొండ జిల్లా ముందుందని సామాజిక ఆర్థిక సర్వే వెల్లడించింది. ఈ జిల్లాలో ఉన్న 4.2 లక్షల హెక్టార్ల సాగు యోగ్య భూమిలో 3.6 లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. పంటల సాగులో వరంగల్ అర్బన్ 0.6 లక్షల హెక్టార్లతో చివరి స్థానంలో ఉంది. అయితే, సాగుకు యోగ్యమైన భూముల్లో పంటలు సాగయ్యే విస్తీర్ణ రాష్ట్ర సగటు 1.2 లక్షల హెకార్లు కాగా, రాష్ట్రంలోని 15 జిల్లాలు ఈ సగటు కన్నా వెనుకబడి ఉన్నాయి.




తలసరి ఆదాయాల పట్టిక (రూ.లలో)



పాలు, గుడ్లు ఓకే


ఇక, మాంసకృత్తులుండే ఆహార ఉత్పత్తుల విషయంలోనూ రాష్ట్ర పరిస్థితి బాగానే ఉంది. 2016–17 సంవత్సరంలో మొత్తం 4,681 టన్నుల పాల ఉత్పత్తి అయితే 2017–18లో అక్టోబర్ నాటికే 2,894 టన్నుల పాల ఉత్పత్తి జరిగిందని సామాజిక ఆర్థిక సర్వే చెబుతోంది. గుడ్ల విషయానికి వస్తే గత ఆర్థిక సంవత్సరంలో 1,181.86 కోట్ల గుడ్ల ఉత్పత్తి కాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో 2017 అక్టోబర్ నాటికి 718.31 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యాయి. 2016–17లో 591 టన్నుల మాంసం ఉత్పత్తి అయితే, 2017 అక్టోబర్ నాటికి 379 టన్నులు వచ్చింది.





బడ్జెట్ స్వరూపం

మొత్తం రూ.1.74 లక్షల కోట్ల బడ్జెట్‌లో దేని వాటా ఎంత? రెవెన్యూ వ్యయం ఎంత? రెవెన్యూ రాబడి ఎంత? నీటిపారుదల, గ్రామీణం, సామాజిక, విద్యుత్, రవాణా వంటి ముఖ్యమైన రంగాలకు ఎంతెంత కేటాయించారు? రాష్ట్రంలో ఏ ఆదాయ వనరు నుంచి ఎంతెంత వస్తోంది? ఈ అన్ని వివరాల కూర్పు గ్రాఫిక్ రూపంలో..



(అంకెలు రూ.కోట్లలో)

అదే జట్టు.. ఐదో బడ్జెట్టు




సాక్షి, హైదరాబాద్: వరుసగా అయిదోసారి రాష్ట్ర బడ్జెట్ తయారీలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు కీలక భూమిక నిర్వర్తించారు. తొలి రెండేళ్లు ఆర్థిక శాఖ కార్యదర్శి (ఐఎఫ్) హోదాలో బడ్జెట్ రూపకల్పన చేసిన రామకృష్ణారావు రెండేళ్లుగా అదే శాఖలో ముఖ్య కార్యదర్శిగా పదోన్నతి పొందారు. బడ్జెట్ తయారీలో ఆర్థిక శాఖతోపాటు కీలక పాత్ర పోషించే ప్రణాళిక శాఖకు సైతం ఆయనే పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ఈసారి బడ్జెట్ తయారీలో రామకృష్ణారావు రేయింబవళ్లు శ్రమించారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దిశానిర్దేశంతో వరుసగా అయిదు బడ్జెట్‌ల తయారీలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించటం విశేషం. సాధారణ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ కావటంతో, ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రయత్నించటంతో పాటు ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యతలను సమపాళ్లలో పొందుపరిచేందుకు భారీగా కసరత్తు చేయాల్సి వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక సలహాదారులు జీఆర్ రెడ్డి, ఆర్థిక గణాంక శాఖ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డి బడ్జెట్‌తో పాటు సామాజిక ఆర్థిక సర్వేను తయారు చేయటంలో ప్రధాన భూమిక నిర్వహించారు. బడ్జెట్ తయారీలో ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యధిక సమయం వెచ్చించటంతో పాటు ప్రతి పద్దును స్వయంగా పరిశీలించారు. మరోవైపు ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్ని శాఖలతో బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షించటంతో పాటు అధికారులతో సమావేశాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి బడ్జెట్ నుంచి ఇదే జట్టు వరుసగా బడ్జెట్ రూపకల్పన కసరత్తును నిర్వహించటం విశేషం.

ఉపాధి కల్పన, కార్మికశాఖకు తక్కువే..

కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు కేటాయింపులు భారీగా తగ్గాయి. గతేడాది ఈ శాఖకు రూ. 625.58 కోట్లు కేటాయించగా... ఈసారి రూ. 596.32 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇందులో నిర్వహణ పద్దు కింద రూ. 332.40 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ. 263.92 కోట్లు కేటాయించింది. ఈ శాఖ ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణతో పాటు ఐటీఐ ప్రవేశాలు తదితరాల్లో ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. అదేవిధంగా పలు ఐటీఐలను కార్పొరేట్ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకుని ఉద్యోగావకాశాల కల్పనను వేగవంతం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో కేటాయింపులు తగ్గడంతో ఆ శాఖ కార్యక్రమాలపై ప్రభావం పడనుంది.

మహిళా, శిశు సంక్షేమానికి దక్కని ప్రాధాన్యత



సాక్షి, హైదరాబాద్: మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తాజా బడ్జెట్‌లో ప్రాధాన్యత అంతంత మాత్రంగానే దక్కింది. గతేడాది రూ. 1,731.50 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. ఈసారి రూ. 1,798.82 కోట్లు ఇచ్చింది. కొత్త పథకాలు లేనప్పటికీ ప్రగతి పద్దు భారీగా పెరిగినా ఈ శాఖకు ప్రాధాన్యత దక్కలేదు. తాజా బడ్జెట్‌లో నిర్వహణ పద్దు కింద రూ. 859.43 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ. 939.39 కోట్ల చొప్పున ఇచ్చింది. ఈసారి బడ్జెట్‌లో తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థకు రూ. 70.14కోట్లు కేటాయించింది. గతేడాది రూ.6 కోట్లు మాత్రమే ఇవ్వగా ఈసారి భారీగా పెంచడంతో మహిళలకు ఆర్థిక చేయూత కార్యక్రమాలకు ఊతమిచ్చినట్లయింది. పౌష్టికాహార పథకాలకు రూ. 240.95 కోట్లు, సబల కార్యక్రమానికి రూ. 34.68 కోట్లు, ఆరోగ్యలక్ష్మికి రూ. 153.79 కోట్లు కేటాయించింది.

ఆరోగ్యమే.. మహాభాగ్యం!



వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 7,375 కోట్లు

నల్లగొండ, సూర్యాపేటలో వైద్య కాలేజీలు ● కేసీఆర్ కిట్‌కు తగ్గిన కేటాయింపులు

సాక్షి, హైదరాబాద్

వైద్య, ఆరోగ్య శాఖకు ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. గత ఏడాది కంటే ఈ సారి బడ్జెట్‌లో రూ.1,339 కోట్లు పెంచి, రూ.7,375.20 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాల కోసం ప్రగతి పద్దు కింద రూ.3,852.49 కోట్లు, నిర్వహణ పద్దు కింద రూ.3,522.71 కోట్లు కేటాయించారు. వైద్య విద్యను మరింత బలోపేతం చేసేందుకు నల్లగొండ, సూర్యాపేటలో ప్రభుత్వ వైద్య కాలేజీలను నిర్మించనున్నట్లు ప్రకటించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం తాజా బడ్జెట్‌లోనూ ఆ మేరకు కేటాయింపులు జరిపింది. అయితే గత ఏడాదితో పోలిస్తే అమ్మ ఒడి (కేసీఆర్ కిట్) పథకానికి కేటాయింపులు స్వల్పంగా తగ్గాయి. గత బడ్జెట్‌లో రూ.605 కోట్లు కేటాయించగా, ఈ సారి రూ.560.50 కోట్లు కేటాయించారు.

ఆరోగ్యశ్రీకి పెంపు...

ఆరోగ్యశ్రీకి ఈసారి బడ్జెట్‌లో కేటాయింపులు పెరిగాయి. గత రెండేళ్లుగా బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. తాజా బడ్జెట్‌లో నిధుల పెంపు నేపథ్యంలో బకాయిల చెల్లింపు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీకి రూ.503.20 కోట్లు ఇవ్వగా, ఈ సారి రూ.699.44 కోట్లు కేటాయించింది. ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య, వైద్య సేవల కోసం రూ.300 కోట్లు కేటాయించారు. అయితే ఇప్పటికే ఈహెచ్‌ఎస్/జేహెచ్‌ఎస్ వైద్య సేవల బకాయిలు రూ.410 కోట్ల వరకు ఉన్నాయి. ఈ చెల్లింపులను జరపకపోవడంతో ఆస్పత్రులు కొన్నిసార్లు సేవలకు నిరాకరిస్తున్నాయి.

ఊసులేని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు..

హైదరాబాద్‌లో మూడు, కరీంనగర్‌లో ఒక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణయించినట్లు గత బడ్జెట్‌లో ప్రస్తావించారు. బ్యాంకు నుంచి రుణాలు పొంది నిధులను సమకూర్చనున్నట్లు చెప్పారు. వెయ్యి కోట్ల రూపాయల వరకు రుణాలు పొందే అవకాశం కల్పించారు. ప్రస్తుత బడ్జెట్‌లో వీటిని ప్రస్తావించకపోవడం గమనార్హం.

వైద్య, ఆరోగ్య శాఖ కేటాయింపులు ఇలా...

విభాగం	2015-16	2016-17	2017-18	2018-19
అర్బన్ హెల్త్ సర్వీసెస్	2,013.22	2,301.93	2,304.32	2,747.65
అల్లోపతి	1895.95	2,211.53	2204.29	2635.30
ఔషధ వ్యవస్థలు	117.27	90.40	100.03	112.35
గ్రామీణ ఆరోగ్య సేవలు	1641.90	2287.66	3517.21	3674.96
అల్లోపతి	418.38	455.47	617.73	654.25
ఔషధ సేవలు	25.72	26.19	53.65	58.38
వైద్య విద్య, పరిశోధన	241.59	267.66	220.12	360.73
ప్రజారోగ్యం	261.24	290.17	456.40	532.78
జనరల్	120.23	1.77	303.76	448.41
కుటుంబ సంక్షేమం	574.73	1246.40	1865.55	1620.41
మొత్తం	3655.12	4589.59	5821.53	6422.61

(నిర్వహణ ఖర్చులు కాకుండా)

కేటాయింపులు	(రూ.కోట్లలో..)
కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ విచక్షణ నిధి	100.00
నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	50.70
ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి	19.00
శస్త్ర చికిత్స వస్తువుల కోసం..	183.00
ఆరోగ్యశ్రీలో లేని పేదలకు నిమ్స్‌లో చికిత్సకు	10.00
కాళోజీ నారాయణరావు హెల్త్ వర్సిటీ	15.00
తెలంగాణ యోగాధ్యాన పరిషత్	2.00
వీవీపీ ఆస్పత్రుల వైద్య పరీక్షల పరికరాల కోసం..	40.00
వీవీపీ ఆస్పత్రుల్లో ఇతర పరికరాల కోసం..	15.00
కొత్త వైద్య కాలేజీల నిర్మాణం	89.50
ఆదిలాబాద్ రిమ్స్	2.32
వైద్య కాలేజీల్లో పరిశోధన	12.00
వైద్య కాలేజీల నిర్వహణ	144.42
నర్సింగ్ కాలేజీల నిర్వహణ	12.50

'హైదరాబాద్'కే సొంత నాణాలు, పేపర్ కరెన్సీ




మొగల్ సామ్రాజ్య పతనంతో 1857లో గోల్కొండ సంస్థానం స్వతంత్ర రాజ్యంగా ఉనికిలోకి వచ్చింది. అప్పట్లో దాదాపు దేశం మొత్తం బ్రిటిష్ కరెన్సీ వినియోగించినా.. హైదరాబాద్ మాత్రం సొంత కరెన్సీ రూపొందించుకుంది. ఐదో నిజాం అఫ్జలుదౌల్లా హైదరాబాద్‌లోని సుల్తాన్ షాహీలో నాణాల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. ఈ నాణాలను నాలుగు రకాలుగా.. బంగారం, వెండి, రాగి, ఇత్తడితో తయారు చేసేవారు. తొలుత 12.03 గ్రాముల బరువుండే రాగి నాణాలు, 11.02 గ్రాముల వెండి నాణాలు విడుదల చేశారు. తర్వాత 1890 ప్రాంతంలో 1.37 గ్రాములు, 2.07 గ్రాముల బరువుండే చిన్న వెండి నాణాలను, చిన్న రాగి, ఇత్తడి నాణాలను ముద్రించారు. ఇక 1905 నుంచి 1945 మధ్య నాలుగు రకాల బంగారు నాణాలనూ ముద్రించారు. వాటిల్లో 11.09 గ్రాముల బంగారు నాణెం చాలా గుర్తింపు పొందింది.



విద్యారంగం

13,278	2018-19
12,635	2017-18
10,500	2016-17
10,951	2015-16
10,200	2014-15

(కేటాయింపులు రూ.కోట్లలో)



సామాజిక ఆర్థిక సర్వే 2018



రాష్ట్ర స్థూల ఉత్పత్తి 10.4 శాతం కాగా, అందులో వ్యవసాయ అనుబంధ రంగాల్లో 6.9 శాతం, పరిశ్రమల రంగంలో 5.6 శాతం, సేవల రంగం 11.1 శాతంగా నమోదైంది.



రాష్ట్రంలోని ప్రజల ఆయుఃప్రమాణం జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉంది. హెల్త్ ఆఫ్ ది నేషన్స్ స్టేట్స్-2017 ప్రకారం తెలంగాణలోని పురుషుల సగటు ఆయుష్షు 69.4 ఏళ్లు కాగా, జాతీయ స్థాయి సగటు 66.9 ఏళ్లు మాత్రమే. ఇక, మహిళల విషయానికి వస్తే జాతీయ స్థాయి సగటు 70.3 ఏళ్లు కాగా, తెలంగాణలో 73.2 ఏళ్లుగా నమోదు కావడం గమనార్హం. ఆయుఃప్రమాణంలో దేశంలోని 21 పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణకు 3వ ర్యాంకు దక్కింది.



కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసూతిల సంఖ్య పెరిగింది. జనవరి 2017లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో కలిపి 17,543 ప్రసూతులు నమోదయ్యాయి. ఆ నెలలో రాష్ట్రంలో జరిగిన అన్ని డెలివరీల్లో ఇది 33 శాతం. అదే డిసెంబర్ 2017లో ఆ సంఖ్య 26,089కి పెరిగింది. మొత్తం డెలివరీల్లో ఇది 49 శాతం.




ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగింది. 2015-16లో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1,51,549 మంది చేరగా, 2016-17లో 1,63,870 మంది, 2017-18లో 1,67,752 మంది చేరారు.



రాష్ట్రానికి ఏటేటా ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతోందని సామాజిక ఆర్థిక సర్వే-2018 వెల్లడించింది. 2015-16లో రాష్ట్రం నుంచి రూ.35,444 కోట్ల విలువైన ఉత్పత్తుల ఎగుమతులు జరగ్గా, 2016-17లో అది రూ.40,332 కోట్లకు పెరిగింది. ఐటీ ఆధారిత సేవా సంస్థల స్థాపన చురుకుగా సాగడంతో సాఫ్ట్‌వేర్, ఐటీ సేవల ఎగుమతుల విలువ రూ.85,740 కోట్లకు చేరింది.

రాష్ట్రంలో టీఎస్ఐపాస్ విధానం ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు 6,117 పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు వచ్చాయని సామాజిక ఆర్థిక సర్వే చెబుతోంది. ఈ పరిశ్రమల ద్వారా రూ.1.18 లక్షల కోట్ల పెట్టుబడులు సమకూరడంతో పాటు 4.43 లక్షల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

చదువుకు చదివింపులు!



విద్యాశాఖకు రూ.13,278 కోట్లు

గతేడాదికన్నా రూ. 642 కోట్లు అధికంగా కేటాయింపు

నిర్వహణ పద్దులోనే అధికంగా పెంపు

అవన్నీ జీతాలు, డీఏ, ఇతర నిర్వహణ ఖర్చులకే...

సాక్షి, హైదరాబాద్

బడ్జెట్‌లో ఈసారి విద్యాశాఖకు కేటాయింపులు పెరిగాయి. 2017–18 సంవత్సరంలో విద్యాశాఖకు ప్రభుత్వం రూ. 12,705.65.72 కోట్లు కేటాయించగా 2018–19 ఆర్థిక సంవత్సరానికి రూ. 13,278.19 కోట్లు కేటాయించింది. గతేడాది సవరించిన బడ్జెట్ (రూ. 12,635.54 కోట్లు) ప్రకారం చూస్తే ఈసారి రూ. 642.65 కోట్ల మేర కేటాయింపులు పెరిగాయి. అయితే వేతనాలు, డీఏ, ఇతర ఖర్చుల కిందే ఈ మొత్తాన్ని పెంచింది. వాస్తవానికి విద్యాశాఖకు దాదాపు రూ. 15 వేల కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం మాత్రం బడ్జెట్‌లో రూ. 13,278 కోట్ల మేరకే కేటాయింపులు చేసింది.

విద్యాశాఖ మొత్తం బడ్జెట్...

విభాగం	2017-18 (అంచనా బడ్జెట్)	2017-18 (సవరించిన బడ్జెట్)	2018-19 (అంచనా బడ్జెట్)
పాఠశాల విద్య	10,215.30	10,197.22	10,830.30
ఉన్నత విద్య	2,110.57	2,061.95	2,025.57
సాంకేతిక విద్య	379.85	376.37	422.32
మొత్తం	12,705.72	12,635.54	13,278.19

నిర్వహణ పద్దులోనే పెంపు

ఈసారి బడ్జెట్‌లో నిర్వహణ పద్దులోనే కేటాయింపులను ప్రభుత్వం పెంచింది. ముఖ్యంగా వేతనాలు, రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఇతర భత్యాల కింద అధిక మొత్తం వెచ్చించాల్సి రావడంతో ఈ కేటాయింపులు జరిపింది. పాఠశాల విద్యలో గతేడాది నిర్వహణ పద్దు కింద రూ. 8,157 కోట్లు కేటాయించగా ఈసారి దాన్ని రూ. 8,685 కోట్లకు పెంచింది. ఇక ప్రగతి పద్దులోనూ దాదాపు రూ. 103 కోట్లు పెంచింది. ఉన్నత విద్యలోనూ నిర్వహణ పద్దులో రూ. 100 కోట్లకుపైగా అధికంగా కేటాయింపులు జరిపిన ప్రభుత్వం... ప్రగతి పద్దులో గతేడాదికంటే ఈసారి రూ. 150 కోట్ల మేర కేటాయింపులను తగ్గించింది. సాంకేతిక విద్యలో నిర్వహణ పద్దు కింద కేటాయింపులను కొంత పెంచగా ప్రగతి పద్దు కింద గతేడాది కేటాయించిన విధంగానే ఈసారీ కేటాయింపులు జరిపింది.

'సాంకేతిక విద్య'కు అంతంతే..

- అడిగింది రూ. 907 కోట్లు...కేటాయించింది రూ. 422 కోట్లే
- ప్రత్యేక అభివృద్ధికి రూ. 334 కోట్లు అడిగినా పైసా ఇవ్వని ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: సాంకేతిక విద్యాశాఖకు ప్రభుత్వం బడ్జెట్‌లో అరకొర నిధులనే కేటాయించింది. వేతనాలు, నిర్వహణకే కేటాయింపులు జరిపింది. ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలకు ప్రగతి పద్దు కింద పైసా ఇవ్వలేదు. సాంకేతిక విద్య నిర్వహణ, అభివృద్ధికి నిర్వహణ పద్దు కింద రూ.627 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ.280 కోట్లు కలిపి మొత్తంగా రూ. 907 కోట్లు కావాలని అడిగితే నిర్వహణ పద్దు కింద రూ.361 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ.61 కోట్లు మొత్తంగా రూ. 422 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలు, అభివృద్ధి కోసం రూ. 334 కోట్లు కావాలని కోరినా పైసా ఇవ్వలేదు. వాటిల్లో పని చేసే సిబ్బంది వేతనాలు, నిర్వహణకు రూ.127.12 కోట్లు ఇచ్చింది.

ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు అడిగినా పైసా ఇవ్వనిది వీటికే...

విద్యా సంస్థ	అడిగిన మొత్తం (రూ. కోట్లలో)
ఆర్‌జీయూకేటీ	90
జేఎన్‌టీయూ హైదరాబాద్	30
జేఎన్‌టీయూ కాలేజీ సుల్తాన్‌పూర్	87
జేఎన్‌టీయూ కాలేజీ కరీంనగర్	51
జేఎన్‌టీయూ కాలేజీ మంథని	76
మొత్తం	334

మిగతా మొత్తాన్ని పాలిటెక్నిక్ కాలేజీల నిర్వహణ, ఇతర కార్యకలాపాలకు కేటాయించింది.

ఫీజులకు రూ.2,903 కోట్లు

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతన పథకాలకు భారీగా నిధులు కేటాయించింది. 2017–18 సంవత్సరం బడ్జెట్‌లో రూ. 1,939.31 కోట్లు కేటాయించింది. గతేడాదితో పోలిస్తే దాదాపు వెయ్యి కోట్లు ఎక్కువ కేటాయించింది. దీంతో బకాయిలతో పాటు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయిలో ఫీజులు, ఉపకార వేతనాలు చెల్లించే అవకాశం ఉంది. తాజా బడ్జెట్‌లో ఫీజులు, ఉపకారవేతనాల కోసం రూ. 2,903.06 కోట్లు కేటాయించింది. ఇందులో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 2,020.21 కోట్లు, ఉపకార వేతనాల కోసం రూ. 882.85 కోట్లు కేటాయించింది.

కల్యాణ కానుకకు రూ.1,400 కోట్లు..

పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఇచ్చే ఆర్థిక సాయంపైనా సర్కారు ఉదారత చూపింది. బడ్జెట్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రూ.1,400 కోట్లు కేటాయించింది. దీంతో ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్లలోపే ఉన్న బడ్జెట్ ఒక్కసారిగా పెరిగింది. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ సాయం చేయాలన్న లక్ష్యంతో ఈ మేరకు నిధులు పెంచింది. ఈ పథకాల కింద బీసీలకు రూ. 700 కోట్లు, ఎస్సీలకు రూ. 400 కోట్లు, ఎస్టీలకు రూ. 150 కోట్లు, మైనార్టీలకు రూ. 150 కోట్లు కేటాయించింది.



కేంద్ర పథకాలకు తగ్గిన బడ్జెట్

ఎస్ఎస్ఏకు రూ.117 కోట్ల మేర తగ్గిన కేటాయింపులు

సాక్షి, హైదరాబాద్: విద్యాశాఖలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొనసాగే పథకాలకు బడ్జెట్ కేటాయింపులు గతేడాది కంటే ఈసారి తగ్గాయి. కేంద్ర పథకాలకు ఈ బడ్జెట్‌లో మొత్తం రూ.1,876 కోట్లను కేటాయించింది. ముఖ్యంగా సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కింద 2017–18 ఆర్థిక సంవత్సరంలో రూ.1,175 కోట్లు కేటాయించగా, 2018–19 బడ్జెట్‌లో రూ.1,058 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే రూ.117 కోట్ల మేర కేటాయింపులను ఈ ఏడాది తగ్గించింది. అలాగే రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ), మధ్యాహ్న భోజనం, వయోజన విద్య, ఇతర విద్యా కార్యక్రమాల కింద రూ.818 కోట్లను కేటాయించింది. కంప్యూటర్ విద్య, డిజిటలైజేషన్ వంటి కార్యక్రమాలకు అరకొర కేటాయింపులతో సరిపుచ్చింది. పాలిటెక్నిక్‌లలో ప్రత్యామ్నాయ విద్యా బోధనకు నిధులను కేటాయించలేదు.

గురుకులాలకు రూ.2,713.55 కోట్లు

సాక్షి, హైదరాబాద్: కేజీ టు పీజీ విద్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నెలకొల్పిన గురుకుల పాఠశాలలకు బడ్జెట్ అంతంత మాత్రంగానే కేటాయించింది. గత రెండేళ్లలో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. దీనికి తోడు పార్ట్‌టైమ్ టీచర్లతో నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలో కొత్త భవనాలు, నియామకాలు చేపట్టాల్సి ఉంది. కానీ తాజా బడ్జెట్‌లో కొత్త కేటాయింపులేవీ లేవు. కేవలం నిర్వహణ, ప్రస్తుతమున్న సిబ్బంది వేతనాలకు మాత్రమే రూ.2,713.55 కోట్లు కేటాయించింది. కొత్తగా ప్రారంభించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో తరగతుల సంఖ్య పెరగనుంది. దీంతో వ్యయం అధికం కానుంది. ఈ నేపథ్యంలో గతేడాది తరహాలోనే కేటాయింపులు జరపడంతో గురుకులాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు.

వర్సిటీల ప్రగతి పద్దులో కోత

గతేడాది రూ. 420 కోట్లు.. ఈసారి రూ. 210 కోట్లకే పరిమితం

సాక్షి, హైదరాబాద్: యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన, పరిశోధన, విద్యాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే నిధులకు ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో సగం కోత పెట్టింది. ప్రగతి పద్దు కింద 2017–18 ఆర్థిక సంవత్సరంలో రూ. 420.89 కోట్లు కేటాయించిన సర్కారు...ఈసారి దాన్ని రూ. 210.42 కోట్లకే పరిమితం చేసింది. అలాగే నిర్వహణ పద్దులోనూ వర్సిటీలు అడిగిన మేర నిధులివ్వలేదు.

- ఉస్మానియా యూనివర్సిటీకి నిర్వహణ పద్దు కింద రూ. 433 కోట్లు కావాలని అడిగితే రూ. 309.54 కోట్లు మాత్రమే ఇచ్చింది. అయితే గతేడాది కేటాయించిన రూ. 269.17 కోట్లకు అదనంగా నిధులు కేటాయించింది.
- శాతవాహన యూనివర్సిటీలో వేతనాలు, నిర్వహణకు నిర్వహణ పద్దు కింద రూ. 16.14 కోట్లు కావాలని అడిగితే..రూ. 8.71 కోట్లు (గతేడాది రూ. 7.57 కోట్లే) కేటాయించింది
- మహత్మాగాంధీ యూనివర్సిటీకి రూ. 22.65 కోట్లు అవసరమని ప్రతిపాదిస్తే రూ.19.50 కోట్లు (గతేడాది రూ. 16.95 కోట్లు) కేటాయించింది.
- తెలంగాణ యూనివర్సిటీకి రూ. 22.55 కోట్లు కావాలని అడిగితే ఎక్కువ మొత్తాన్నే రూ. 23.77 కోట్లు (గతేడాది రూ.20.67 కోట్లు) కేటాయించింది.
- తెలుగు యూనివర్సిటీకి రూ. 33.68 కోట్లు అవసరమని అడిగితే రూ.19.50 కోట్లు కేటాయించింది.



- కాకతీయ యూనివర్సిటీకి గతేడాది రూ. 75.76 కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 87.12 కోట్లు కేటాయించింది.
- పాలమూరు విశ్వవిద్యాలయానికి గతేడాది రూ. 5.77 కోట్లు ఇవ్వగా ఈసారి రూ. 6.64 కోట్లు
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి గతేడాది రూ.9.09 కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 10.45 కోట్లు కేటాయించింది.

విద్యా రంగానికి నిధులు నామమాత్రమే

సాక్షి, హైదరాబాద్: కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేస్తామని ఊదరగొట్టిన ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం దాని ప్రస్తావనే తేలేదని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాములు గురువారం ఆరోపించారు. విద్యా రంగానికి 10 శాతం కూడా బడ్జెట్ కేటాయించలేదని పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.సరోత్తం రెడ్డి పేర్కొన్నారు. నామమాత్రపు బడ్జెట్ కేటాయింపులతో విద్యను ఎలా బలోపేతం చేస్తారని ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి భుజంగ రావు, జి.సదానందం గౌడ్ ప్రశ్నించారు.



కొత్త జిల్లాలవారీగా తలసరి ఆదాయం(రూ.ల్లో)

ఆదిలాబాద్	ఆసిఫాబాద్	మంచిర్యాల	నిర్మల్	నిజామాబాద్	జగిత్యాల	పెద్దపల్లి	భూపాలపల్లి
93,588	1,03,822	1,04,891	98,129	1,04,868	91,885	1,29,723	1,15,774
కొత్తగూడెం	**మహబూబాబాద్**	**వరంగల్ రూరల్**	**వరంగల్ అర్బన్**	**కరీంనగర్**	**సిరిసిల్ల**	**కామారెడ్డి**	**సంగారెడ్డి**
1,26,084	1,07,684	1,03,914	91,333	1,20,173	99,687	86,608	1,64,698
మెదక్	**సిద్దిపేట**	**జనగామ**	**యాదాద్రి**	**మేడ్చల్**	**హైదరాబాద్**	**రంగారెడ్డి**	
1,10,345	1,28,701	1,00,216	1,31,749	1,81,104	3,15,745	3,68,747	
వికారాబాద్	**మహబూబ్‌నగర్**	**జోగులాంబ**	**నాగర్‌కర్నూలు**	**నల్లగొండ**	**సూర్యాపేట**	**ఖమ్మం**	**వనపర్తి**
87,891	86,237	1,01,977	82,694	1,04,660	1,13,348	1,08,133	94,774


రాష్ట్ర తలసరి ఆదాయం (2016-17) రూ.1,54,734

అప్పట్లోనే రూ.వెయ్యి నోటు



నిజాం సంస్థానంలో 1918లో కాగితం కరెన్సీని కూడా ముద్రించారు. ఆ ఏడాది హైదరాబాద్‌కరెన్సీ చట్టం కింద జారీ చేసిన రూ.10 నోటును ఉస్మానియా కరెన్సీగా పిలిచారు. ఏడాది తర్వాత 1919లో ఒకటి, ఐదు రూపాయల నోట్లు విడుదల చేశారు. 1926లో ఏకంగా వెయ్యి రూపాయల నోట్లనూ ముద్రించారు. ఆ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా ఆ స్థాయి విలువ గల కరెన్సీ నోట్లు ఉండకపోవడం గమనార్హం. అంతేకాదు అప్పటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర దేశాల కరెన్సీ విలువ హైదరాబాద్ కరెన్సీతో పోల్చితే తక్కువగా ఉండేది కూడా..





45,479	2018-19	సామాజిక సంక్షేమం
36,853	2017-18	
23,473	2016-17	
24,771	2015-16	
23,104	2014-15	

(కేటాయింపులు రూ. కోట్లలో)

బడ్జెట్‌పై ప్రముఖుల స్పందన

అబద్ధాల బడ్జెట్...



బడ్జెట్ వాస్తవదూరంగా, ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టేలా ఉంది. గత బడ్జెట్ కేటాయింపులు 60 శాతం కూడా ఖర్చు చేయలేదు. మైనారిటీలకు కేటాయింపులు పేపర్ మీదే గానీ ఖర్చు చేసింది లేదు. కమీషన్‌లు వచ్చే చోటే ఖర్చు చేశారు గానీ సంక్షేమానికి కాదు. పాతబస్తీకి మెట్రో అంటున్న కేసీఆర్.. బడ్జెట్‌లో నిధులెందుకు కేటాయించలేదు? అబద్ధాలు చెప్పడంలో ఆయనకు పీహెచ్‌డీ ఇవ్వాలి.

– షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎమ్మెల్సీ

దొంగ లెక్కలు నిలదీస్తామని సస్పెన్షన్



తెలంగాణ ప్రజలకు బడ్జెట్ ఆశనిపాతం. ప్రజలను మరింత అగాథంలోకి నెట్టేలా ఉంది. లెక్కల్లో గొప్పలు తప్పా.. ఆదాయం, వ్యయంలో పొంతనే లేదు. 60 ఏళ్లలో ఎవరూ చేయని అప్పులు చేయడంలో కేసీఆర్ ప్రగతి సాధించారు. ప్రభుత్వ దొంగ లెక్కలను సభలో నిలదీస్తామనే సభ నుంచి మమ్మల్ని సస్పెండ్ చేశారు. నాలుగేళ్లుగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

– భట్టి విక్రమార్క, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

చెప్పింది బారెడు.. జరిగేది జానెడు..



బడ్జెట్ పూర్తిగా మేడి పండులా ఉంది. చెప్పిన మాటను సీఎం నిలబెట్టుకోలేదు. చెప్పింది బారెడు.. జరిగేది జానెడు మాత్రమే. 85,000 ఉద్యోగ ఖాళీలు ఉంటే నాలుగేళ్లలో 25,000 ఉద్యోగాలే భర్తీ చేశారు. హైదరాబాద్‌లో లక్ష గ్రామాల్లో లక్ష ఇళ్లు కడతామన్నారు. ఇళ్లు కట్టి ఓట్లు అడగాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉంది. రైతులకు రుణమాఫీ కాలేదు. ఆర్భాటంగా పథకాలు ప్రకటిస్తున్నారు.

– కిషన్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే

దూరదృష్టి లేని బడ్జెట్



దీన్ని పూర్తిగా అంకెల గారడీ బడ్జెట్‌గా మేం భావిస్తున్నాం. సంక్షేమం కోసం లక్ష కోట్ల బడ్జెట్‌ను ఖర్చుపెడతామని గొప్పలు చెప్పారు. మూత పడ్డ కంపెనీలను తెరిపించే భరోసాను బడ్జెట్ కల్పించలేకపోయింది. సాగునీటి ప్రాజెక్టుల మీద కేసీఆర్ ప్రభుత్వానిది సవితి ప్రేమ అని తేలిపోయింది. ఓటు బ్యాంకు రాజకీయ బడ్జెట్‌గా కనిపిస్తోంది. మద్దతు ధర నిధిని ఎందుకు కేటాయించలేకపోతున్నారో చెప్పాలి.

– బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్

ఎన్నికల బడ్జెట్



ఇది ఎన్నికల బడ్జెట్. కోటి ఎకరాలకు సాగునీరం దిస్తామని సీఎం కేసీఆర్ గొప్పలు చెప్పారు. కానీ ఆ స్థాయిలో కేటాయింపుల్లేవు. బడ్జెట్‌లో రూ.25 వేల కోట్లు కేటాయించారు. కానీ ప్రాజెక్టుల పూర్తికి రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు చేయాలి.

– గట్టు శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్ సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

బడ్జెట్ దేశానికే దిక్సూచి



బడ్జెట్ దేశానికే దిక్సూచిగా ఉంది. పెట్టుబడి సాయం పథకం, బీమా పథకాలకు రూ.12 వేల కోట్ల మేర కేటాయింపులు చేయడం శుభపరిణామం. సాగునీటి రంగానికి ఏకంగా రూ.25 వేల కోట్లు కేటాయించారు. ఐడీసీ పథకాలకు గతేడాదితో పోలిస్తే ఈసారి రూ.100 కోట్ల మేర అధికంగా నిధులు కేటాయించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు దన్యవాదాలు.

– ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

'మూడెకరాలకు' నిధులేవీ?



గత బడ్జెట్‌లో ఖర్చు చేయాల్సిన రూ.10 వేల కోట్లు మిగిలాయి. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా లేదు. ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్. దళితులకు 3 ఎకరాల భూమి హామీ నెరవేర్చలేదు. అటవీ హక్కు చట్టాన్ని పక్కనబెట్టారు.

– సున్నం రాజయ్య, సీపీఎం ఎమ్మెల్యే

పోలీస్.. పవర్‌ఫుల్..!



బడ్జెట్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట

పోలీసు విభాగానికి భారీ కేటాయింపులు

ప్రగతి పద్దు కింద
రూ. 1,389.66 కోట్లు

నిర్వహణ పద్దు కింద
రూ. 4,400.68 కోట్లు

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేసిన ప్రభుత్వం హోంశాఖలో పోలీస్ విభాగానికి బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసింది. 2018–19 ఆర్థిక సంవత్సరానికి ప్రగతి పద్దు కింద రూ.1,389 కోట్లు కేటాయించింది. గతేడాది రూ.975.95 కోట్లు కేటాయించింది. నిర్వహణ పద్దు కింద ఈ ఏడాది రూ.4,400.68 కోట్లు కేటాయించగా, గత ఏడాది రూ.3,852.21 కోట్లు కేటాయించింది. కొత్త జిల్లాల్లో పోలీస్ కార్యాలయాలు, ఠాణాల నిర్మాణం, హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మూడో దఫా నిధులు, ప్రతీ జిల్లాలో సిబ్బందికి క్వార్టర్లు, ట్రైనింగ్ సెంటర్లు, రాష్ట్ర పోలీస్ అకాడమీ ఆధునీకరణ, హోంగార్డుల జీతభత్యాలు, అగ్నిమాపక శాఖ, జైళ్ల శాఖ, సైనిక్ వెల్ఫేర్ తదితర విభాగాలకు సముచిత స్థానం కల్పిస్తూ నిధులు కేటాయించింది. – సాక్షి, హైదరాబాద్

'హైదరాబాద్'కే అగ్ర తాంబూలం..



రాష్ట్ర పోలీస్ శాఖకు కేటాయించిన మొత్తం ప్రగతి బడ్జెట్‌లో రూ.574 కోట్లు హైదరాబాద్ నగర కమిషనరేట్ కోసమే కేటాయించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి ఇందులో నుంచి రూ.280 కోట్లు కేటాయించారు. ఐటీ బ్యాక్‌బోన్ సపోర్ట్, సీక్రెట్ సర్వీస్ ఫండ్, గణేష్ నిమజ్జన కార్యక్రమాలు, రంజాన్, బక్రీద్, బతుకమ్మ, దసరా తదితర పండగల బందోబస్తుకు రూ.10 కోట్ల మేర నిధులు ఇచ్చారు. స్టాఫ్ క్వార్టర్స్, కార్యాలయాలు, నూతన పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి రూ.40 కోట్లు ప్రగతి పద్దులో ప్రభుత్వం కేటాయించింది. డీజీపీకి గత ఏడాది రూ.304 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది దానిని 98 శాతం పెంచుతూ రూ.604.86 కోట్లు కేటాయించింది.

కొత్త జిల్లాల కార్యాలయాలకు రూ.400 కోట్లు



కొత్త జిల్లాల్లో పోలీస్ హెడ్ క్వార్టర్ల నిర్మాణానికి ప్రగతి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. ఒక్కో జిల్లాకు రూ.20 కోట్ల చొప్పున రూ.400 కోట్లు ఇచ్చింది. వరంగల్ కమిషనరేట్ నిర్మాణానికి మూడో దఫా రూ.20 కోట్లు, రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమ్యూనికేషన్స్, నెట్‌వర్క్ టెక్నాలజీ కోసం రూ.50 కోట్లు కేటాయించింది. అన్ని జిల్లాల్లో శిథిలావస్థలో ఉన్న పోలీస్ స్టేషన్లకు నూతన భవనాల కోసం రూ.40 కోట్లు, డీజీపీ అకౌంట్ కింద సీక్రెట్ ఫండ్‌కు రూ.3.22 కోట్లు ఇచ్చింది. పలు జిల్లాల్లో నూతనంగా ఏర్పాటు కాబోతున్న అగ్నిమాపక కేంద్రాల కోసం రూ.8.9 కోట్లు ప్రగతి బడ్జెట్‌లో కేటాయించగా, పక్కా భవనాలు లేని అగ్నిమాపక కేంద్రాలు, శిథిలావస్థలో ఉన్న కేంద్రాలకు నూతన భవనాలకు రూ.4.33 కోట్లు కేటాయించింది.

ఇంటెలిజెన్స్‌కు రూ. 36.67 కోట్లు



రాష్ట్రానికి కీలక విభాగమైన ఇంటెలిజెన్స్‌కు ప్రగతి పద్దులో తగినన్ని నిధులు కేటాయించింది. మొత్తం రూ.36.67 కోట్లు కేటాయించగా, అందులో ప్రధానంగా అంతర్గత భద్రతకు కావల్సిన ఆయుధాలు తదితర సామగ్రికి రూ.2 కోట్లు ఇచ్చింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అత్యాధునిక సౌకర్యాల కల్పనకు రూ.6.19 కోట్లు ఇచ్చింది. కేంద్రం నుంచి ఏటా అందే మోడ్రనైజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్స్, ఎల్‌డబ్ల్యూఈ(లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం) నిధుల కింద రాష్ట్ర వాటాగా ఈ ఏడాది రూ.114.80 కోట్లు కేటాయించింది.

విభాగాలను బట్టి కేటాయింపులు ఇలా..

విభాగం	ప్రగతి పద్దు	నిర్వహణ పద్దు
హోంశాఖ	----	రూ.7.32 కోట్లు
డీజీపీ	రూ.604.86 కోట్లు	రూ.2,546.50 కోట్లు
జైళ్ల శాఖ	రూ.21.26 కోట్లు	రూ.79.66 కోట్లు
ప్రింటింగ్ విభాగం	రూ.2.31 కోట్లు	రూ.49.31 కోట్లు
అగ్నిమాపక శాఖ	రూ.14.68 కోట్లు	రూ.123.57 కోట్లు
సైనిక్ వెల్ఫేర్	రూ.2.02 కోట్లు	రూ.4.10 కోట్లు
పోలీస్ అకాడమీ	రూ.16.00 కోట్లు	రూ.25.82 కోట్లు
హైదరాబాద్ పోలీస్	రూ.574.21 కోట్లు	రూ.845.98 కోట్లు
నిఘా విభాగం	రూ.36.67 కోట్లు	రూ.124.56 కోట్లు
సివిల్ డిఫెన్స్ సంస్థ	----	రూ.55.35 లక్షలు
హోంగార్డు	రూ.1.73 కోట్లు	రూ.10.48 కోట్లు
ఎస్‌పీఎఫ్	రూ.4.05 కోట్లు	రూ.110.59 కోట్లు
గ్రేహౌండ్స్	రూ.10.83 కోట్లు	రూ.54.06 కోట్లు
సైబరాబాద్ పోలీస్	రూ.42.97 కోట్లు	రూ.204.45 కోట్లు
ఆక్టోపస్	రూ.15.05 కోట్లు	రూ.12.71 కోట్లు
రాచకొండ పోలీస్	రూ.42.97 కోట్లు	రూ.200.93 కోట్లు

ప్రభుత్వం తోడ్పాటుతో ముందుకెళతాం..



పోలీస్ శాఖపై నమ్మకం ఉంచిన రాష్ట్ర సర్కార్ గతేడాది కంటే రెట్టింపు బడ్జెట్ కేటాయించింది. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కొత్త జిల్లాల్లోనూ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలందించేందుకు ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుంది. హైదరాబాద్ కమిషనరేట్‌లో చేపట్టిన వినూత్న పద్ధతులను జిల్లాల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతీ పోలీస్‌స్టేషన్లలో రిసెప్షన్లు ఏర్పాటు చేసి బాధితులకు ఠాణా అంటే భయం లేకుండా స్నేహపూర్వక వాతావరణం సృష్టిస్తాం. సీసీటీవీలు, కమాండ్ సెంటర్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఇలా అన్ని అమలు చేస్తాం. ప్రభుత్వం సహకారంతో ఈ ఏడాది కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం. – డీజీపీ మహేందర్‌రెడ్డి

బీసీ సంక్షేమానికి అంతంతే

రూ. 5,919 కోట్లు కేటాయింపు ● చేనేత కార్మికులకు రూ. 1,200 కోట్లు

ఎంబీసీలకు రూ.వెయ్యి కోట్లు ● ఊసేలేని బీసీల ప్రత్యేక అభివృద్ధి నిధి

వెనుకబడిన తరగతుల(బీసీ) సంక్షేమానికి తాజా బడ్జెట్‌లో కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. అయితే, బడ్జెట్‌లో బీసీల ప్రత్యేక నిధి ఊసేలేదు. బీసీ ఫెడరేషన్‌కు నిరాశ మిగిల్చింది. 2017-18 వార్షిక బడ్జెట్‌లో రూ.5,,070.36 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 2018-19 బడ్జెట్‌లో రూ.5,919.83 కోట్లు కేటాయించింది. వీటిని గురుకులాలు, కల్యాణలక్ష్మి, విద్యార్థుల ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల కోసం ఖర్చు చేయనుంది. బీసీ సంక్షేమశాఖకు ప్రగతి పద్దు కింద రూ.5,690.04 కోట్లు, నిర్వహణ కింద రూ.229.78 కోట్లు ఇచ్చింది. అత్యంత వెనుకబడిన తరగతుల(ఎంబీసీ) సంక్షేమ కార్పొరేషన్‌కు గతేడాది రూ.వెయ్యి కోట్లు కేటాయించగా ఈసారి కూడా అంతే మొత్తంలో కేటాయించడం గమనార్హం. అయితే, ఎంబీసీల్లోకి ఏయే కులాలు వస్తాయనే అంశంపై ఇంకా స్పష్టతరాలేదు. దీంతో కార్పొరేషన్ ద్వారా ఎలాంటి ఆర్థిక చేయూత పథకాలు అమలు కావడంలేదు. 2017-18 వార్షిక బడ్జెట్‌లో రూ.వెయ్యికోట్లలో కేవలం రూ.100 కోట్లు మంజూరు చేయగా అందులో రూ.50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. చేనేత కార్మికులకు తాజా బడ్జెట్‌లో రూ.1,200 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో చేనేత కార్మికులకు ఆర్థిక చేయూత కార్యక్రమాలు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అమలు కానున్నాయి.

– సాక్షి, హైదరాబాద్



బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్లకు అరకొరే

తెలంగాణ వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ(బీసీ కార్పొరేషన్)కు బడ్జెట్ తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. మూడేళ్లుగా కేటాయింపులు పెద్దగా లేక కార్పొరేషన్ కార్యక్రమాలు పడకేశాయి. తాజా బడ్జెట్‌లో రూ.5 కోట్లే కేటాయించింది. పెట్టుబడుల కింద రూ.50 కోట్లు కేటాయించింది. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ఫెడరేషన్లకూ అరకొరగానే నిధులు కేటాయించింది. గతేడాది రజకులు, నాయిబ్రాహ్మణ ఫెడరేషన్లకు రూ.500 కోట్లు కేటాయించినా నిధుల విడుదలలో జాప్యం జరగడంతో 20 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేకపోయాయి. తాజాగా రజక ఫెడరేషన్‌కు రూ.200 కోట్లు, నాయిబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.250 కోట్లు కేటాయించింది. వడ్డెర ఫెడరేషన్‌కు రూ. 5.45 కోట్లు, క్రిష్ణబలిజ, పూసల ఫెడరేషన్‌కు రూ.5 కోట్లు, వాల్మీకి బోయ ఫెడరేషన్‌కు రూ.2.10 కోట్లు, భట్రాజ్ ఫెడరేషన్‌కు రూ.2 కోట్లు, మేదర ఫెడరేషన్‌కు రూ.3 కోట్లు, విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.10 కోట్లు, కుమ్మరి(శాలివాహన) ఫెడరేషన్‌కు రూ.8 కోట్లు, గీతకార్మిక ఫెడరేషన్‌కు రూ.10 కోట్లు చొప్పున కేటాయించింది.

బీసీలకు ప్రత్యేక అభివృద్ధి నిధి లేనట్లే...

వెనుకబడిన తరగతులకు ప్రత్యేక అభివృద్ధి నిధి ఏర్పాటు చేస్తారనే ఆశలపై తాజా బడ్జెట్ నీళ్లు చల్లింది. బీసీల సమగ్ర అభివృద్ధికి గతేడాది చివర్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మె ల్యేలతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. సబ్‌కమిటీలోని మెజార్టీ సభ్యులు ప్రత్యేక అభివృద్ధి నిధివైపే మొగ్గు చూపారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకూ ఎస్‌డీఎఫ్ ఉండాలని పలువురు సభ్యులు కోరారు. అయితే, తాజా బడ్జెట్‌లో బీసీ ఎస్‌డీఎఫ్‌పై ఎలాంటి స్పష్టత రాలేదు.

మైనార్టీ సంక్షేమానికి 2 వేల కోట్లు

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసింది. బడ్జెట్‌లో రూ.1,999.99 కోట్లు కేటాయించింది. ఇందులో నిర్వహణ పద్దు కింద రూ.25.57 కోట్లు, ప్రగతి పద్దు కింద 1974.42 కోట్లు కేటాయించింది. 2017–18లో రూ. 1,249.66 కోట్లు ఇవ్వగా ఈసారి అదనంగా రూ.750 కోట్లు కేటాయించడం గమనార్హం. షాదీముబారక్ పథకానికి రూ.200 కోట్లు, 'సీఎం విదేశీ విద్యానిధి'కి రూ.100 కోట్లు, దావత్ ఐ ఇఫ్తార్, క్రిస్మస్ ఫెస్టలకు 66 కోట్లు, గురుకులాలు, వసతి గృహాల నిర్వహణకు రూ.735 కోట్లు కేటాయించింది.

ఎస్సీ, ఎస్టీ ఎస్‌డీఎఫ్‌కు రూ. 26,145 కోట్లు

- గతేడాది కన్నా 12 శాతం ఎక్కువగా నిధులు
- ఎస్సీలకు రూ.16,452 కోట్లు, ఎస్టీలకు రూ.9,693 కోట్లు
- ఆడిట్ తర్వాతే గతేడాది నిధుల 'క్యారీ ఫార్వర్డ్'పై స్పష్టత



సాక్షి, హైదరాబాద్: షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకొచ్చిన ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్)కి తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. గతేడాది కన్నా దాదాపు 12 శాతం నిధులు పెంచింది. 2018–19 వార్షిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రూ.26,145.90 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. ఇందులో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధికి రూ.16,452.79 కోట్లు, ఎస్టీలకు రూ.9,693.11 కోట్లు చొప్పున ఖర్చు చేయనుంది. ఈ నిధులను 42 ప్రభుత్వ శాఖలకు విడదీస్తూ శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించింది. వ్యవసాయం, పౌరసరఫరాలు, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా విభాగాలకు ఎక్కువగా నిధులిచ్చింది. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి ఖర్చుల్లో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలున్నాయి. ఎస్సీ ఎస్‌డీఎఫ్‌లో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలకు రూ.2,551.67 కోట్లు, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధిలో రూ.2,800.15 కోట్లు ఖర్చు చేయనున్నారు.

కేటగిరీల వారీగా ఎస్‌డీఎఫ్ రూ.కోట్లలో

కేటగిరీ	2017-18	2018-19
ఎస్సీ	14,375.12	16,452.79
ఎస్టీ	8,165.87	9,693.11

ఫిబ్రవరి నెలాఖరు నాటికి 54 శాతమే

బడ్జెట్ మార్పుల్లో భాగంగా 2017–18 వార్షిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు బదులు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఈ చట్టంలో మార్పులు చేసిన సర్కారు.. కేటాయించిన ప్రతి పైసా ఖర్చు చేయాలని, పూర్తిస్థాయిలో ఖర్చవకపోతే వచ్చే ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ చేయాలని నిర్ణయించింది. 2017–18కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద ఫిబ్రవరి నెలాఖరునాటికి 54 శాతం నిధులే ఖర్చు చేసినట్లు ప్రభుత్వ శాఖల గణాంకాలు చెబుతున్నాయి. మార్చి నెలాఖరు నాటికి వార్షిక ఖర్చుల నివేదికపై స్పష్టత రానుంది. ఖర్చులపై ఆడిట్ ముగిసిన తర్వాత ఎంత మొత్తం క్యారీ ఫార్వర్డ్ చేయాలో లెక్క తేలనుంది. ఈ ప్రక్రియంతా మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో తేలుతుందని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, and Printed at Jagati Publications Limited, Sakshi Press, Survey No. 127, Plot No. 12, Mallapur Village, Nacharam, Medchal District and Plot No. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. Editor: V. Murali, Phone No. +91-40-23256000 (30). RNI Reg No. APTEL/2008/23482.



నేడు ఈదురుగాలులు, తేలికపాటి వర్షాలు

సాక్షి, హైదరాబాద్: ఆగ్నేయ అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల నుంచి తెలంగాణ మీదుగా ఉపరితల ద్రోణి, కోస్తాంధ్రకు దగ్గరలో బంగాళాఖాతంలో యాంటీ సైక్లోన్ ఏర్పడటం... ఈ మూడు కారణాల వల్ల శుక్రవారం రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇదిలావుండగా గత 24 గంటల్లో రామగుండంలో అత్యధికంగా 40 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఆదిలాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్‌ల్లో 39 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అన్నిచోట్లా రెండు మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. మరోవైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే 5 డిగ్రీల వరకు అధికంగా నమోదయ్యాయి. మహబూబ్‌నగర్‌లో 5 డిగ్రీలు అధికంగా 27 డిగ్రీల రాత్రి ఉష్ణోగ్రత రికార్డయింది. హకీంపేట, నిజామాబాద్‌ల్లో 4 డిగ్రీలు అధికంగా 25 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

ఏఈఈ పోస్టుల దరఖాస్తుల్లో సవరణకు అవకాశం

సాక్షి, హైదరాబాద్: గ్రామీణ నీటి సరఫరా విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టుల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తుల్లో పొరపాట్లు దొర్లాయని, వాటిని సవరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ గురువారం తెలిపారు. అభ్యర్థులు తమ తప్పులను ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు సవరించుకోవచ్చన్నారు. వెబ్‌సైట్ (tspsc.gov.in) లోని ఎడిట్ ఆప్షన్ లింకు ద్వారా మార్పులు చేసుకోవాలని సూచించారు.

నేడు స్టాఫ్ నర్సు పరీక్ష ప్రాథమిక కీ విడుదల

సాక్షి, హైదరాబాద్: స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీలో భాగంగా ఇటీవల నిర్వహించిన పరీక్ష ప్రాథమిక కీని శుక్రవారం నుంచి వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచనున్నట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ తెలిపారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు.

కాళేశ్వరం అనుమతులు రద్దు చేయలేం

స్పష్టం చేసిన ఎన్జీటీ


సాక్షి, న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మంజూరైన అటవీ, పర్యావరణ అనుమతులను రద్దు చేయలేమని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ హడావుడిగా అనుమతులు మంజూరు చేసిందని, వాటిని రద్దు చేయాలని పిటిషనర్ హయాతుద్దీన్ తరఫున న్యాయవాది సంజయ్ ఉపాధ్యాయ గురువారం విచారణ సందర్భంగా ఎన్జీటీని కోరారు. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది పినాకినీ మిశ్రా వాదిస్తూ.. నిబంధనల మేరకే కేంద్రం అనుమతులు మంజూరు చేసిందని, పిటిషనర్లు లేవనెత్తుతున్న అభ్యంతరాలను హైకోర్టు, సుప్రీంకోర్టులు ఇదివరకే కొట్టేశాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో పిటిషనర్లను ఉద్దేశించి జస్టిస్ జావేద్ రహీమ్ స్పందిస్తూ 'మీరు సవాల్ చేసిన అంశాలపై ముందు వారిని (ప్రభుత్వాన్ని) కౌంటర్ దాఖలు చేయనీయండి. అప్పుడు చూద్దాం. ఇప్పటికిప్పుడు అనుమతులు రద్దు చేయలేం' అంటూ తదుపరి విచారణను ఏప్రిల్ 11కు వాయిదా వేశారు.


● ఆహార భద్రతా కార్డుల కోసం మీ–సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవడానికి పౌరసరఫరాల కమిషనర్ సీవీ ఆనంద్ అనుమతిచ్చారు. ఈ– పాస్ విధానం అమల్లో ఉన్నందున సాంకేతికంగా కొన్ని ఇబ్బందులు వస్తాయని భావించి ఇప్పటివరకు ఆహార భద్రతా కార్డుల దరఖాస్తు ప్రక్రియను నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. ఇక నుంచి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

CRASH COURSE FOR NEET / IIT-JEE (MAINS) EAMCET ENGG / MEDICAL DIET CET (T T C)
Online & Offline Daily Test
BATCH START on 19-03-2018-Monday at 9.00 am
RAMAIAH Educational Academy Dilsukhnagar, HYDERABAD Cell:8885859000 9246208422, 040-66778422

CRASH COURSE - 2018
JEE Main/Advanced | BITSAT | EAMCET
• For Jr. & Sr. Inter Completed Students
• Limited Seats • Residential / Day Campus
PRISM • Dilsukhnagar • Himayatnagar • SR Nagar, Hyd 9550102999

CLAT-2018 (Common Law Admission Test)
Eligibility: Intermediate (10+2)
New Intensive Batch Starts on 19-3-18 (Monday)
FREE: Offline & Online Grand Tests & Exhaustive Study Materials
IACE Hyd: Dilsukhnagar & Ameerpet 9700077533







సాక్షి బిజినెస్

శుక్రవారం 16-3-2018

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 10.30కి)

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
150 ▼	51 ▼
33,686	10,360

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	7,494	▽ 3
డోజోన్స్	24,984	▲ 226
ఎఫ్‌టీఎస్ఈ 100	7,140	▲ 7
డాక్స్	12,346	▲ 108
షాంఘై	3,292	▲ 1
నిక్కాయ్	21,804	▲ 27

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	65.68	65.81
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	92.12	92.30
€	యూరో	ఎస్‌బీఐ	81.61	81.77
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	62.26	62.38
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	52.05	52.15
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	50.33	50.43
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.69	18.59
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	16.06	18.78
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.26	11.77

జేఎల్‌ఆర్ ఎక్స్‌ఈ, ఎక్స్‌ఎఫ్.. సరికొత్తగా

ప్రారంభ ధర రూ.35.99 లక్షలు



న్యూఢిల్లీ: దేశీ దిగ్గజ వాహన తయారీ కంపెనీ టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్‌రోవర్ (జేఎల్‌ఆర్) తాజాగా సరికొత్త అల్యూమినియం ఇంజినియం 2 లీటర్ పెట్రోల్ ఇంజిన్లతో కూడిన ఎక్స్‌ఈ, ఎక్స్‌ఎఫ్ సెడాన్ కార్లను భారత మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. జాగ్వార్ ఎక్స్‌ఈ ప్రారంభ ధర రూ.35.99 లక్షలుగా ఉంది. ఇక జాగ్వార్ ఎక్స్‌ఎఫ్ ధర రూ.49.80 లక్షల నుంచి ప్రారంభమౌతోంది. 'జాగ్వార్ ఎక్స్‌ఈ, ఎక్స్‌ఎఫ్‌లకు భారత్‌లో మంచి డిమాండ్ ఉంది. ఇప్పుడు ఈ సెడాన్‌లను సరికొత్త, అధిక సామర్థ్యం కలిగిన ఇంజినియం పెట్రోల్ ఇంజిన్లతో అప్‌గ్రేడ్ చేశాం. దీంతో ఈ రెండు కార్లు మరింత మంది కస్టమర్లకు చేరువవుతాయని భావిస్తున్నాం' అని జేఎల్‌ఆర్ ఇండియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ సూరి తెలిపారు. ఎక్స్‌ఈ, ఎక్స్‌ఎఫ్‌లలో 8 స్పీడ్ ఎలక్ట్రానిక్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్స్‌ను అమర్చామని పేర్కొంది.

కోర్ బ్యాంకింగ్‌తో స్విఫ్ట్ అనుసంధానం

- ఏప్రిల్ చివరి నాటికి పూర్తి
- ప్రభుత్వరంగ బ్యాంకుల నిర్ణయం

న్యూఢిల్లీ: అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కోర్ బ్యాంకింగ్ వ్యవస్థను స్విఫ్ట్‌తో అనుసంధానించే కార్యక్రమాన్ని ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయనున్నట్టు ప్రకటన వెలువడింది. ఈ విధమైన అనుసంధానం లేకపోవడంతో పంజాబ్ నేషనల్ బ్యాంకులో కొందరు ఉద్యోగులు నీరవ్‌మోదీ కంపెనీలకు ఎల్‌వోయూల జారీ అంశాన్ని కోర్ బ్యాంకింగ్ (సీబీఎస్) దృష్టికి వెళ్లకుండా స్విఫ్ట్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన విషయం తెలిసిందే. ఎల్‌వోయూల జారీ వివరాలను వారు సీబీఎస్‌లో నమోదు చేయలేదు. దీంతో ఈ మోసం చాలా కాలం పాటు బయటపడకుండా కొనసాగింది. ఇక సైబర్ ఇన్సూరెన్స్ కూడా తీసుకోవాలని నిర్ణయం జరిగింది. రిస్క్ నిర్వహణపై జరిగిన ప్రభుత్వరంగ బ్యాంకుల అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. మూడు రోజుల ఈ కార్యక్రమం గురువారంతో ముగిసింది. అనంతరం ఎస్‌బీఐ డిప్యూటీ ఎండీ ఎంఎస్ శాస్త్రి మీడియాతో మాట్లాడారు. స్విఫ్ట్ లావాదేవీలను ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకే పరిమితం చేయాలని



నిర్ణయించినట్టు చెప్పారు. ప్రతీ ప్రభుత్వరంగ బ్యాంకు ఎల్‌వోయూలు, లెటర్ ఆఫ్ కంఫర్ట్ (ఈ రెండూ రుణ హామీ పత్రాలే) లావాదేవీలపై ఆడిట్ నిర్వహించిన నేపథ్యంలో వీటికి సంబంధించి ఇక ఏ మాత్రం మోసపూరిత లావాదేవీలు ఉండవని శాస్త్రి పేర్కొన్నారు. ఈ రెండు రకాల పత్రాల ఆధారంగా వాణిజ్యం నిర్వహించే వారు ఇకపై లెటర్స్ ఆఫ్ క్రెడిట్ అండ్ బ్యాంకు గ్యారంటీలకు మళ్లాల్సి ఉంటుందని శాస్త్రి చెప్పారు. దీంతో రుణాల వ్యయం పెరుగుతుందన్నారు.

రిస్కులు తగ్గించుకునేందుకు భారీ వ్యవస్థ

వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోదీ తరహా కుంభకోణాలను అరికట్టేందుకు భారీ రిస్కు నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకులు యోచిస్తున్నాయి. ఆరు నెలల్లోగా దీన్ని అమల్లోకి తేవాలని నిర్ణయించుకున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ డిప్యూటీ ఎండీ ఎంఎస్ శాస్త్రి ఈ విషయాలు తెలిపారు. ఒక్క పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తప్ప మిగతా ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌వోయూ) అన్నీ అధికారికమైనవేనని, నకిలీవేవీ లేవని ఆయన పేర్కొన్నారు. ఆయా బ్యాంకులన్నీ కూడా వీటిని పరిశీలించుకుని, ధృవీకరించుకున్నాయని శాస్త్రి తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకు వేల సంఖ్యలో శాఖలున్నాయని, తాజాగా రూ. 13,000 కోట్ల కుంభకోణం ఒకానొక శాఖలో చోటు చేసుకున్న ఓ అసాధారణ పరిణామమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాణిజ్య రుణాలు, రిస్కులు, సైబర్ దాడుల ముప్పు మొదలైన వాటిపై ప్రభుత్వ రంగ బ్యాంకుల చీఫ్ రిస్క్ ఆఫీసర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్లు మూడు రోజులపాటు చర్చలు జరిపారు. ఆయా రిస్కులను ఎదుర్కొనేందుకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికను తమ తమ బోర్డులకు సమర్పించి, మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలో ఒక్కోటి అమలు చేయనున్నట్లు శాస్త్రి తెలిపారు. మరోవైపు, వాణిజ్య రుణాలకు సంబంధించి స్విఫ్ట్ వ్యవస్థ ద్వారా పంపే సందేశాల నిబంధనలను కఠినతరం చేయాలని, దాన్ని కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కి ఏప్రిల్ 30 లోగా అనుసంధానం చేయాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.

అమెరికాలో ఇన్ఫీ మరో సెంటర్!!



బెంగళూరు: దేశీ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ 'ఇన్ఫోసిస్' తాజాగా అమెరికాలోని కనెక్టికట్‌లోని హార్ట్‌ఫోర్డ్‌లో టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దీని కోసం 2022 నాటికి 1,000 మంది అమెరికన్లను నియమించుకుంటామని పేర్కొంది. కనెక్టికట్ టెక్నాలజీ–ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఇన్సూరెన్స్, హెల్త్‌కేర్, మ్యానుఫాక్చరింగ్ రంగాలపై దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపింది. 'కనెక్టికట్‌లో కార్యకలాపాలు విస్తరించడం సంతోషంగా ఉంది. 1,000 మందికి ఉపాధి కల్పిస్తాం' అని ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ రవికుమార్ పేర్కొన్నారు.

రూ.66.61 లక్షల కోట్లకు కేంద్ర రుణ భారం



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ రుణ భారం 2017 డిసెంబర్ ముగింపు నాటికి రూ.66.61 లక్షల కోట్లకు పెరిగింది. ప్రభుత్వ రుణ భారం (పబ్లిక్ అకౌంట్ కింద ఉన్న రుణాలను మినహాయిస్తే) ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.65.80 లక్షల కోట్లుగా ఉంది. దీంతో పోలిస్తే డిసెంబర్ త్రైమాసికంలో రుణ భారం 1.22% పెరిగింది. ఈ గణాంకాలను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ''2017–18 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.1,64,000 కోట్ల మేర డేటెడ్ సెక్యూరిటీలు (నిర్ణీత కాలంలో తిరిగి చెల్లించాల్సినవి) విడుదల చేసింది. రెండో త్రైమాసికంలో విడుదల చేసిన రూ.1,89,000 కోట్ల కంటే తక్కువే. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన డేటెడ్ సెక్యూరిటీల మొత్తం విలువ రూ.5,21,000 కోట్లు'' అని ఆర్థిక శాఖ తెలిపింది.

ఎగుమతుల పై అమెరికా పేచీ..

- భారత సబ్సిడీ పథకాలపై డబ్ల్యూటీవోకి ఫిర్యాదు
- తమ సంస్థల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపణ



వాషింగ్టన్:

ఇటీవలే ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలు విధించిన అమెరికా తాజాగా.. భారత్‌లో ఎగుమతి సంస్థలు పొందుతున్న రాయితీలపై దృష్టి సారించింది. భారత్ అమలు చేస్తున్న ఎగుమతి సబ్సిడీ పథకాలను ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో సవాలు చేసింది. ఇవి తమ కార్మికులు, తయారీ సంస్థల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని ఆరోపించింది. ఎగుమతి సంస్థలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా భారత్ కనీసం అరడజను పథకాలు అమలు చేస్తోందని అమెరికా వాణిజ్య ప్రతినిధి (యూఎస్‌టీఆర్) రాబర్ట్ లైథిజర్ పేర్కొన్నారు. దీంతో ఆయా సంస్థలు అమెరికాలో తక్కువ రేట్లకు ఉత్పత్తులను అమ్ముతున్నాయని, ఫలితంగా సమాన స్థాయి అవకాశాలు లేక అమెరికా కార్మికులు, తయారీ సంస్థల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆయన తెలిపారు. వాణిజ్య ఒప్పందాల్లో తమ హక్కులను కాపాడుకోవడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విజయ్ గోఖలే .. అమెరికా పర్యటనలో ఉండగా ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. ఇరు దేశాలు ముందుగా చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకునేందుకు ప్రయత్నించనున్నాయి. అది కుదరని పక్షంలో డబ్ల్యూటీవో వివాద పరిష్కార కమిటీని అమెరికా ఆశ్రయించనుంది. భారత్ ఇప్పటికే పౌల్ట్రీ, సోలార్ రంగానికి సంబంధించిన కేసులను ఓడిపోయింది. 2016–17లో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు 42.21 బిలియన్ డాలర్ల స్థాయిలో నమోదయ్యాయి. అదే సమయంలో అమెరికా నుంచి భారత్‌కు దిగుమతులు 22.30 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

ఏటా 7 బిలియన్ డాలర్ల లబ్ధి..

ఎగుమతి ఆధారిత సంస్థల పథకం, ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ స్కీము, స్పెషల్ ఎకనమిక్ జోన్స్ మొదలైనవి ఈ తరహా పథకాల్లో ఉన్నాయని రాబర్ట్ పేర్కొన్నారు. వీటి ద్వారా కొన్ని సుంకాలు, పన్నులు, ఫీజులు మొదలైన వాటి నుంచి ఫార్మా, ఐటీ, టెక్స్‌టైల్స్, కెమికల్స్ తదితర రంగాల సంస్థలకు భారత్ మినహాయింపులు ఇస్తోందని ఆయన తెలిపారు. తద్వారా వేల కొద్దీ భారతీయ కంపెనీలు.. వార్షికంగా 7 బిలియన్ డాలర్ల మేర లబ్ధి పొందుతున్నట్లు భారత ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం 2015లోనే భారత్ ఈ ఎగుమతి సబ్సిడీ పథకాలను ఉపసంహరించాల్సి ఉన్నప్పటికీ.. ఇంకా కొనసాగిస్తోందని రాబర్ట్ ఆరోపించారు. వరుసగా మూడేళ్లుగా భారత్ 1,000 డాలర్ల స్థూల తలసరి జాతీయ ఆదాయ (జీఎన్ఐ) స్థాయి దాటిన నేపథ్యంలో ఎగుమతి సబ్సిడీలను ఇవ్వడానికి అర్హత ఉండదంటూ సంపన్న దేశాలు వాదిస్తున్నాయి.

అమెరికాతో చర్చిస్తాం: భారత్

ఎగుమతి సబ్సిడీ పథకాల వివాదంపై అమెరికాతో చర్చలు జరుపుతామని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రీటా తియోతియా తెలిపారు. అమెరికా ముందుగా చర్చల ప్రక్రియ ప్రారంభించాలని కోరిందని, దానికి అనుగుణంగా ఈ విషయంలో భారత విధానం గురించి వివరిస్తామన్నారు. అమెరికా కూడా సానుకూలంగా స్పందించగలదని ఆశిస్తున్నట్లు రీటా పేర్కొన్నారు.

ఆందోళనలో దేశీ సంస్థలు..

సబ్సిడీ పథకాలపై అమెరికా అభ్యంతరం వ్యక్తం చేయడంపై భారత ఎగుమతి సంస్థల్లో ఆందోళన నెలకొంది. ఎకాయెకిన వీటిని ఎత్తివేస్తే దేశీ వ్యాపార సంస్థలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ పేర్కొన్నారు. 'భారత ఎగుమతి సంస్థలకు ఇది చాలా ఆందోళనకరమైన విషయం. సదరు ఎగుమతి సబ్సిడీలను క్రమంగా ఉపసంహరించాలే తప్ప ఒకేసారి తొలగించడం తగదు' అని ఆయన తెలిపారు. దేశీ ఎగుమతిదారులకు అమెరికా చాలా పెద్ద మార్కెట్ అని, భారత్ మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా 14 శాతం ఉంటుందని సహాయ్ వివరించారు.

ఎగుమతులు 4.5 శాతం అప్

ఫిబ్రవరిలో 25.8 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: భారత ఎగుమతులు వృద్ధి బాటలో కొనసాగుతున్నాయి. ఫిబ్రవరిలో 4.5 శాతం పెరిగి 25.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. మరోవైపు దిగుమతులు కూడా 10.4 శాతం పెరిగి 37.8 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు(ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసం) 12 బిలియన్ డాలర్లకు చేరింది. కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రీటా తియోతియా ఈ విషయాలు వెల్లడించారు. ఉత్పత్తుల ఎగుమతుల వృద్ధి సానుకూలంగా ఉంటోందని ఆమె వివరించారు. ప్రధానంగా రసాయనాలు, ఇంజనీరింగ్, పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు మెరుగ్గా ఉంటున్నాయని తెలిపారు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017–18) ఏప్రిల్–ఫిబ్రవరి మధ్య కాలంలో భారత్ ఎగుమతులు 11 శాతం వృద్ధి చెంది 273.7 బిలియన్ డాలర్లకు చేరాయి. దిగుమతులు 21 శాతం వృద్ధి చెంది 416.87 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరిలో చమురు దిగుమతులు 32 శాతం పెరిగాయి.

ఆన్‌లైన్ కొనుగోళ్లను పారదర్శకం చేస్తాం

ఈ కామర్స్ నియంత్రణకు మార్గదర్శకాలు

కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్



న్యూఢిల్లీ: ఆన్‌లైన్‌లో కొనుగోళ్లను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మారుస్తామని కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ తెలిపారు. వినియోగదారులకు ఆన్‌లైన్ షాపింగ్ పరంగా ఎదురవుతున్న సమస్యల విషయమై ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంటులో వినియోగదారుల పరిరక్షణ బిల్లు ఆమోదం అనంతరం ఈ కామర్స్ నియంత్రణకు సమగ్రమైన నిబంధనలను తీసుకొస్తామని ఆయన చెప్పారు. ''సాధారణ షాపింగ్ పరంగా లేని సమస్యలు ఆన్‌లైన్ వినియోగదారులకు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా సైబర్ నేరాలు ఎక్కువగా ఆందోళన చెందాల్సిన అంశం'' అని రామ్‌విలాస్ పాశ్వాన్ అన్నారు. డిజిటల్ చెల్లింపులు, తదితర అంశాల పట్ల వినియోగదారుల్లో అవగాహన కల్పించేందుకు వినియోగదారుల వ్యవహారాల శాఖ, టెక్నాలజీ శాఖలు ఉమ్మడిగా కృషి చేస్తున్నాయని చెప్పారు.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- ఈక్విటీల్లోనే అధిక రాబడులకు అవకాశం
- బోనస్ ఇష్యూతో ఎమ్ఎమ్‌టీసీ మెరుపులు
- ప్రదర్శన పేలవం.. రేటింగ్ ఘనం...
- దివాళా ప్రక్రియ కంపెనీల్లో ఎల్ఐసీకి భారీ వాటాలు
- కొనసాగుతున ఐడీబీఐ ర్యాలీ
- ఏడాది కాలానికి టాప్ 10 రికమండేషన్లు

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..

WWW.SAKSHIBUSINESS.COM

SAKSHIBUSINESS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

GET IT ON Google Play | Available on the App Store

కార్ల కంపెనీల డిస్కౌంట్ డ్రైవ్!



కస్టమర్లను ఆకర్షించేందుకు భారీగా తగ్గింపు ● అమ్మకాల పెంపే లక్ష్యం

డిస్కౌంట్లతో పాటు ఆకర్షణీయ ఆఫర్లు కూడా ● డీలర్ల తాయిలాలూ అదనం

ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో నిల్వలను తగ్గించుకునే వ్యూహం

కార్ల కంపెనీలు ఆఫర్లు, డిస్కౌంట్లతో ఊరిస్తున్నాయి. రూ.లక్షన్నర వరకూ డిస్కౌంట్‌నివ్వడమే కాకుండా పొడిగించిన వారంటీ, ఉచిత వాహన బీమా వంటి ఆకర్షణీయమైన స్కీమ్‌లతో అమ్మకాలు పెంచుకోవాలనుకుంటున్నాయి. సాధారణంగా పండుగల సీజన్‌లో, సంవత్సరాంతాన ఈ డిస్కౌంట్లను కంపెనీలు ఇస్తాయి. ఇప్పుడు ఈ డిస్కౌంట్లు ఇవ్వడానికి ప్రత్యేక కారణమే ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల వాహనాలు 8 శాతమే వృద్ధి చెందాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీంట్లో కార్ల అమ్మకాలు 3.6 శాతం మాత్రమే పెరిగాయి. ఈ తాజా గణాంకాలను చూస్తే, వాహన విక్రయాలకు ముఖ్యంగా కార్ల విక్రయాలకు సంబంధించి మరోసారి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా నిరాశా జనకమైన వృద్ధే చోటు చేసుకునే అవకాశాలున్నాయని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. దీన్నించి గట్టెక్కడం కోసం వాహన కంపెనీలు భారీ డిస్కౌంట్లను ఆఫర్ చేస్తున్నాయి. ముఖ్యంగా డిమాండ్ తక్కువగా ఉన్న కార్ల మోడళ్లపై అధిక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017–18) ఈ నెల 31తో ముగుస్తుంది. ఈ నెలాఖరు కల్లా నిల్వలను వీలైనంతగా తగ్గించుకోవాలని డీలర్లు భావిస్తున్నారు. దీంతో కంపెనీలు ఇచ్చే డిస్కౌంట్లకు తోడు డీలర్లు కూడా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నారు. డీలర్లు ఇచ్చే డిస్కౌంట్లు నగరాన్ని బట్టి మారుతూ ఉంటాయి. సాధారణంగా డీలర్లు ఉచిత యాక్సెసరీలు, వెండి, బంగారు నాణేలు, వార్షిక మెయింటెనెన్స్ కాంట్రాక్టులపై డిస్కౌంట్‌ను, ఉచిత రిజిస్ట్రేషన్ వంటి ఆఫర్లనిస్తున్నారు.

టాటా డిస్కౌంట్.. .రూ. లక్ష వరకూ !

టాటా మోటార్స్ వివిధ ప్రయాణికుల వాహనాలపై భారీ డిస్కౌంట్లనిస్తోంది. ఈ నెలాఖరు వరకూ దేశవ్యాప్తంగా ఈ డిస్కౌంట్లు వర్తిస్తాయి. ప్రీమియమ్ ఎస్‌యూవీ హెక్సాపై రూ. లక్ష వరకూ ప్రయోజనాలను, జెస్ట్ సెడాన్‌పై రూ.65,000 వరకూ, సఫారీ స్ట్రోమ్‌పై రూ.80,000 వరకూ డిస్కౌంట్లను ఇస్తోంది. ఒక్క నెక్సాన్ మోడల్‌పై మినహా అన్ని టాటా మోటార్స్‌మోడళ్లపై రూ. 1 కే బీమా స్కీమ్‌ను కంపెనీ ఆఫర్ చేస్తోంది.

రూ. లక్ష తగ్గిన డస్టర్ ధర...

డస్టర్ మోడల్ ధరలను ఫ్రాన్స్ కంపెనీ రెనో రూ. లక్ష తగ్గించింది. ఈ కంపెనీ పోర్ట్‌ఫోలియోలో అధికంగా అమ్ముడయ్యే మోడల్ ఇదే. ఈ ఎస్‌యూవీ తయారీలో స్థానికంగా తయారయ్యే విడిభాగాలను ఉపయోగించడం పెరగడంతో ఈ కంపెనీ డస్టర్ ధరను రూ. లక్ష తగ్గించింది. ఇక ఇప్పుడు తాజాగా రూ.40,000 డిస్కౌంట్‌ను ఆఫర్ చేస్తోంది. రూ.1కే వాహన బీమాను అందిస్తోంది. ఇక క్విడ్ మోడల్‌కు నాలుగేళ్ల వారంటీని ఇస్తోంది. అంతే కాకుండా 7.99 శాతం వడ్డీరేటుకే క్విడ్ వాహన కొనుగోలుకు రుణాలనిస్తోంది.

ఇక జర్మనీ కార్ల దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ తన వెంటో మోడల్‌పై రూ.1.2 లక్షల వరకూ ప్రయోజనాలను అందిస్తోంది. దీంట్లో నేరుగా రూ.25,000 నగదు డిస్కౌంట్ కూడా ఉంది. ఇక అమియో సెడాన్‌పై రూ.70,000 వరకూ ప్రయోజనాలనందిస్తోంది. దీంట్లో కూడా నేరుగా రూ.25,000 నగదు డిస్కౌంట్‌నిస్తోంది. పోలో కారు కొంటే రూ.25,000 క్యాష్ డిస్కౌంట్‌తో పాటు రూ.45,000 ఇతర ప్రయోజనాలు కూడా పొందవచ్చు.

మారుతీ డిస్కౌంట్స్ తక్కువే..

దేశంలో అత్యధికంగా కార్లు విక్రయించే మారుతీ సుజుకీ కంపెనీ తక్కువ డిస్కౌంట్లనిస్తోంది. ఈ కంపెనీ మార్కెట్లోకి తెచ్చిన మోడళ్లు... బాలెనో, స్విఫ్ట్, డిజైర్, బ్రెజా, ఎస్–క్రాస్‌లకు వినియోగదారుల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో ఈ కార్లపై ఈ కంపెనీ ఎలాంటి డిస్కౌంట్లనివ్వడం లేదు. కొన్ని పాత మోడళ్లపై మాత్రం డిస్కౌంట్లను ప్రకటిస్తోంది. వేగన్–ఆర్ మోడల్‌పై రూ.30,000 నగదు డిస్కౌంట్‌ను, రూ.35,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌ను అందిస్తోంది. అలాగే సియాజ్ సెడాన్ మోడల్‌పై రూ.30,000 డిస్కౌంట్‌ను, రూ.50,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌ను, ఎర్టిగపై రూ.20,000 డిస్కౌంట్‌ను, రూ45,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌ను ఆఫర్ చేస్తోంది. ఇక హ్యుందాయ్ కంపెనీ గ్రాండ్ఐ10పై రూ.35,000 క్యాష్ డిస్కౌంట్‌ను, అంతేమొత్తంలో ఎక్స్ఛేంజ్ బోనస్‌ను అందిస్తోంది. ఈయాన్ పై రూ.30,000 నగదు డిస్కౌంట్‌తో పాటు రూ.10,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌ను ఆఫర్ చేస్తోంది. ఇలీట్ ఐ20, క్రెటా, వెర్నాలపై ఎలాంటి డిస్కౌంట్లను ఈ కంపెనీ ఆఫర్ చేయడం లేదు. హోండా కూడా భారీ డిస్కౌంట్‌లనే ఇస్తోంది. జాజ్ మోడల్‌పై రూ.30,000 డిస్కౌంట్‌తో పాటు ఒక ఏడాది ఉచిత బీమాను ఆఫర్ చేస్తోంది. ఇక సీఆర్–వీ మోడల్‌పై భారీగా రూ.లక్షన్నర వరకూ డిస్కౌంట్‌నిస్తోంది. వీటికి అదనంగా డీలర్లు కూడా భారీగానే డిస్కౌంట్లను ఇస్తున్నారు.

వృద్ధి 7.3 శాతమే

- 2018–19 ఆర్థిక సంవత్సరంపై ఫిచ్
- 2019–20లో 7.5 శాతం ఉంటుందని అంచనా



న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ రానున్న ఆర్థిక సంవత్సరం (2018–19)లో 7.3 శాతం మేర వృద్ధి చెందుతుందని రేటింగ్ సంస్థ ఫిచ్ పేర్కొంది. తదుపరి ఆర్థిక సంవత్సరం (2019–20)లో ఇది 7.5 శాతానికి పుంజుకుంటుందని అంచనా వెల్లడించింది. మౌలిక రంగంలో పెట్టుబడులు పెరగడం, జీఎస్టీ అమలు వల్ల ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోవడం వల్ల ఇది సాధ్యమవుతుందని వివరించింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ 6.5% వృద్ధి రేటును నమోదు చేస్తుందని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ నివేదికలో ఫిచ్ పేర్కొంది. కేంద్ర గణాంకాల శాఖ అంచనా 6.6% కంటే ఇది తక్కువే. విధానాల కారణంగా వృద్ధి రేటు మందగమనం ముగిసిపోయినందునే ఈ అంచనా వేస్తున్నట్టు తెలిపింది.

నివేదికలోని వివరాలు

- 2017 మధ్య నాటికి నగదు సరఫరా అన్నది డీమోనిటైజేషన్ ముందు నాటికి చేరింది. ఇది క్రమంగా పెరుగుతోంది.
- జీఎస్టీ అమలు వల్ల ఏర్పడిన సమస్యలు క్రమంగా సమసిపోతున్నాయి.
- 2018–19 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య స్థిరీకరణ నిదానంగా ఉంటుంది. ఇది సమీప కాలంలో వృద్ధికి మద్దతుగా నిలుస్తుంది.
- కనీస మద్దతు ధరలు, ఉచిత ఆరోగ్య బీమా, గ్రామీణంగా డిమాండ్‌ను పెంచుతాయి.
- ప్రభుత్వరంగ సంస్థల ద్వారా మౌలిక సదుపాయాలపై ప్రభుత్వవ్యయాలు పెరగనున్నాయి.
- రోడ్ల నిర్మాణం, బ్యాంకుల రీక్యాపిటలైజేషన్ సైతం మధ్య కాలంలో వృద్ధికి మద్దతిస్తాయి.
- ఆహార ధరలు పెరుగుతుండటం ద్రవ్యోల్బణంపై ఒత్తిడిని పెంచుతుంది. అయితే, చమురు ధరల ప్రభావాన్ని ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించడం ద్వారా కళ్లెం వేయనుంది.
- 2018, 2019 సంవత్సరాల్లో ద్రవ్యోల్బణం 5 శాతం కంటే కొంచెం తక్కువగా ఉండొచ్చు.
- వృద్ధి రేటు పుంజుకుంటే వచ్చే ఏడాది ఆర్‌బీఐ రేట్లు పెంచే అవకాశం ఉంది.

అంతర్జాతీయంగా 3 శాతంపైనే

ఇక అంతర్జాతీయంగాను వృద్ధి రేటు ఈ ఏడాది మెరుగ్గా ఉంటుందన్న ఫిచ్, అమెరికా, యూరోజోన్, చైనాల ఆర్థిక వ్యవస్థలు చక్కని వృద్ధిని నమోదు చేస్తాయని పేర్కొంది. 2019 వరకు మూడు శాతానికి పైనే వృద్ధి రేటు ఉంటుందని అంచనా వేసింది.

అవామోలో విప్రో పెట్టుబడులు

న్యూఢిల్లీ: దిగ్గజ ఐటీ కంపెనీ విప్రో అమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కన్వర్జేషనల్ కంప్యూటింగ్ సంస్థ అవామో ఇన్‌కార్పొలో 20.2 లక్షల డాలర్లు ఇన్వెస్ట్ చేసింది. గతంలో ఇన్వెస్ట్ చేసిన నిధులను కూడా కలుపుకుంటే ఈ సంస్థలో తమ పెట్టుబడుల మొత్తం 30.2 లక్షల డాలర్లకు పెరిగాయని విప్రో తెలిపింది. ఈ పెట్టుబడులతో ఈ సంస్థలో తమకు 20 శాతం లోపు వాటా దక్కిందని పేర్కొంది. 2014లో ఆరంభమైన అవామో అమెరికాలోనిలాస్ ఆల్టోస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

లావా ప్రెసిడెంట్‌గా సునీల్ రైనా



మొబైల్స్ తయారీలో ఉన్న లావా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్‌గా సునీల్ రైనా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఆయన చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ఎనిమిదేళ్లుగా కంపెనీలో వివిధ హోదాల్లో పనిచేశారు.

అప్పీ ఫిజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా సల్మాన్ ఖాన్



న్యూఢిల్లీ: బేవరేజ్ దిగ్గజం పార్లే ఆగ్రో తాజాగా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా సల్మాన్ ఖాన్.. పార్లే ఆగ్రోకు చెందిన అప్పీ ఫిజ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. దేశవ్యాప్తంగా మరింత మంది వినియోగదారులకు అప్పీ ఫిజ్‌ను చేరువ చేయాలనే లక్ష్యంతోనే సల్మాన్ ఖాన్‌తో జత కట్టామని పార్లే ఆగ్రో పేర్కొంది. 'దేశీ మార్కెట్‌లో అప్పీ ఫిజ్ ఇప్పటికే తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకుంది. ఇక ఇప్పుడు ఈ భాగస్వామ్యం నేపథ్యంలో సరికొత్త మార్కెటింగ్ వ్యూహాలతో, ప్రచార కార్యక్రమాలతో ప్రజల్లోకి మరింతగా దూసుకెళ్తాం' అని పార్లే ఆగ్రో జాయింట్ ఎండీ, సీఎంవో నదియా చౌహాన్ తెలిపారు. కాగా సల్మాన్ ఖాన్ ఇకముందు అప్పీ ఫిజ్ బ్రాండ్ ప్రచార చిత్రాల్లో కనిపిస్తారు. ఇక పార్లే ఆగ్రోకు ఫ్రూటీ, అప్పీ, ఫ్రూటీ ఫిజ్, అప్పీ ఫిజ్ వంటి పలు బ్రాండ్స్ ఉన్నాయి.

10,400 దిగువకు నిఫ్టీ

బ్యాంక్ షేర్ల పతనం

- బలహీనంగా అంతర్జాతీయ సంకేతాలు
- 150 పాయింట్లు పతనమై 33,686కు సెన్సెక్స్
- 51 పాయింట్ల నష్టంతో 10,360కు నిఫ్టీ



బ్యాంక్ రుణాలకు సంబంధించి మరో రూ.9 కోట్ల కుంభకోణం వెలుగులోకి రావడంతో బ్యాంక్ షేర్లు పతనమయ్యాయి. వాణిజ్య యుద్ధాల భయాలతో ప్రపంచ మార్కెట్లు మిశ్రమంగా ఉండటం కూడా తోడవడంతో గురువారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కీలకమైన 10,400 పాయింట్ల దిగువకు పడిపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 150 పాయింట్లు నష్టపోయి 33,686 పాయింట్ల వద్ద, నిఫ్టీ 51 పాయింట్లు నష్టపోయి 10,360 పాయింట్ల వద్ద ముగిశాయి. బ్యాంక్, ఎఫ్ఎమ్‌సీజీ, ఐటీ షేర్లు నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు లాభాల్లో ఆరంభం కావడంతో నష్టాలు ఒకింత తగ్గినప్పటికీ, చివర్లో అమ్మకాలు మరింతగా పెరగడంతో నష్టాలు కూడా పెరిగాయి.

పీఎన్‌బీలో తాజా రూ.9 కోట్ల స్కామ్..

పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాడీ హౌస్ బ్రాంచ్.. చంద్రి పేపర్స్ అండ్ అల్లైడ్ ప్రోడక్ట్స్‌కు రూ.9 కోట్ల మేర అక్రమంగా రుణాలిచ్చిందంటూ తాజాగా సీబీఐ కేసును నమోదు చేయడంతో బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. భారత్ ఎగుమతి సబ్సిడీ స్కీమ్‌లపై డబ్ల్యూటీఓలో అమెరికా ఫిర్యాదు చేయడం, చైనా ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు చర్యలు తీసుకుంటారన్న వార్తలు (ఈ వార్తలను ఆ తర్వాత అమెరికా ఖండించినప్పటికీ)వాణిజ్య యుద్ధ భయాలను మరింతగా రేకెత్తించాయి. వచ్చే వారమే ఫెడరల్ రిజర్వ్ రేట్లను పెంచే అవకాశాలున్నాయన్న వార్తల కారణంగా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి.

అంతర్జాతీయ సంకేతాలు అంతంతమాత్రంగానే ఉండటంతో మార్కెట్ పతనం కొనసాగుతోందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.3 శాతం వృద్ధిని సాధించగలదన్న ప్రపంచ బ్యాంక్ అంచనాలు కొంత సానుకూలతను చూపాయని, అయితే వాణిజ్య యుద్ధ భయాలు, రానున్న రాష్ట్రాల ఎన్నికలు ఫలితాలు ఎలా ఉంటాయోనన్న సంశయాలు ప్రతికూల ప్రభావం చూపించాయని వివరించారు. అంతర్జాతీయ సంకేతాలు మిశ్రమంగా ఉండటం, దేశీయంగా ఎలాంటి సంకేతాలు లేకపోవడంతో మార్కెట్ ఒడిదుడుకులమయంగా సాగిందని బీఎన్‌పీ పారిబా మ్యూచువల్ ఫండ్ సీనియర్ ఫండ్ మేనేజర్ కార్తీక్‌రాజ్ లక్ష్మణన్ చెప్పారు.

229 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్..

సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది. కొనుగోళ్ల జోరుతో 31 పాయింట్ల లాభంతో 33,866 పాయింట్ల గరిష్ట స్థాయిని తాకింది. బ్యాంక్ షేర్ల పతనం కారణంగా ఈ లాభాలన్నింటినీ కోల్పోయింది. ఒక దశలో 198 పాయింట్ల నష్టంతో 33,637 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. మొత్తం మీద రోజంతా 229 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. ఇక నిఫ్టీ ఒక దశలో 9 పాయింట్లు లాభపడగా, మరో దశలో 65 పాయింట్లు నష్టపోయింది.

ఎమ్ఎమ్‌టీసీ 20 శాతం అప్...

ఈ నెల 19న జరిగే డైరెక్టర్ల బోర్డ్ సమావేశంలో బోనస్ షేర్ల జారీ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందన్న ఎమ్ఎమ్‌టీసీ వెల్లడించడంతో ఎమ్ఎమ్‌టీసీ 20 శాతం ఎగసింది. యస్ బ్యాంక్ 2 శాతం నష్టపోయి రూ. వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా నష్టపోయిన షేర్ ఇదే. రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.7 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్1.6 శాతం, యాక్సిస్ బ్యాంక్ 1.2 శాతం, ఎస్‌బీఐ 1.1 శాతం, ఫెడరల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలు 1.3 శాతం వరకూ నష్టపోయాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	5,282
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	28,327
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	13,35,192
ఎఫ్ఐఐ	-705
డీఐఐ	256

ఫెర్టిలైజర్స్ షేర్ల పరుగు

యూరియా సబ్సిడీని 2020 వరకూ కేంద్రం పొడిగించడంతో ఎరువుల షేర్లు కళకళలాడాయి. ఎరువుల సబ్సిడీకి నేరుగా నగదు బదిలీ విధానాన్ని ఆచరించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ 10 శాతం, నేషనల్ ఫెర్టిలైజర్స్ 5 శాతం, ఆర్‌సీఎఫ్ 4 శాతం, కోరమాండల్ ఇంటర్నేషనల్ 5.3 శాతం, చంబల్ ఫెర్టిలైజర్స్ 2 శాతం చొప్పున లాభపడ్డాయి.

1.30 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయిన భారత్ డైనమిక్స్ ఐపీఓ

న్యూఢిల్లీ: రక్షణ రంగ కంపెనీ భారత్ డైనమిక్స్ ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) 1.30 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయింది. గురువారంతో ముగిసిన ఈ ఐపీఓ ద్వారా ఈ కంపెనీ రూ.960 కోట్లు సమీకరించింది. ఈ ఐపీఓలో భాగంగా కంపెనీ 2.24 కోట్ల షేర్లను జారీ చేయనున్నది. మొత్తం 2.92 కోట్ల షేర్లకు దరఖాస్తులు వచ్చాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కేటాయించిన వాటా 1.5 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించిన వాటా 1.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయ్యాయి. ఈ ఐపీఓ ధరల శ్రేణి రూ.413–428గా ఉంది. ఈ ఐపీఓకు లీడ్ మేనేజర్లుగా ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్, యస్ సెక్యూరిటీస్ వ్యవహరించాయి.

జమ్మూ నుంచి తొలి ఎస్ఎమ్ఈ లిస్టింగ్

ముంబై: ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫార్మ్‌పై జమ్మూ, కశ్మీర్‌కు చెందిన కంపెనీ సర్వేశ్వర్ ఫుడ్స్ లిస్టయింది. ఈ ప్లాట్‌ఫార్మ్‌పై లిస్టైన తొలి జమ్మూ కశ్మీర్ చిన్న, మధ్య తరహా వాణిజ్య సంస్థ (ఎస్ఎమ్ఈ–స్మాల్ అండ్ మీడియమ్ ఎంటర్‌ప్రైజ్) ఇదే. ఎన్ఎస్ఈ ఎమర్జ్‌పై లిస్టైన 128వ కంపెనీ ఇది. ఈ కంపెనీ బ్రాండెడ్, అన్ బ్రాండెడ్ బాస్మతి, ఇతర బియ్యం రకాలను ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేసే వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. సర్వేశ్వర్ ఫుడ్స్ షేర్ ధర ఇష్యూ ధర, రూ.85తో పోల్చితే 18 శాతం నష్టంతో రూ.70 వద్ద ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫార్మ్‌పై లిస్టయింది. ఈ నెల 5–8 మధ్య వచ్చిన ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) ద్వారా ఈ కంపెనీ రూ.55 కోట్లు సమీకరించింది. ఈ ఐపీఓ 1.56 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయింది.

జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఈ కంపెనీ ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫార్మ్‌పై లిస్ట్ కావడం మంచి పరిణామమని ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రవి వారణాశి చెప్పారు. ఎస్ఎమ్ఈలు ఎక్కడ ఉన్నా, మూలధనాన్ని సమీకరించేలా తాము తీసుకున్న మార్కెట్ అభివృద్ధి ప్రయత్నాలకు ఇది మంచి నిదర్శనమని వివరించారు. రానున్న రోజుల్లో రాంచీ, గువాహటి, పట్నాల నుంచి కూడా పలు ఎస్ఎమ్ఈలు లిస్ట్ కానున్నాయని పేర్కొన్నారు. ఇప్పటిదాకా ఎన్ఎస్ఈ ఎమర్జ్‌పై లిస్టైన ఎస్ఎమ్ఈలు రూ.1,800 కోట్ల మేర నిధులు సమీకరించాయని వివరించారు.

ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌పీసీ డివిడెండ్ రూ. 849 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ జల విద్యుదుత్పత్తి సంస్థ, ఎన్‌హెచ్‌పీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వానికి మధ్యంతర డివిడెండ్‌గా రూ.850 కోట్లు చెల్లించింది. ఈ మొత్తానికి సమానమైన పే అవుట్ బ్యాంక్ అడ్వైస్‌ను విద్యుత్ శాఖ సహాయమంత్రి ఆర్.కె. సింగ్‌కు ఎన్‌హెచ్‌పీసీ సీఎమ్‌డీ బలరాజ్ జోషి అందజేశారని కంపెనీ తెలిపింది. ఒక్కో షేర్‌కు రూ.1.12 డివిడెండ్‌ను ఇవ్వాలని గత నెలలోనే డైరెక్టర్ల బోర్డ్ నిర్ణయించిందని పేర్కొంది. మొత్తం ఏడు లక్షల మంది వాటాదారులున్నారని, మొత్తం డివిడెండ్ చెల్లింపులు రూ.1,149 కోట్లని వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలానికి రూ.2,569 కోట్ల నికర లాభం సాధించామని ఎన్‌హెచ్‌పీసీ తెలిపింది.

ఆన్‌లైన్ నియామకాలు పుంజుకుంటున్నాయ్..

ఫిబ్రవరిలో 6 శాతం వృద్ధి: నౌకరీ.కామ్



న్యూఢిల్లీ: ఆన్‌లైన్ నియామకాలు పెరిగాయి. ఫిబ్రవరి నెలలో 6 శాతం వృద్ధి నమోదయ్యింది. నౌకరీ జాబ్ స్పీక్ ఇండెక్స్ ఫిబ్రవరిలో 2,087 వద్ద నిలిచింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇండెక్స్‌లో 6 శాతం వృద్ధి కనిపించింది. 'జాబ్ స్పీక్ ఇండెక్స్‌లో వార్షిక ప్రాతిపదికన 6 శాతం వృద్ధి నమోదయ్యింది. దీనికి నాన్–ఐటీ రంగాలైన అయిల్ అండ్ గ్యాస్, బీఎఫ్ఎస్ఐ, ఇన్సూరెన్స్, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్, కన్‌స్ట్రక్షన్, ఆటోమొబైల్స్ ప్రధాన కారణం' అని నౌకరీ.కామ్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ వి.సురేశ్ తెలిపారు. జాబ్ మార్కెట్‌లో మరికొన్ని నెలలపాటు ఒడిదుడుకులు ఉంటాయని, ఐటీ రంగం ఇంకా ఒత్తిడిలోనే ఉందని పేర్కొన్నారు. నౌకరీ.కామ్ ప్రకారం.. ఆన్‌లైన్ నియామకాలు వార్షిక ప్రాతిపదికన ముంబైలో 12 శాతం, చెన్నైలో 5 శాతం, ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో 1 శాతం పెరిగాయి.

భారత్‌లోకి ట్రెక్ బైస్కిల్



న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన ప్రముఖ సైకిళ్ల తయారీ కంపెనీ 'ట్రెక్ బైస్కిల్' తాజాగా భారత్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. రోడ్, మౌంటెన్, హైబ్రిడ్ విభాగాల్లో పలు రకాల సైకిళ్లను ఆవిష్కరించింది. ఇండియాలో 23 రకాల మోడళ్లను అందుబాటులో ఉంచుతామని, వీటిని ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, ఇండోర్‌లలో డీలర్ల వద్ద కొనుగోలు చేయవచ్చని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ట్రెక్ బైస్కిల్ ఇండియా హెడ్ నవ్‌నీత్ బంక, జర్మన్‌కు చెందిన మాజీ రోడ్ బైస్కిల్ రేసర్, ట్రెక్ బైస్కిల్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ జెన్స్ వోగ్గెట్ ఈ సైకిళ్లను మార్కెట్‌లోకి విడుదల చేశారు.

ఐపీఓకి క్యాప్‌స్టన్

హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ సేవల సంస్థ క్యాప్‌స్టన్ త్వరలోనే ఎన్ఎస్ఈ స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజ్ ద్వారా ఐపీఓకి రానుంది. రూ.21.19 కోట్లు సమీకరించనుంది.

బిగ్'సి'లో శాంసంగ్ గెలాక్సీ ఎస్9, ఎస్9 ప్లస్



ఎలక్ట్రానిక్స్ దిగ్గజ కంపెనీ శాంసంగ్ ఇటీవల ఆవిష్కరించిన గెలాక్సీ ఎస్9, ఎస్9 ప్లస్ స్మార్ట్‌ఫోన్లు తాజాగా మల్టీ బ్రాండ్ మొబైల్స్ రిటైల్ చైన్ బిగ్ 'సి' షోరూమ్‌ల ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కస్టమర్లకు అందుబాటులోకి వచ్చాయి. వీటి ప్రారంభ ధర రూ.57,900. ఈ స్మార్ట్‌ఫోన్స్‌లో ప్రధానంగా డ్యూయెల్ ఎపర్చర్, సూపర్ స్లో–ఎంఒ, డ్యూయెల్ స్టీరియో స్పీకర్స్, డాల్బీ సౌండ్, ఏఆర్ ఇమోజీలు వంటి ఫీచర్లున్నాయి. కాగా కూకట్‌పల్లిలోని షోరూమ్‌లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో బిగ్ 'సి' సీఎండీ ఎం.బాలు చౌదరి, నటి సమంత అక్కినేని, శాంసంగ్ వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ భట్, బిగ్ 'సి' డైరెక్టర్లు స్వప్న కుమార్, బాలాజీ రెడ్డి, గౌతమ్ రెడ్డి ఈ కొత్త మోడళ్లను మార్కెట్‌లోకి విడుదల చేశారు.

బులియన్ రూ.లలో

ముంబై (బుధవారం ధరలు)			
బంగారం (99.9, 10గ్రా)	30,525		
బంగారం (99.5, 10గ్రా)	30,375		
వెండి (కిలో)	38,445		
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	29,000	▼	80
వెండి (కిలో)	– –		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	30,450	▼	80
బంగారం (22 క్యారెట్లు)	29,000	▼	80
వెండి (కిలో)	41,400	▼	200
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	31,400		0
బంగారం (22 క్యారెట్లు)	29,120		0
వెండి (కిలో)	39,800		0
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	31,020		
బంగారం (22 క్యారెట్లు)	29,000		
వెండి (కిలో)	41,500		
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	31,400		
బంగారం (22 క్యారెట్లు)	29,150		
వెండి(కిలో)	39,400		
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	31,360	▼	80
బంగారం (22 క్యారెట్లు)	29,000	▼	80
వెండి (కిలో)	39,400	▼	200

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	61.14 (రాత్రి 11.00కు)	$60.96 (బుధవారం ముగింపు)
బ్రెంట్	64.99 (రాత్రి 11.00కు)	$64.89 (బుధవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 16-3-2018

విశాఖ	325–00
చిత్తూరు	363–00
వరంగల్	332–00
ముంబై	370–00
చెన్నై	370–00
విజయవాడ	317–00
గోదావరి	317–00
నమక్కల్	360–00
15–3–2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	330–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.90
బెంగళూరు	365–00
కోల్‌కతా	355–00
ఢిల్లీ	310–00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	382.15	382.1
AMBUJA CEME	242.3	243.9
ASIAN PAINT	1160.8	1137
AXIS BANK L	529.65	536.15
BAJAJ AUTO	2948.75	2950.55
BAJAJ FINAN	1726.25	1710.1
[illegible]	[illegible]	[illegible]
TITAN COMPA	872.5	865
TORRENT PHA	1279.8	1296.55
A B C D		
3M INDIA LI	20069.85	20116.15
63 MOONS TE	100.65	85.15
8K MILES SO	705.9	704.95
A AND M JUM	65.5	65.55
AARTI DRUGS	565.35	541.5
AARTI INDUS	1166.5	1189.9
AARVI ENCON	76.6	78
[illegible]	[illegible]	[illegible]
BANSAL MULT	102.4	106
BANSWARA SY	104.35	102.65
BASF INDIA	2042.85	2065.8
BATA INDIA	710.95	707.35
BAYER CROPS	4201.3	4137.25
BEARDSELL L	53.9	52.4
BEML LIMITE	1100.3	1103.7
BERGER PAIN	250.05	247.9
BETA DRUGS	148	148.5
BF INVESTME	311.65	306.35
BF UTILITIE	418.7	416.7
BGR ENERGY	110.4	108.5
BHAGERIA IN	290.15	287.7
[illegible]	[illegible]	[illegible]
DHUNSERI IN	383.75	396.4
DHUNSERI PE	145.7	143.35
DHUNSERI TE	301.9	296.3
DIC INDIA L	488.15	483
DILIP BUILD	957.65	960.35
DISH TV IND	69.35	71.45
DISHMAN CAR	321.7	316.2
DIXON TECHN	3469.8	3514.65
DOLLAR INDU	429.55	430.05
DOLPHIN OFF	85.95	84.75
DONEAR IND.	54.4	52
[illegible]	[illegible]	[illegible]
GSS INFOTEC	52.65	52.15
GTPL HATHWA	144.15	143.65
GUFIC BIOSC	115.25	108.45
GUJ IND POW	105.15	106.2
GUJ NAR VAL	435.9	426.05
GUJ STATE F	126.3	124.15
GUJ. APOLLO	211.9	213.05
GUJARAT ALK	709.4	703.1
GUJARAT AMB	269.75	253.8
GUJARAT FLU	779.3	778.85
GUJARAT GAS	850.7	838.2
[illegible]	[illegible]	[illegible]
JAIN DVR EQ	67.4	67.05
JAIN IRRIGA	112.3	110.95
JAMNA AUTO	79.6	76.85
JASH ENGINE	153.9	153
JAY BHARAT	444.65	445.4
JAYANT AGRO	332.85	333.35
JAYSHREE TE	96.25	96.35
JBF INDUSTR	145.65	145.3
JBM AUTO LI	436.55	431.4
JET AIRWAYS	721.9	714
JET KNITWEA	100	100
[illegible]	[illegible]	[illegible]
MAHARASHTRA	2259.45	2288.5
MAHESHWARI	178.05	180
MAHINDRA CI	221.95	222.2
MAHINDRA HO	290.1	293
MAHINDRA LI	445.65	438
MAHINDRA LO	518.25	496.45
MAITHAN ALL	859.75	841.75
MAJESCO LIM	478	454.2
MAN INDUSTR	131.3	128
MAN INFRA L	56.1	55.85
MANAKSIA LT	51.75	50.95
[illegible]	107.8	105.35
[illegible]	[illegible]	[illegible]
PARAG MILK	277.65	276.55
PASHUPATI C	74.9	72.9
PATEL ENGIN	70.65	67.5
PATEL INT.	63.3	61.5
PC JEWELLER	366.1	366.85
PDS MULTINA	296	298.1
PEARL GLOBA	114.9	118.3
PENNAR ENG	84	84
PENNAR INDU	55.5	55.75
PERSISTENT	844.35	840.1
PETRON ENGG	96.3	95.5
PFIZER LTD	2176.75	2197.15
[illegible]	[illegible]	[illegible]
SASTASUNDAR	102.05	102.7
SATIN CREDI	393.2	397.65
SAVITA OIL	1403.15	1389.45
SBI LIFE IN	675	674.15
SCHAEFFLER	5399.4	5470.45
SCHNEIDER E	117.3	117.1
SEAMEC LIMI	186.1	185.5
SECUR CREDE	182	175.9
SECURITY IN	1055.05	1064.35
SELAN EXPLO	193.55	191.55
SEQUENT SCI	89.55	83.95
SESHASAYEE	889.55	862.1
[illegible]	[illegible]	[illegible]
TCI EXPRESS	468.05	469.35
TCPL PACKAG	603.6	605.15
TD POWER SY	210	209.3
TEAMLEASE S	2085.8	2051.25
TECHNO ELT	340.8	343.85
TECHNOCRAFT	535.95	537.55
TECHNOFAB E	218	216.45
TEJAS NETWO	354.5	344.75
TEXMACO INF	61.5	59
TEXMACO RAI	89.15	90.05
THANGAMAYIL	524.05	519.1
THE BYKE HO	160	160.35
THE GE SHPG	357.4	359.75
[illegible]	[illegible]	[illegible]

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

[illegible]	[illegible]	[illegible]

బీఎస్ఈలో ఎస్ఎమ్ఈ షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
[illegible]	[illegible]	[illegible]

సాక్షి స్పోర్ట్స్
శుక్రవారం 16-3-2018



అథ్లెట్ సంజీవని జాదవ్‌కు కాంస్యం

ఆసియా క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు రెండు కాంస్య పతకాలు లభించాయి. చైనాలో జరుగుతున్న ఈ పోటీల్లో మహిళల 8 కిలోమీటర్ల రేసులో భారత అథ్లెట్ సంజీవని జాదవ్ మూడో స్థానంలో నిలిచింది. మహారాష్ట్రకు చెందిన 20 ఏళ్ల సంజీవని 28 నిమిషాల 19 సెకన్లలో గమ్యానికి చేరి కాంస్య పతకం దక్కించుకుంది. టీమ్ విభాగంలో సంజీవని, స్వాతి, జుమా ఖాతున్, లలితా బబర్‌లతో కూడిన భారత బృందం కాంస్యం సాధించింది.



సింధు... మళ్లీ శ్రమించి

బర్మింగ్‌హామ్: ఎంతోకాలంగా భారత మహిళా క్రీడాకారిణులకు అందని ద్రాక్షగా ఉన్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ టైటిల్‌ను సాధించే దిశగా తెలుగు తేజం పీవీ సింధు మరో అడుగు వేసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో వరుసగా రెండో ఏడాది ఈ హైదరాబాద్ అమ్మాయి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రపంచ మూడో ర్యాంకర్ సింధు 21–13, 13–21, 21–18తో ప్రపంచ 11వ ర్యాంకర్ నిచావోన్ జిందాపోల్ (థాయ్‌లాండ్)పై కష్టపడి గెలిచింది. 67 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు ఆటతీరులో నిలకడ లోపించింది. అయితే కీలక దశలో తన అనుభవాన్నంతా రంగరించి పోరాడి విజయాన్ని దక్కించుకుంది. నిర్ణాయక మూడో గేమ్‌లో ఒకదశలో సింధు 12–16తో నాలుగు పాయింట్లు వెనుకబడింది. కానీ కళ్లు చెదిరే స్మాష్‌లతో విరుచుకుపడి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి 17–16తో ఆధిక్యంలోకి వచ్చింది. ఈ దశలో జిందాపోల్ రెండు పాయింట్లు నెగ్గి 18–17తో ముందంజ వేసింది. కానీ సంయమనం కోల్పోకుండా ఆడిన సింధు ఈసారి వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 21–18తో మూడో గేమ్‌తోపాటు మ్యాచ్‌ను దక్కించుకుంది. పోర్న్‌పవీ చోచువోంగ్ (థాయ్‌లాండ్)తో బుధవారం జరిగిన తొలి రౌండ్‌లోనూ సింధు మూడు గేముల్లో గెలిచింది. శుక్రవారం జరిగే క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ చాంపియన్ నొజోమి ఒకుహారా (జపాన్)తో సింధు తలపడుతుంది.

బుధవారం ఆలస్యంగా ముగిసిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ (భారత్) 9–21, 21–18, 21–18తో ఎనిమిదో సీడ్ చౌ తియెన్ చెన్ (చైనీస్ తైపీ)పై సంచలన విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) ద్వయం 21–19, 21–18తో యుగో కొబయాషి-హోకి టకురో (జపాన్) జంటను ఓడించింది.

రెండో స్థానానికి శ్రీకాంత్

గురువారం విడుదలైన ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య తాజా ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ శ్రీకాంత్ రెండోసారి కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ రెండో స్థానానికి చేరుకున్నాడు. గతవారం మూడో స్థానంలో నిలిచిన శ్రీకాంత్ ఈసారి ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. గత నవంబర్‌లో తొలిసారి రెండో ర్యాంక్ చేరిన శ్రీకాంత్ ఆల్ ఇంగ్లండ్ ఓపెన్‌లో విజేతగా నిలిస్తే ప్రపంచ నంబర్‌వన్ అవుతాడు. భారత్‌కే చెందిన సాయిప్రణీత్ రెండు స్థానాలు పురోగతి సాధించి 12వ ర్యాంక్‌కు చేరాడు. మహిళల సింగిల్స్‌లో సింధు మూడో ర్యాంక్‌లో, సైనా 12వ ర్యాంక్‌లో ఉన్నారు.



పాక్‌తో భారత్ తొలి పోరు

హాకీ చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్ తరహాలోనే ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీలోనూ భారత పురుషుల హాకీ జట్టు తమ తొలి మ్యాచ్‌ను చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో ఆడనుంది. జూన్ 23 నుంచి జూలై 1 వరకు నెదర్లాండ్స్‌లోని బ్రెడా నగరంలో ఈ టోర్నమెంట్ జరగనుంది. భారత్, పాకిస్తాన్‌లతోపాటు నెదర్లాండ్స్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెల్జియం జట్లు టోర్నీలో పోటీపడుతున్నాయి. జూన్ 23న పాకిస్తాన్‌తో తొలి లీగ్ మ్యాచ్ ఆడనున్న భారత్... ఆ తర్వాత 24న అర్జెంటీనాతో... 27న ఆస్ట్రేలియాతో... 28న బెల్జియంతో... 30న నెదర్లాండ్స్‌తో తలపడుతుంది.

కోహ్లిపై వ్యాసం వ్రాయుము

పదో తరగతి పరీక్షల్లో ప్రశ్న



కోల్‌కతా: విరాట్ కోహ్లి గురించి క్రికెట్ వీరాభిమానులకే కాదు మామూలు కుర్రాళ్లకు కూడా కొత్తగా చెప్పాల్సిన పని లేదు. క్రికెట్‌ను విపరీతంగా అభిమానించే మన దేశంలో పాఠశాల విద్యార్థులకు కూడా అతని స్కోర్లు, రికార్డులు చర్వితచరణం. అలాంటిది కోహ్లి గురించి వ్యాసం రాయమంటూ పరీక్షలో అడిగితే వారు ఊరుకుంటారా! పేపర్‌పై పరుగులకంటే వేగంగా పెన్ను కదిలించి తమ అభిమానాన్నంతా ప్రదర్శిస్తూ అలవోకగా అక్షరాలు అచ్చు వేసేశారు. బెంగాల్ రాష్ట్ర పదో తరగతి వార్షిక పరీక్షల ఇంగ్లిష్ పేపర్లో ఈ ప్రశ్నను అడిగారు. తప్పనిసరిగా సమాధానం ఇవ్వాల్సిన పది మార్కుల ప్రశ్నగా ఇది వచ్చింది. కోహ్లిపై వ్యాసం రాయమంటూ ప్రశ్న రావడం తమను ఆశ్చర్యపరిచిందని... అయితే తమకు అంతా తెలుసు కాబట్టి దీనికి సమాధానం చాలా బాగా రాశామంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం విశేషం.

విండీస్‌కు అఫ్గానిస్తాన్ షాక్

ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీ



రెహ్మత్ షా

హరారే: ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీ సూపర్ సిక్స్ తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో జరిగిన పోటీలో అఫ్గానిస్తాన్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. లీగ్ దశలో కేవలం ఒక్క విజయంతో సూపర్ సిక్స్‌కు అర్హత సాధించిన అఫ్గాన్ ఈ మ్యాచ్‌లో సమష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. తొలుత విండీస్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసింది. హోప్ (43), శామ్యూల్స్ (36; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించగా... గేల్ (1) సహా మిగతావారు విఫలమయ్యారు. ప్రత్యర్థి బౌలర్లలో 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ముజీబుర్ రహమాన్ 3, నబీ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం బరిలో దిగిన అఫ్గాన్ 47.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసి గెలిచింది. రెహ్మత్ షా (68; 5 ఫోర్లు, 1 సిక్స్), నబీ (31; 2 ఫోర్లు) రాణించారు. విండీస్ బౌలర్లలో హోల్డర్ 3, పాల్ 2 వికెట్లు పడగొట్టారు. మరో మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో యూఏఈపై గెలుపొందింది. నేడు జింబాబ్వే, ఐర్లాండ్‌ల మధ్య సూపర్ సిక్స్ మ్యాచ్ జరుగనుంది.

తొలిసారి నేపాల్‌కు వన్డే హోదా...

మరోవైపు ఇదే టోర్నీ ప్లే ఆఫ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో నేపాల్ 6 వికెట్ల తేడాతో పపువా న్యూ గినియాపై గెలుపొందింది. ఈ విజయం ద్వారా నేపాల్ తొలిసారి వన్డే హోదా సాధించింది. అంతకుముందు పపువా న్యూ గినియాకు ఉన్న వన్డే హోదా ఈ ఓటమితో నేపాల్‌కు దక్కింది.



నాలుగు పదుల కుర్రాడు!

ఇరానీ కప్ మ్యాచ్‌లో వసీం జాఫర్ డబుల్ సెంచరీ పూర్తి చేసుకోగానే అందరికంటే ముందుగా 18 ఏళ్ల ముంబైకర్ పృథ్వీ షా చప్పట్లతో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. జాఫర్ 18 ఏళ్ల వయసులో ముంబై తరఫున తన రెండో మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించి అందరి దృష్టిని ఆకట్టుకున్నప్పుడు పృథ్వీ ఇంకా పుట్టనే లేదు... అతను తొలి టెస్టు ఆడే సమయానికి పృథ్వీకి 3 నెలలు మాత్రమే! భారత క్రికెట్ అడ్డాలాంటి ముంబై నుంచి వచ్చిన ఈ ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఒక తరంలాంటి అంతరం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో వసీం జాఫర్ ఇప్పుడు ఆడుతున్న తీరు చూస్తుంటే 22 ఏళ్ల క్రితం అతను తొలి మ్యాచ్ ఆడాడని, ప్రస్తుతం అతని వయసు 40 ఏళ్లంటే నమ్మడం కష్టం.

దేశవాళీ క్రికెట్ దిగ్గజం అసాధారణ ప్రదర్శన

రికార్డులతో చెలరేగుతున్న వసీం జాఫర్

సాక్షి క్రీడావిభాగం

భారత్ తరఫున ఎనిమిదేళ్ల వ్యవధిలో వసీం జాఫర్ 31 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 34.10 సగటుతో 1,944 పరుగులు చేశాడు. వాటిలో 5 సెంచరీలు (2 డబుల్ సెంచరీలు), 11 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇదేమీ పేలవమైన రికార్డు కాదు. కానీ 2008 తర్వాత అతనికి మళ్లీ టీమిండియా అవకాశమే దక్కలేదు. ఆ తర్వాత కూడా రంజీ ట్రోఫీలో టన్నుల కొద్దీ పరుగులు సాధించినా... అప్పటికే సెహ్వాగ్, గంభీర్ జోడీ నిలదొక్కుకోవడంతో జాఫర్‌కు నిరాశ తప్పలేదు. కానీ అతను మాత్రం దేశవాళీలో భారీగా పరుగులు చేస్తూ పోయాడు. స్కూల్ క్రికెట్‌లో 400 పరుగుల స్కోరు సాధించినప్పటి నుంచి సుదీర్ఘ ఇన్నింగ్స్‌లు ఆడటం అలవాటుగా మార్చుకున్న జాఫర్... ఇప్పటికీ అదే జోరు కొనసాగిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు (10,665) చేసిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్న తర్వాత కూడా అతని పరుగుల దాహం తగ్గలేదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 50కు పైగా సెంచరీలు సాధించిన ఎనిమిది మంది భారత బ్యాట్స్‌మెన్‌లో జాఫర్ కూడా ఒకడు. ఎనిమిది సార్లు రంజీ చాంపియన్‌గా నిలిచిన జట్టులో భాగమై, వాటిలో రెండు సార్లు కెప్టెన్‌గా కూడా ఉన్న జాఫర్ కెరీర్ మూడేళ్ల క్రితం మరో మలుపు తిరిగింది. వేర్వేరు కారణాలతో అతను సొంత టీమ్ ముంబై నుంచి విదర్భకు మారాడు. తొలి రెండు సీజన్లు విదర్భ అంతంత మాత్రం ప్రదర్శనే కనబర్చింది. అయితే ఈసారి జాఫర్ సీనియర్ ఆటగాడిగా, మెంటార్‌గా తన బాధ్యతను మరింత సమర్థంగా నిర్వర్తించాడు. తను అనుభవాన్నంతా రంగరించి కుర్రాళ్లకు మార్గనిర్దేశనం చేశాడు. తాను కూడా 54.09 సగటుతో 595 పరుగులు చేసి విదర్భ తొలిసారి చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా రెస్టాఫ్ ఇండియాతో అతని ఇన్నింగ్స్‌పై మాజీ సహచరులు గంగూలీ, లక్ష్మణ్‌లతో సహా అనేక మంది ఆటగాళ్లు అతనిపై ప్రశంసలు కురిపించారు. దాదాపు 200 ఏళ్ల చరిత్ర ఉన్న ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఐదుగురు మాత్రమే 40 ఏళ్లు దాటిన తర్వాత ట్రిపుల్ సెంచరీ నమోదు చేయగలిగారు. జాఫర్ దానికి మరో 15 పరుగుల దూరంలో మాత్రమే ఉన్నాడు. ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్న అతనికి దీనిని అందుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు.

జాఫర్ 285 బ్యాటింగ్

విదర్భ 598/3 • రెస్టాఫ్ ఇండియాతో ఇరానీ కప్ మ్యాచ్



గణేశ్ సతీశ్

నాగ్‌పూర్: ఇరానీ కప్ మ్యాచ్‌లో రెండో రోజు కూడా వెటరన్ బ్యాట్స్‌మన్ వసీం జాఫర్ జోరు కొనసాగింది. జాఫర్ (425 బంతుల్లో 285 బ్యాటింగ్; 34 ఫోర్లు, 1 సిక్స్) అద్భుత డబుల్ సెంచరీతో రెస్టాఫ్ ఇండియాతో జరుగుతున్న ఇరానీ కప్ మ్యాచ్‌లో గురువారం ఆట ముగిసేసరికి విదర్భ 3 వికెట్ల నష్టానికి 588 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ గణేశ్ సతీశ్ (280 బంతుల్లో 120; 10 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా శతకం పూర్తి చేసుకున్నాడు. బ్యాటింగ్‌కు స్వర్గధామంలాంటి పిచ్‌పై తొలి రోజు 2 వికెట్లు తీసిన రెస్టాఫ్ ఇండియా రెండో రోజు కూడా 90 ఓవర్ల పాటు శ్రమించినా ఒక వికెట్ మాత్రమే పడగొట్టగలిగింది. ప్రస్తుతం జాఫర్‌తో పాటు అపూర్వ్ వాంఖడే (44 బ్యాటింగ్) క్రీజ్‌లో ఉన్నాడు.

ఓవర్‌నైట్ స్కోరు 289/2తో విదర్భ రెండో రోజు ఆట ప్రారంభించింది. ఆరంభంలో రెస్టాఫ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో తొలి తొమ్మిది ఓవర్లలో ఎనిమిది పరుగులు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత బౌలర్లు పూర్తిగా చేతులెత్తేయడంతో జాఫర్, సతీశ్ అలవోకగా పరుగులు సాధించారు. అశ్విన్ కొన్ని సార్లు వీరిద్దరిపై ఒత్తిడి పెంచగలిగినా వికెట్ మాత్రం దక్కలేదు. లంచ్ సమయానికి విదర్భ స్కోరు 407/2 కాగా...టీ విరామానికి అది 504కు చేరింది. ఈ క్రమంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో జాఫర్ ఎనిమిదో డబుల్ సెంచరీని పూర్తి చేసుకోగా... సతీశ్ 12వ శతకం సాధించాడు. ఎట్టకేలకు మూడో సెషన్‌లో ఎక్కువ ఎత్తులో దూసుకొచ్చిన బంతిని ఆడబోయి సతీశ్ వికెట్ కీపర్ భరత్‌కు క్యాచ్ ఇవ్వడంతో 289 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెర పడింది. అనంతరం 250 పరుగుల మైలురాయిని కూడా దాటిన జాఫర్ ఇరానీ కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన మురళీ విజయ్ (266) రికార్డును కూడా అధిగమించాడు.

1 — *ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 40 ఏళ్ల వయసులో ఒకే ఇన్నింగ్స్‌లో 250 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ, ఆసియా క్రికెటర్ జాఫర్.*

6 — *ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో వసీం జాఫర్ 18 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. సునీల్ గావస్కర్, సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, విజయ్ హజారే తర్వాత ఈ ఘనత సాధించిన ఆరో భారత ఆటగాడిగా నిలిచాడు.*

భారత్ ఫైనల్ ప్రత్యర్థి ఎవరో?

నేడు లంక, బంగ్లా చివరి లీగ్ మ్యాచ్

కొలంబో: ముక్కోణపు టి20 టోర్నమెంట్‌లో చివరి లీగ్ మ్యాచ్‌కు ఎప్పుడో కాని ప్రాధాన్యం ఉండదు. 'నిదహస్ ట్రోఫీ'లో శుక్రవారం శ్రీలంక, బంగ్లాదేశ్ ఆఖరి లీగ్ మ్యాచ్ మాత్రం ఆసక్తికరంగా మారింది. మూడు విజయాలతో భారత్ ఫైనల్‌కు చేరిపోవడం, మిగతా రెండు జట్ల ఖాతాలో ఒక్కొక్క గెలుపే ఉండటంతో ఈ పోరు 'సెమీ ఫైనల్' తరహాగా మారింది. దీంతో ఈసారి పైచేయి ఆతిథ్య శ్రీలంకదా? ఇప్పటికే ఒకసారి ఆ జట్టును ఓడించిన బంగ్లాదేశ్‌దా..? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ మ్యాచ్ విజేత ఆదివారం జరిగే తుది సమరంలో టీమిండియాను ఎదుర్కోనుంది. ఆడుతున్నది స్వదేశంలో, పైగా స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న టోర్నీ. ఈ కారణాల రీత్యా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో లంకపైనే ఎక్కువ ఒత్తిడి ఉంటుంది.

రాత్రి గం.7 నుంచి డి స్పోర్ట్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఫెడరర్ ఫటాఫట్!

- సీజన్‌లో వరుసగా 15వ విజయం
- ఇండియన్ వెల్స్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశం

కాలిఫోర్నియా: కొత్త సీజన్‌లో తన విజయపరంపర కొనసాగిస్తూ స్విట్జర్లాండ్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెడరర్ ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ఫెడరర్ 7–5, 6–4తో జెరెమీ చార్డీ (ఫ్రాన్స్)పై గెలుపొందాడు. 36 ఏళ్ల ఫెడరర్‌కు ఈ ఏడాది వరుసగా 15వ విజయం కావడం విశేషం. 2006 తర్వాత ఓ సీజన్‌లో ఫెడరర్ వరుసగా 15 విజయాలు సాధించడం ఇదే తొలిసారి. 2006లో ఫెడరర్ వరుసగా 16 మ్యాచ్‌ల్లో గెలుపొందాడు. క్వార్టర్ ఫైనల్లో 30వ సీడ్ హైయాన్ చుంగ్ (దక్షిణ కొరియా)తో ఫెడరర్ ఆడనున్నాడు. ప్రపంచ 100వ ర్యాంకర్ జెరెమీ చార్డీతో 82 నిమిషాలపాటు జరిగిన



మ్యాచ్‌లో ఫెడరర్ వరుస సెట్‌లలో ఒక్కోసారి సర్వీస్ బ్రేక్ చేశాడు. కేవలం రెండు ఏస్‌లు సంధించిన అతను ఒక్క డబుల్ ఫాల్ట్ కూడా చేయలేదు. ఫెడరర్ చేసిన 25 తొలి సర్వీస్‌లలో పాయింట్లు పొందడం విశేషం. 'సీజన్ గొప్పగా సాగుతోంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో, రోటర్‌డామ్ ఓపెన్‌లో టైటిల్స్ గెలిచాను. ఈ టోర్నీలో ఇప్పటికే మూడు మ్యాచ్‌ల్లో నెగ్గాను. అంతా సాఫీగా సాగిపోతున్నందుకు ఆనందంగా ఉన్నాను' అని రికార్డుస్థాయిలో ఆరోసారి ఈ టైటిల్‌పై గురి పెట్టిన ఫెడరర్ వ్యాఖ్యానించాడు.

బోర్డు ఆఫీస్ బేరర్ల అధికారాలకు కత్తెర

క్రికెట్ పరిపాలకుల కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), సుప్రీంకోర్టు నియమిత క్రికెట్ పరిపాలకుల కమిటీ (సీఓఏ) మధ్య మరో వివాదం. మాజీ 'కాగ్' వినోద్ రాయ్ ఆధ్వర్యంలోని సీఓఏ... బీసీసీఐ తాత్కాలిక అధ్యక్ష, కార్యదర్శులు సీకే ఖన్నా, అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరిల నిర్ణయాధికారాలపై కత్తెర వేసింది. ఇప్పటికే సుప్రీంకోర్టుకు గత వారం సమర్పించిన ఏడో స్థాయీ నివేదికలో వీరి గురించి ప్రస్తావించని సీఓఏ... తాజాగా జస్టిస్ లోధా కమిటీ సిఫార్సుల అమలు విషయమై కేసుల్లో న్యాయ సాయం పొందేందుకు బోర్డు అధికారులు ఇకపై బీసీసీఐ నిధులను వినియోగించుకోకుండా కూడా ఆదేశాలిచ్చింది. అధికారులు ప్రయాణ, నివాస భత్యాలకు సైతం తమ అనుమతి కోరాలని స్పష్టం చేసింది. నెలలో 25 రోజుల పాటు విమాన ప్రయాణాల్లో ఉంటూ స్టార్ హోటళ్లలో బస చేసే అమితాబ్ చౌదరిపైనే ఈ నిర్ణయం ఎక్కువ ప్రభావం చూపనుంది. 'అన్ని కాంట్రాక్టులు, నియామకాలపై బీసీసీఐ తరఫున బోర్డు తాత్కాలిక కార్యదర్శి సంతకం చేయొచ్చు. అయితే... సీఓఏ అంగీకరించిన వీటిపై నిర్ణీత గడువు ఐదు రోజుల్లోగా కార్యదర్శి స్పందించకుంటే సీఈవో ఆమోదంతో ముందుకెళ్తాం. ఆ నిర్ణయాలే అమలవుతాయి. ఉద్యోగులు, లబ్ధిదారులు, సర్వీస్ ప్రొవైడర్ల విషయంలో పరిపాలకుల కమిటీకి సంబంధించిన చర్చలు, సమాచారం తదితరాలన్నీ గోప్యంగా ఉంచాలి. వెల్లడించాల్సి వచ్చినా లిఖితపూర్వక అనుమతి పొందాలి' అని సీఓఏ తమ ఆదేశాల్లో పేర్కొంది. వీటిపై బీసీసీఐ అధికారి ఒకరు తీవ్రంగా మండిపడ్డారు. 'పాలనా వ్యవహారాలకు సంబంధించిన నియమాలను సీఓఏ పక్కకుపెట్టాలని చూస్తోంది. అందుకే బీసీసీఐ అధికారాలను లాగేసుకుంది. ఇటీవల క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టుల ఖరారు సందర్భంగా కూడా మమ్మల్ని పరిగణనలోకి తీసుకోలేదు. ప్రజలు గుడ్డిగా సంతకాలు పెట్టి అనుసరించాలని భావిస్తోంది. నిర్ణయాలు తీసుకునే ముందు అనుమతి కోరాలని



వినోద్ రాయ్

షరతు విధించడం జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా వెంకటేశ్ ప్రసాద్ స్థానంలో మరొకరిని నియమించాలన్న సీకే ఖన్నా ఆలోచనను అడ్డుకోవడమే దీని ఉద్దేశంగా కనిపిస్తోంది' అని ఆ అధికారి మండిపడ్డారు.

సిరీస్ చేజారింది

రెండో వన్డేలోనూ భారత మహిళల ఓటమి

వడోదర: తొలుత బౌలింగ్‌లో... ఆ తర్వాత బ్యాటింగ్‌లో వైఫల్యం కారణంగా ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత మహిళల జట్టు 60 పరుగుల తేడాతో ఓడిపోయింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 0–2తో కోల్పోయింది. తొలుత ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేయగా... మిథాలీ బృందం 49.2 ఓవర్లలో 227 పరుగులకే ఆలౌటై ఓటమి మూటగట్టుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' బోల్టన్ (84; 12 ఫోర్లు), పెర్రీ (70 నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), మూనీ (56; 9 ఫోర్లు) చెలరేగడంతో భారీ స్కోరు చేయగలిగింది. భారత బౌలర్లలో శిఖా 3, పూనమ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు పూనమ్ (27; 2 ఫోర్లు), స్మృతి మంధాన (67; 12 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభం అందించారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 88 పరుగులు జోడించారు. అనంతరం దీప్తి శర్మ (45 బంతుల్లో 26; 1 ఫోర్) నెమ్మదిగా ఆడటంతో... సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోయింది. వచ్చి రాగానే మూడు బౌండరీలు బాదిన



కెప్టెన్ మిథాలీ (15) కూడా త్వరగానే పెవిలియన్ చేరింది. ఆ తర్వాత నాలుగు పరుగుల వ్యవధిలో హిట్టర్లు హర్మన్‌ప్రీత్ (17; 2 ఫోర్లు), వేద కృష్ణమూర్తి (2) వెనుదిరగడంతో భారత్ ఓటమి ఖరారైంది. ఆఖర్లో పూజ వస్త్రకర్ (30; 2 ఫోర్లు, 1సిక్స్) పోరాడటంతో భారత్ 200 మార్కు దాటగలిగింది.

'కామన్వెల్త్' స్వర్ణం సాధిస్తా: సరిత



న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధిస్తాననే నమ్మకముందని భారత బాక్సర్ సరితా దేవి ఆశాభావం వ్యక్తం చేసింది. గోల్డ్‌కోస్ట్‌లో జరిగే ఈ టోర్నీలో విజేతగా నిలిచేందుకు 100 శాతం కృషి చేస్తానని ఆమె చెప్పింది. పెరిగిన పోటీకి తగినట్లుగా సంసిద్ధం అవుతున్నానని ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం నెగ్గిన సరితా దేవి తెలిపింది. 'ప్రాక్టీస్ చాలా బాగా జరుగుతోంది. కామన్వెల్త్‌లో విజేతగా నిలవడమే నా లక్ష్యం. బరిలో దిగిన తర్వాత ప్రతీ ప్రత్యర్థిని ఓడించడంపైనే దృష్టి పెడతా. కానీ ఆటలో గెలుపోటములు సహజం. గతంతో పోలిస్తే మన పరిస్థితి చాలా మెరుగైంది. ఇప్పుడు నాణ్యమైన కోచ్‌లతో పాటు, అంతర్జాతీయ అనుభవం కూడా పెరిగింది. భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్‌ఐ) నుంచి లభిస్తోన్న ప్రోత్సాహం మరువలేనిది. పురుషులతో సమానంగా మహిళల బాక్సింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు' అని పేర్కొంది. మాజీ ప్రపంచ చాంపియన్ అయిన సరిత 60 కేజీల వెయిట్ విభాగంలో ఇటీవలే జరిగిన ఇండియన్ ఓపెన్‌లో రజతాన్ని సాధించింది.

భారత్ @ 99

న్యూఢిల్లీ: భారత ఫుట్‌బాల్ జట్టు ఈ ఏడాది తొలిసారి టాప్–100లో చోటు దక్కించుకుంది. 'ఫిఫా' గురువారం విడుదల చేసిన ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ 99వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని భారత జట్టు 339 పాయింట్లతో మూడు స్థానాలు మెరుగుపరుచుకొని లిబియాతో కలిసి సంయుక్తంగా 99వ స్థానంలో నిలిచింది. జర్మనీ అగ్రస్థానంలో ఉండగా... బ్రెజిల్, పోర్చుగల్, అర్జెంటీనా, బెల్జియం ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గతేడాది మూడుసార్లు 100లోపు ర్యాంక్‌లోకి వెళ్లిన భారత్ చివరకు 105తో ఏడాదిని ముగించింది. ఫుట్‌బాల్ చరిత్రలో 94వ స్థానంలో (1996లో) నిలవడమే భారత్‌కు అత్యుత్తమం.


● అల్లు అర్జున్

అసలు కహానీ ఏంటి?

స్కూల్‌కి వెళ్తున్న పిల్లలు, ఆఫీసులకు పరిగెడుతున్న పెద్దలు.. ఇలా ఎవరి పనుల్లో వాళ్లు హడావిడిగా ఉన్న జనాలతో ఆ ఏరియా అంతా సందడిగా ఉంది. కానీ కొద్ది నిమిషాల్లోనే ఆ ఏరియా అంతా గందరగోళంగా తయారైంది. జనాలందరూ భయంతో వణికిపోయారు. కర్ఫ్యూ విధించారు. దీనంతటికీ కారణం అక్కడ బాంబ్ బ్లాస్ట్ జరగడమే. అప్పుడే అక్కడికి ఎంట్రీ ఇచ్చాడు సూర్య. పరిస్థితులను చూసి రగిలిపోయాడు. అప్పుడు సూర్య ఏం చేశాడు? బాంబ్ బ్లాస్ట్ వెనక ఉన్న కహానీ ఏంటి? అన్న విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా'. ఈ సినిమాలో ఉన్న హైలైట్ సీన్స్‌లో ఈ బాంబ్ బ్లాస్ట్ సీన్ ఒకటి అని సమాచారం. ఇందులో అనూ ఇమ్మాన్యుయేల్ కథానాయిక. ఈ చిత్రంలో సోల్జర్ సూర్య పాత్రలో అల్లు అర్జున్ నటిస్తున్నారు. కె.నాగబాబు సమర్పణలో రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్నారు. 'బన్నీ' వాసు సహ నిర్మాత. ఈ చిత్రాన్ని మేలో రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

అప్పుడు సిగ్గుగా అనిపించింది

- సుకుమార్


● రామ్‌చరణ్

''నేను దాదాపు 28ఏళ్లు పల్లెటూర్లోనే పెరగడంతో పల్లెతో మంచి అనుబంధం ఏర్పడింది. 'రంగస్థలం' సినిమా చేయడం వల్ల నా అనుబంధాన్ని మళ్లీ వెతుక్కున్నట్లు అయ్యింది'' అని దర్శకుడు సుకుమార్ అన్నారు. రామ్‌చరణ్, సమంత జంటగా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్, యలమంచిలి రవిశంకర్, సి.వి.ఎం (మోహన్) నిర్మించిన 'రంగస్థలం' ఈ నెల 30న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ– ''ఇప్పటికే కొన్ని పాటలు రిలీజ్ చేయగా, మిగిలిన పాటలను నేరుగా మార్కెట్లోకి విడుదల చేశాం. 1980 నేపథ్యంలో సాగే ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. ఆర్ట్ డైరెక్టర్ రామకృష్ణ, మోనికగారు 1980 బ్యాక్‌డ్రాప్‌లో సెట్‌ను చక్కగా వేయడంతో నేను పెద్దగా కష్టపడలేదు. చంద్రబోస్‌గారు ప్రతి సాంగ్‌ను 10–15 నిమిషాల్లో రాసిచ్చేశారు. పాట రాసిన వెంటనే దేవిశ్రీప్రసాద్ ట్యూన్స్ కంపోజ్ చేశారు. '1 నేనొక్కడినే, నాన్నకు ప్రేమతో' చేస్తున్న టైమ్‌లో నేను అమెరికా వెళ్లినప్పుడు ఒకాయన వచ్చి 'మీరు అర్బన్ బ్యాక్‌డ్రాప్ సినిమాలు చక్కగా చేశారు. మన సంస్కృతిలో సినిమాలు ఎప్పుడు చేస్తారు'? అని అడిగినప్పుడు నాకే సిగ్గుగా అనిపించింది. ఇలాంటి సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటుంటే ఇప్పటికి కుదిరింది. ఈ చిత్రంలో 'రంగమ్మ మంగమ్మ' పాటలో వాడిన 'గొల్లభామ' అనే పదం ఓ కీటకానికి సంబంధించింది. ఎవర్నీ ఉద్దేశించింది కాదు'' అన్నారు. నవీన్ ఎర్నేని మాట్లాడుతూ– ''ఈ నెల 18న వైజాగ్ ఆర్.కె. బీచ్‌లో 'రంగస్థలం' ప్రీ–రిలీజ్ ఫంక్షన్ చేస్తున్నాం. ముఖ్య అతిథిగా చిరంజీవిగారు వస్తున్నారు. సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ అంతా కంఫర్ట్‌బుల్‌గా జరుగుతోంది. యూఎస్‌కు కూడా ముందుగానే ప్రింట్ పంపిస్తున్నాం'' అన్నారు. ఆర్ట్ డైరెక్టర్స్ రామకృష్ణ, మోనిక, పాటల రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.


● రవిశంకర్, నవీన్ ఎర్నేని, సుకుమార్, చెర్రీ

సెల్ఫ్ చెక్ చేసుకో అన్నారు

మనలో చాలామందికి నిద్రపోయే ముందు ఆ రోజు చేసిన పనులన్నింటినీ నెమరేసుకునే అలవాటు ఉంటుంది. ఆ రోజు ఎదైనా తప్పు చేసినా, ఎవరినైనా బాధపెట్టినా లేదా మనకు నచ్చని పని ఏదైనా చేసినా ప్రశాంతంగా నిద్రపోలేం. హీరోయిన్ శ్రుతీహాసన్‌కి కూడా ఇదే అలవాటు ఉందట. నిద్రకు ఉపక్రమించే ముందు ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకూ తను చేసిన పనులను ఒక్కసారి గుర్తు చేసుకుంటారట. అలా గుర్తు చేసుకోవడమే కాదు ఆరోజు తను ఏదైనా పనిని అయిష్టంగా చేస్తే, అకారణంగా ఎవరినైనా బాధపెడితే జీవితంలో మళ్లీ అలా చేయరట. ఈ అలవాటు ఎక్కడ నుంచి వచ్చింది? అని అడిగితే.. ''ఇదంతా మా నాన్నగారే నేర్పారు. 'ఏ రోజైనా నువ్వు ప్రశాంతంగా నిద్రపోలేకపోతే ఆ రోజు నువ్వు ఏదో చేయకూడని పని చేసి ఉంటావ్. జీవితంలో ఆ పని మళ్లీ చేయొద్దు' అనే సూత్రాన్ని చెప్పి, 'ఎప్పుడూ ఈ విషయాన్ని మర్చిపోవద్దు' అన్నారు. అంతే.. నాన్నగారి మాటను ఆరోజు నుంచి ఇప్పటికీ ఓ జీవన సూత్రంలాగా పాటిస్తున్నా. ప్రతిరోజూ సెల్ఫ్‌చెక్ చేసుకుంటే వ్యక్తిగా మనం రోజు రోజుకీ బెటర్ అవుతామని నా నమ్మకం'' అన్నారు శ్రుతీహాసన్.


● శ్రుతీహాసన్

వారితో నటించడం మంచి అనుభూతి

- ప్రభుదేవా

''**ద**ర్శకుడు విజయ్‌తో 'అభినేత్రి' సినిమా చేయడం గొప్ప అనుభవం. 'అభినేత్రి 2' కూడా చేద్దామనుకున్నాం. ఆ సమయంలో 'లక్ష్మి' కథ విన్నా. బాగా నచ్చింది. ఇలాంటి సినిమాకు నేపథ్య సంగీతం చాలా ముఖ్యం. శ్యామ్ అద్భుతమైన సంగీతం అందించారు'' అని ప్రభుదేవా అన్నారు. ప్రభుదేవా, ఐశ్వర్యా రాజేష్ జంటగా ఎ.ఎల్. విజయ్ దర్శకత్వంలో ప్రతీక్ చక్రవర్తి, శృతి నల్లప్ప, ఆర్.రవీంద్రన్ నిర్మిస్తోన్న 'లక్ష్మి' చిత్రం టీజర్‌ని హైదరాబాద్‌లో విడుదల చేశారు. ప్రభుదేవా మాట్లాడుతూ– ''డ్యాన్స్ బేస్డ్ ఫిల్మ్ చేయాలని విజయ్ అంటే ఓ రేంజ్‌లో చేయాలనుకున్నా. నిర్మాతలు కూడా నా అభిప్రాయాన్ని అర్థం చేసుకుని మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఈ సినిమాలో నటించిన పిల్లలను ఇండియా మొత్తం నుంచి ఎంపిక చేశారు. వారు బాగా నటించారు. వారితో నటించడం మంచి అనుభూతినిచ్చింది'' అన్నారు. ''ప్రభుదేవా డ్యాన్సింగ్ లెజెండ్. ఆయనతో ఎప్పుడు సినిమా చేసినా ఓ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్'' అన్నారు దర్శకుడు విజయ్. ''భవిష్యత్‌లో తెలుగు, తమిళంలో మరిన్ని సినిమాలు చేస్తాం'' అన్నారు నిర్మాతలు. ఈ చిత్రానికి కెమెరా: నిరవ్ షా, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: గణేశ్, ఓమార్.


● ప్రభుదేవా

మరోసారి భయపెడతా


● అంజలి

అవును.. తెలుగమ్మాయి అంజలి మరోసారి భయపెట్టనున్నారు. ఆమె టైటిల్ రోల్‌లో రాజ్ కిరణ్ దర్శకత్వంలో కోన వెంకట్, ఎంవీవీ సత్యనారాయణ నిర్మించిన చిత్రం 'గీతాంజలి'. మూడేళ్ల కిందట వచ్చిన ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఇందులో రెండు పాత్రల్లో అంజలి నటించిన విషయం గుర్తుండే ఉంటుంది. అందులో దెయ్యం పాత్ర ఒకటి. ఈ పాత్రలో ప్రేక్షకులను భయపెట్టి, మంచి మార్కులు కొట్టేసిన అంజలి మళ్లీ భయపెట్టేందుకు సిద్ధం అవుతున్నారు. 'గీతాంజలి' సినిమా నిర్మాతలు ఆ సినిమాకి సీక్వెల్ ప్లాన్ చేశారు. ఇందులోనూ టైటిల్ రోల్‌లో అంజలి నటించనున్నారు. అయితే.. ఈ చిత్రానికి రాజ్ కిరణ్ దర్శకత్వం వహించడం లేదు. ఎవరు దర్శకత్వం వహిస్తారో తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే. 'గీతాంజలి'లో హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి మెయిన్ క్యారెక్టర్ చేశారు. సీక్వెల్‌లో నటిస్తారా? లేదా? అనే విషయంపైనా స్పష్టత లేదు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రం స్క్రిప్ట్ రెడీ అయ్యిందట. ఏప్రిల్‌లో షూటింగ్ ప్రారంభం అవుతుందట.

పార్టీలో మేం ఉన్నందుకు హ్యాపీ

''**కి**రాక్ పార్టీ' చిత్రంలో నా పాత్ర పేరు మీరా. ఎంత మంది అబ్బాయిలు వెంటపడ్డా పట్టించుకోని పాత్ర. కన్నడలో ఈ పాత్రను రష్మికా చేశారు. నేను ఆమెను ఫాలో కాకుండా దర్శకుడు చెప్పినట్టు కొత్తగా చేశా. నిఖిల్ నన్నెప్పుడూ కొత్త హీరోయిన్‌ని చూసినట్టు చూడలేదు. చాలా సరదాగా, ఫ్రెండ్లీగా ఉండేవాడు. ఈ సినిమాలో నటించడం చాలా ఆనందంగా ఉంది. టైటిల్‌కి తగ్గట్టుగానే మంచి పార్టీలా ఉంటుంది'' అని కథానాయిక సిమ్రన్ అన్నారు. నిఖిల్, సిమ్రన్, సంయుక్త హెగ్డే హీరో హీరోయిన్లుగా శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మించిన 'కిరాక్ పార్టీ' ఈరోజు విడుదలవుతోంది. ఈ సందర్భంగా సంయుక్త హెగ్డే మాట్లాడుతూ– ''కన్నడ 'కిరిక్ పార్టీ'లో నేను నటించా. నా పాత్ర నచ్చి దర్శక–నిర్మాతలు 'కిరాక్ పార్టీ'కి తీసుకున్నందుకు హ్యాపీగా అనిపించింది. ఈ సినిమా విషయంలో నాకు నేనే పోటీ. నా పాత్ర పేరు సత్య. ఫన్ లవింగ్ బబ్లీ గర్ల్. నా రియల్ లైఫ్‌కి దగ్గరగా ఉన్న పాత్ర ఇది. మంచి ట్రయాంగిల్ లవ్ స్టోరీ. అందులోని ట్విస్ట్ ఏంటన్నది సినిమాలో చూడాలి. తెలుగులో డబ్బింగ్ చెప్పుకున్నా. తెలుగులో కొన్ని ఆఫర్లు వచ్చాయి. ఇంకా ఏదీ అంగీకరించలేదు. 'కిరాక్ పార్టీ' విడుదలయ్యాక చూడాలి'' అన్నారు.


● సిమ్రాన్, సంయుక్త



